మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY





| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| రాజన్న సిరిసిల్ల | ఆదివారం | 16.08.2026 | సంపుటి : 01 | సంచిక : 225 | పేజీలు : 12 | వెల : 2/- |
| RAJANNA SIRICILLA | SUNDAY | 16.08.2026 | Volume : 01 | Issue :225 | Pages : 12 | Cost : 2/- |


# నీటి హక్కుల విషయంలో రాజీపడేదే లేదు

● పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం..రైతుల కండ్లల్లో ఆనందం చూస్తాం ● విద్యాసూచీలో రాష్ట్రాన్ని 18వ స్థానానికి చేర్చాం ● మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకే సీఎం కప్ ● టీజీఐపాస్ ద్వారా 1.29 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం ● 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా లక్ష్యం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ● గోల్కొండ కోటలో జాతీయ జెండావిష్కరణ

**హైదరాబాద్,ఆగస్టు 15 :** కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన నీటి హక్కుల విషయంలో రాజీపడేదే లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రతీ నీటి బొట్టునూ సాధించి తీరుతామన్నారు. తుమ్మడిహెట్టి నుంచి పాలమూరు వరకు పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యక్రమంలో పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని ఆయన హామీనిచ్చారు. వ్యవసాయాన్ని పండుగగా మార్చి రైతుల కండ్లల్లో ఆనందం చూస్తామని వ్యాఖ్యానించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని గోల్కొండ కోటలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఎంకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్ స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన ముఖ్యమంత్రి... రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. తమ 32 నెలల పరిపాలనలోసాధించిన విజయాలు, అమలు చేసిన పథకాలు, మిగతా2లో...



# దేశ భవిష్యత్ ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం

● ఆయా రంగాల్లో స్వయంసమృద్ధితో వికసిత భారత్ సాధ్యం ● ఆర్థిక,సామాజిక ఎదుగుదలకు చోదకశక్తి కావడం తథ్యం ● సప్తధార సందేశం ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ,ఆగస్టు 15 :** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రసంగం దేశ భవిష్యత్తు ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం చేసింది. 2047 నాటికి 'వికసిత్ భారత్', స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా, దేశాన్ని నడిపించే ఏడు ప్రాథమిక శక్తులను 'సప్తధార' పేరుతో ఆయన ఆవిష్కరించారు. ఈ ఏడు రంగాలు భారతదేశ రాబోయే ఆర్థిక, సామాజిక ఎదుగుదలకు చోదక శక్తులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. మొదటి ధార మాన్యు ఫ్యాక్చరింగ్. దేశ తదుపరి వృద్ధి దశకు మాన్యుఫ్యాక్చరింగ్ బలమై న పునాదిగా మోడీ అభివర్ణించారు. మిగతా2లో...

# భారత్ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుంది

- అంతర్జాతీయ వేదికలపై ఇరు దేశాలూ కలిసి పని చేస్తున్నాయి
- అంతర్జాతీయ ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం కృషి
- అంతర్జాతీయ స్వాతంత్ర్య వేడుకల వేళ రష్యా అధ్యక్షుడి ప్రశంసలు
- అంతర్జాతీయ ద్రౌపదీ ముర్ము, మోడీలకు పుతిన్ శుభాకాంక్షలు


2లో

# సిద్దిపేటలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి పొన్నం

**సిద్దిపేట, ఆగస్టు 15 :** సిద్దిపేట పట్టణంలోని వైశ్య కన్వెన్షన్ భవనంలో మంత్రి పొన్నం ప్రభాకర్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. సిద్దిపేట జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు చెందిన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి లో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు లాంఛనంగా మిగతా2లో...



# కేసీఆర్..సాగుపై చర్చకు సిద్ధమా?

● అసెంబ్లీలో చర్చిద్దాం రండీ..రేషన్ కార్డు పేదల ఆత్మగౌరవం
● జగ్గారెడ్డి లాంటి నాయకుడు దొరకడు : ముఖ్యమంత్రి
● సంగారెడ్డిలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం



**మెదక్,ఆగస్టు 15 :** "తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బీఆర్ఎస్, బీజేపీ ప్రశ్నిస్తున్నాయి. ఆ రెండు పార్టీలు ఒకే నాణేనికి బొమ్మ బొరుసులాంటివి. గత ప్రభుత్వంలో వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్.. తన ఫామ్‌హౌస్‌లో మాత్రం వరి సాగు చేశాడు. తాము రైతులకు మేలు చేస్తుంటే ఫామ్‌హౌస్‌లో పడుకుని మాపై విమర్శలు చేస్తున్నాడు. సంగారెడ్డి గడ్డ నుంచి సవాల్ చేస్తున్నా.. రైతులకు తాము చేసిన మేలేంటో... మీరు చేసిన అన్యాయం ఏంటో చర్చించేందుకు అసెంబ్లీకి రండీ" అని ముఖ్యమంత్రి మిగతా2లో...

## సొంత గ్రామ విద్యార్థుల చదువుకు అండగా
# అమెరికా శాస్త్రవేత్త





పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏటా నగదు ప్రోత్సాహకాలు

**గూడెం, ఆగస్టు 15:** సొంత గ్రామంలోని విద్యార్థులను చదువులో ప్రోత్సహిస్తూ అమెరికాలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న గూడెం గ్రామానికి చెందిన శ్రీనివాస్ తన ఉదారతను మరోసారి చాటుకున్నారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంచడంతో పాటు ప్రతిభ కనబరిచిన వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తన సొంత నిధులతో నగదు బహుమతులు అందజేస్తున్నారు.

ఈ క్రమంలో శనివారం గూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా అశ్వితకు రూ.10,000, రెండో బహుమతిగా రాధికకు రూ.5,000 నగదు పురస్కారాలను అందించారు.

గూడెం గ్రామానికి చెందిన బెదుర నర్సయ్య, లక్ష్మి దంపతుల కుమారుడు శ్రీనివాస్ ప్రస్తుతం అమెరికాలో శాస్త్రవేత్తగా ఉద్యోగం చేస్తున్నారు. తాను ఉన్నత స్థాయికి ఎదిగిన నేపథ్యంలో తన సొంత గ్రామంలోని విద్యార్థులు కూడా ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలనే లక్ష్యంతో ఈ ప్రోత్సాహక కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం.విద్యార్థులకు నగదు బహుమతులు అందించడం ద్వారా చదువులో ప్రతిభ కనబరిచే వారికి ప్రోత్సాహం లభించడమే కాకుండా, ఇతర విద్యార్థుల్లో కూడా పోటీతత్వం, పట్టుదల, లక్ష్యసాధన పట్ల ఆసక్తి పెరుగుతుందని గ్రామస్థులు పేర్కొన్నారు. సొంత గ్రామాన్ని, అక్కడి విద్యార్థులను గుర్తు పెట్టుకుని ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తున్న శ్రీనివాస్‌కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ సరిత శ్రీనివాసరావు గ్రామ ప్రజల తరఫున శ్రీనివాస్ కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**చదువుకు ప్రోత్సాహం... గ్రామ యువతకు స్ఫూర్తి:**
అమెరికాలో శాస్త్రవేత్తగా పనిచేస్తూనే సొంత గ్రామ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఏటా తన వంతు సహకారం అందిస్తున్న శ్రీనివాస్ సేవలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి తోడ్పడుతున్న ఆయన కార్యక్రమం అభినందనీయం.

## చరిత్ర తెలుసుకుంటేనే ...
# భవిష్యత్ నిర్మాణం

- టీఆర్ఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో కవిత



**హైదరాబాద్,ఆగస్టు 15 :** చరిత్రను తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తును చక్కగా నిర్మించగలరని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత అన్నారు. టీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు.కవిత జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ... బ్రిటీష్ పాలనలో జరిగిన మిగతా2లో...

ఆదివారం , ఆగస్టు 16, 2026
ప్రజావాణి తెలుగు దినపత్రిక
2

# నీటి హక్కుల విషయంలో రాజీపడేదే లేదు

(మొదటి పేజీ తరువాయి)

వాటి ఫలితాలను ఆయన సోదాహరణంగా ఏకరువు పెట్టారు. 2025-26లో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,932 (దేశ తలసరి ఆదాయం కంటే 91 శాతం అధికం)గా ఉండటాన్ని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలమని ఆయన అభివర్ణించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు వ్యవసాయం, రైతు సంక్షేమానికి దాదాపు 1.70 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. వరి సాగు, విస్తీర్ణంలో దేశంలోనే రాష్ట్రం నెంబర్ వన్ గా నిలిచిందంటూ హర్షం వ్యక్తం చేశారు. గత యాసంగిలో 81.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు చెప్పారు. **విద్యాసూచీలో 18వ స్థానం** విద్యారంగంలో తమ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు స్పష్టమైన ఫలితాలనిచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ లో తెలంగాణ 28వ స్థానం నుంచి 18వ స్థానానికి చేరిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో వందకుపైగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణమే లక్ష్యమని చెప్పారు. వీటిలో ఇప్పటికే 105 స్కూళ్లను మంజూరు చేశామనీ, 84 బడులకు అనుమతులిచ్చామని వివరించారు. ప్రతీ నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నిర్మిస్తున్నట్టు తెలిపారు. ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించామనీ, డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 212 శాతం పెంచామని గుర్తు చేశారు. దాదాపు 22 లక్షల మంది పిల్లలకు అల్పాహారం, పాలు, పోషకాహారం అందిస్తున్నట్టు తెలిపారు. జూనియర్ కాలేజీల్లో సైతం మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నట్టు వివరించారు. 11 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయిబర్స్ మెంట్‌ను వారి ఖాతాల్లోనే నేరుగా జమ చేసే విధానాన్ని అమల్లోకి తెచ్చామని చెప్పారు. **ఆ మాణిక్యాల కోసం సీఎం కప్** గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను ప్రపంచస్థాయికి తీసుకెళ్లే క్రీడా విధానాన్ని అమలు చేస్తున్నామని సీఎం ఈ సందర్భంగా తెలిపారు. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీతోపాటు గచ్చిబౌలిలో స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్ ను ఏర్పాటు చేశామని అన్నారు. మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసేందుకే సీఎం కప్ ను నిర్వహించినట్టు వివరించారు. త్వరలో తెలంగాణ వేదికగా 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్ -2026'ను నిర్వహించబోతున్నట్టు సీఎం ప్రకటించారు. యువతకు విద్యతో పాటు నైపుణ్య కోర్సుల్లో శిక్షణను అందిస్తూ ఉద్యోగవకాశాలను పెంచామని అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికే 72 వేల ఉద్యోగాలను భర్తీ చేశామనీ, టీజీపీఎస్సీ ద్వారా 456, పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు ద్వారా 7,435 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చామని తెలిపారు. నోటిఫికేషన్లు ఇచ్చే బాధ్యత తమదనీ, చదువుకుని ఉద్యోగాలు దక్కించుకోవాల్సిన బాధ్యత యువతదని సూచించారు. ఇతర వ్యాపకాల వైపు మళ్లకుండా పరీక్షలకు సిద్ధపడాలని విద్యార్థులను కోరారు. **వెల్లువలా పెట్టుబడులు... ?** టీజీఐపాస్ ద్వారా ఇప్పటికే రూ.1.29 లక్షల పెట్టుబడులు సాధించామనీ, వీటితో 78 వేలకు పైగా ఉద్యోగవకాశాలు రాబోతున్నాయని సీఎం తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ - 2025లో రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదిరినట్టు చెప్పారు. 2025-26లో ఐటీ ఎగుమతులు రూ.3.97 లక్షల కోట్లకు చేరాయనీ, ప్రత్యక్ష ఐటీ ఉద్యోగాలు 12.14 లక్షలకు పెరిగాయని తెలిపారు. హైదరాబాద్ లో ఇప్పటికే 355కు పైగా గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు ఉన్నాయనీ, 2026లో కొత్తగా 40 సెంటర్లు వచ్చాయని తెలిపారు. దీంతో రాష్ట్రం పెట్టుబడులకు చిరునామాగా మారుతున్నదని సీఎం హర్షం వ్యక్తం చేశారు. **2034 నాటికి కోటి మంది మహిళలు కోటీశ్వరులు** 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తున్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ దిశగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రూ.500కే గ్యాస్ సిలిండర్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ తదితర పథకాలు, ఆర్థిక సాయాల కోసం వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్టు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.60,487 కోట్ల రుణాలను అందించామన్నారు. వడ్డీ లేని రుణాల కింద రూ.1,900 కోట్ల రాయితీని విడుదల చేసినట్టు తెలిపారు. మహిళలను పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఆర్టీసీ బస్సులకు యజమానులుగా మార్చామన్నారు. **సామాజిక భద్రతకు పెద్దపీట** తమ ప్రభుత్వం సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తోందని సీఎం తెలిపారు. రాష్ట్రంలో 3.38 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తొలి దశలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు. రెండో దశలో 2.50 లక్షల కొత్త ఇండ్ల మంజూరుతోపాటు క్యూర్ పరిధిలో లక్ష ఇండ్లను నిర్మిస్తున్నట్టు తెలిపారు. అర్హులైన వారికి కొత్తగా ఫించన్లకు మంజూరు హామీనిచ్చారు. ఎస్సీ వర్గీకరణతో పాటు బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లును ఆమోదించామని, మొత్తం వ్యయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమానికి 12.4 శాతం కేటాయించామని తెలిపారు.

# కళ్యాణలక్ష్మి రద్దుకు కాంగ్రెస్ కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో పాలన ఎంత దారుణంగా మారిందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. హైకోర్టు తీర్పు మాటున కళ్యాణలక్ష్మి పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణను ఏఐసీసీకి రాష్ట్ర ప్రభుత్వం ఏటీఎంగా మార్చిందని ఆరోపించారు. తెలంగాణకు వచ్చిన ప్రతిసారీ ప్రధాని మోడీ సైతం రాష్ట్రం ఏఐసీసీకి ఏటీఎంగా మారిందని వ్యాఖ్యానించారని గుర్తుచేశారు. అవినీతిపై మాట్లాడుతున్న కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో లేదా రాజకీయ వేదికలపై అవినీతి ఆరోపణలు చేయడం వల్ల ప్రజలకు ప్రయోజనం లేదన్నారు. ఆరోపణల్లో వాస్తవం ఉంటే కేంద్ర దర్యాప్తు సంస్థలు నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిజాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై గతంలో ఈడీ దాడులు నిర్వహించిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకున్నారో, విచారణ ఎక్కడికి చేరిందో ప్రజలకు స్పష్టత లేదన్నారు. పేదవాడు ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం నుంచి రూ.ఐదు లక్షలు లేదా రూ.ఆరు లక్షల సాయం పొందాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వం వందలాది నిబంధనలు, షరతులు విధిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు సొంత పార్టీ ఎమ్మెల్యేల నుంచే వస్తున్నాయని అన్నారు. సామాన్యుడి అవసరాలను పట్టించుకోకుండా, అధికారంలో ఉన్నవారి ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడం ప్రజా పాలన కాదన్నారు. **కుటుంబం కోసమే పనిచేస్తున్న రేవంత్‌రెడ్డి** రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపదేపదే చెప్తున్నారనీ, ఆయన పనిచేస్తున్నది రాష్ట్రం కోసం కాదని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కుటుంబ సభ్యులు, అన్నదమ్ములు, బావమరుదులు, అల్లుడికి భూములు, కాంట్రాక్టులు, నిధులు దోచిపెట్టేందుకే పనిచేస్తున్నారని ఆరోపించారు. ఎనుముల తిరుపతిరెడ్డి, కొండల్‌రెడ్డి తదితరులకుభూములు ఎలా సమకూర్చాలి, వారికి ఎలా సంపద దోచిపెట్టాలి, కుటుంబ సభ్యులు, బంధువులు, అనుచరులకు ఎలా ప్రయోజనాలు కల్పించాలి అన్నదానిపైనే సీఎం దృష్టి ఉందన్నారు. ఎవరి ప్రయోజనాలు కాపాడుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో అవినీతి, ప్రజా సంక్షేమం, ప్రభుత్వ పథకాలు, యువత హక్కులు వంటి అన్ని అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను సమీక్షించుకోవాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, గతంలో అమల్లో ఉన్న సంక్షేమ పథకాలను కొనసాగించాలనీ, అవినీతి ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాజకీయ, కుటుంబ ప్రయోజనాలకు పాలనను పరిమితం చేస్తే ప్రజలు తగిన సమయంలో సమాధానం చెప్తారని కేటీఆర్ హెచ్చరించారు. **ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే హైకోర్టు తీర్పు** కళ్యాణ లక్ష్మి పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కళ్యాణలక్ష్మి అంశంలో హైకోర్టు తీర్పు వెలువడిందని అన్నారు. లక్షలాది మంది ఆడబిడ్డల జీవితాలకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన ఆ పథకంపై స్పందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం లేకుండా పోయిందా?అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం అదనంగా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఉన్న కల్యాణలక్ష్మి పథకాన్నే నిర్వీర్యం చేసే పరిస్థితికి తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. **సంక్షేమ పథకాలకు మంగళం** బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా రద్దు చేస్తోందని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ కిట్‌ను రద్దు చేశారనీ, కల్యాణలక్ష్మిని నిర్వీర్యం చేస్తున్నారని, షాదీ ముబారక్‌ను పక్కన పెట్టారని, రైతు బీమాను కూడా పట్టించుకోవడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వం ప్రారంభించిన పథకాలను రద్దు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రధాన కార్యక్రమంగా మారిందన్నారు. నల్సార్ విద్యార్థుల ఆత్మగౌరవ పోరాటానికి కేటీఆర్ మద్దతు ప్రకటించారు.

ప్రజాస్వామ్యంలో యువత ప్రశ్నించే హక్కును, ఆత్మగౌరవం కోసం నిలబడే హక్కును ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. విద్యార్థులు ప్రశ్నిస్తే వారిని అణచివేయడం కాకుండా, వారి ప్రశ్నలకు సమాధానం చెప్పడం ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారంలో ఉన్నవారి బాధ్యత అని అన్నారు.

# దేశ భవిష్యత్ ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం

(మొదటి పేజీ తరువాయి)

కేవలం చిన్న విడిభాగాల తయారీకే పరిమితం కాకుండా సంపూర్ణ ఉత్పత్తుల తయారీపై భారత్ దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ సరఫరా వ్యవస్థలో భారత్‌ను ఒక కీలక భాగస్వామిగా నిలబెట్టేందుకు ధర, నాణ్యత, విస్తృత స్థాయి ఉత్పత్తి అనే మూడు అంశాలపై తయారీదారులు దృష్టి పెట్టాలని సూచించారు. మన ఉత్పత్తులకు ఆకర్షణీయమైన ప్యాకేజింగ్, ఖచ్చితత్వంతో కూడిన నాణ్యత ఐడెంటిటీగా మారాలని చెప్పారు. సప్తధారలో రెండవది వ్యవసాయం, ఆహార భద్రత. దేశ అభివృద్ధి ప్రయాణంలో వ్యవసాయ రంగ ప్రాధాన్యతను నొక్కి చెప్పిన ప్రధాని, ఆర్థిక వృద్ధిలో ఆహార ఉత్పత్తి, వ్యవసాయం ఎప్పటికీ కేంద్రబిందువులుగా ఉంటాయని స్పష్టం చేశారు. సుదీర్ఘకాల ఆహార భద్రతను నిర్ధారించడానికి వ్యవసాయరంగాన్ని బలోపేతంచేసి, ఉత్పాద కతను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతికత, ఆవిష్కరణలు మూడవ ధారగా అభివర్ణించారు. ప్రపంచం డేటాసెంటర్లు, రోబోటిక్స్, సరికొత్త సాంకేతికతల యుగంలోకి అడుగు పెడుతోందని, ఈ రంగాల్లో భారత్ గ్లోబల్ హబ్‌గా మారాలని పిలుపునిచ్చారు. యుపిఐ విజయం ద్వారా భారత్ తన సాంకేతిక సామర్థ్యాన్ని ఇప్పటికే ప్రపంచానికి నిరూపించిందని, ఇప్పుడు మరింత పెద్ద లక్ష్యాలను నిర్దేశించు కోవాలని చెప్పారు. అలాగే నెక్స్ట్-జెన్ టెలికమ్యూనికేషన్‌ను వేగవంతం చేస్తూ, స్వదేశీ 6జి సాంకేతికతను దేశంలోని మూలమూలకూ తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. నాల్గవ ధారగా మౌలిక వసతులు, 'గతి శక్తి' ద్వారా అనుసంధానాన్ని పెంచడంపై మాట్లాడారు. వ్యాపారాన్ని విస్తరించడానికి, ల్యాజిస్టిక్స్ మెరుగు పరచడానికి, వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి రోడ్లు, హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేల అభివృద్ధి అత్యంత కీలకమని, వాటికి నిరంతరం ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ వేగవంతమైన కనెక్టివిటీ సరికొత్త ఆర్థిక అవకాశాలను తెరుస్తుందన్నారు. ఐదవ ధారగా 'రక్షా శక్తి' నిలిచింది. రక్షణ రంగంలో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, స్వదేశీ తయారీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సైనిక సాంకేతికతలపై ఎక్కువ పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశద్రోహ భద్రతను గట్టిగా ఉంచడానికి ఆత్మనిర్భర్ రక్షణ రంగం ఎంతో అత్యవసరమని తెలిపారు. ఆరవ ధారగా హరిత ఇంధనాన్ని (గ్రీన్ ఎనర్జీ) ప్రధాని గుర్తించారు. పర్యావరణ పరిరక్షణను కాపాడుతూనే భవిష్యత్తు ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి క్లీన్ ఎనర్జీ సాంకేతికతల్లో ఆవిష్కరణలు చాలా ముఖ్యం అని చెప్పారు. పునరుత్పాదక ఇంధన రంగాన్ని విస్తరించడానికి, స్వచ్ఛమైన ఇంధన వనరుల వైపు వేగంగా అడుగులు వేయడానికి కృషి చేయాలన్నారు. చివరగా ఏడవ ధారగా భారతదేశం 'సాఫ్ట్ పవర్' ను ప్రధాని ఆవిష్కరించారు. భారత్ సాంస్కృతిక ప్రభావం సరిహద్దులు దాటి విస్తరించిందని చెబుతూ.. యోగా, హస్తకళలు, సినిమాలు, యానిమేషన్, గేమింగ్, డిజిటల్ కంటెంట్, క్రియేటివ్ రంగాలు భారత సాఫ్ట్ పవర్‌కు ప్రధాన స్తంభాలని వెల్లడించారు. భారతదేశ పర్యాటక రంగానికి భారీ అవకాశాలు ఉన్నాయని, విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు మరింత కృషి చేయాలని కోరారు. జాతీయ పార్కులు, సాంస్కృతిక విశేషాలు, వినోద పరిశ్రమ, వేగంగా విస్తరిస్తున్న 'కాన్సర్ట్ ఎకానమీ' పర్యాటకాన్ని బలోపేతం చేయడానికి, భారత్ గొప్ప వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పడానికి అద్భుతమైన వేదికలని మోడీ స్పష్టం చేశారు. ఈ సప్తధార సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, 2047 నాటికి దేశాన్ని సంపూర్ణ స్వయంసమృద్ధి కలిగిన వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

# భారత్ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుంది

**న్యూఢిల్లీ, 15 :** భారత్ సాధిస్తున్న ప్రగతిని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసించారు. ఆర్థిక, సామాజిక, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ అద్భుతమైన విజయాలు సాధిస్తోందని అన్నారు. ప్రపంచ వేదికపై భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీకి పుతిన్ శుభాకాంక్షలు తెలిపారు. భారత్, రష్యా దేశాల మధ్య సంబంధాలు ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాయని పుతిన్ చెప్పారు. ఐక్యరాజ్యసమితి, ఎస్‌సీఓ, బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికల్లో రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. ఇరుదేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ భద్రత, స్థిరత్వానికి కూడా ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని అన్నారు. భారత అభివృద్ధి ప్రయాణానికి రష్యా అండగా ఉంటుందని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్ ముందుకు సాగుతున్న తీరును చూస్తే ప్రజల కలలన్నీ నెరవేరుతాయనే నమ్మకం ఉందన్నారు. రష్యా మద్దతు భవిష్యత్తులోనూ కొనసాగుతుందని స్పష్టంచేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి రష్యా వ్యోమగాములు ప్యోటర్ దుబ్రోవ్, అన్నా కికీనా, ఆండ్రే ఫెద్యాయెవ్ కూడా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# చరిత్ర తెలుసుకుంటేనే ...భవిష్యత్ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

అఘాయిత్యాలు, విభజించి పాలించిన విధానం అందరికీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రెండు ప్రపంచ యుద్ధాలకు భారతీయులను సైనికులుగా వాడుకొని ఎంతో మంది చావులకు కారణమయ్యారని మండిపడ్డారు. బ్రిటీష్ వాళ్లు వచ్చిన తర్వాతే కుల వ్యవస్థ మరింత పెరిగిందని వ్యాఖ్యానించారు. అడవుల్లో ఉండే ఆదివాసీలను రాజ్యం పరిధిలోకి తెచ్చి తీరని అన్యాయం చేశారన్నారు. బ్రిటీష్ పరిపాలన పోయినప్పటికీ వాళ్ల ఆలోచనా విధానాన్నే ఇప్పటికీ అమలు చేస్తున్నారని కవిత విమర్శించారు. ఇంగ్లీష్ మాట్లాడిన వాళ్లే గొప్ప అన్నట్లుగా చూస్తున్నారని.. తెలుగు భాష మాట్లాడితే తక్కువ చేసి చూస్తున్నారని మండిపడ్డారు. 'తెల్ల తోలు గొప్ప, నల్ల తోలు కాదన్నట్లుగా ప్రచారం చేసి మనలో మనల్ని శత్రువులను చేశారు' అని అన్నారు. ఆనాటి బ్రిటీష్ వాళ్ల పరిపాలన, ఆలోచనా విధానాన్ని వీడాలని కవిత పేర్కొన్నారు.

# కేసీఆర్..సాగుపై చర్చకు సిద్ధమా?

(మొదటి పేజీ తరువాయి)

ఎనుముల రేవంత్‌రెడ్డి చాలెంజ్ చేశారు. శనివారం సంగారెడ్డిలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్ లో నిర్వహించిన సభలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డు కేవలం ఒక కాగితం కాదని, పేదల ఆకలి తీర్చే ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. పేదలకు నిత్యావసర సరుకులు అందించేందుకు రేషన్ షాపులను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్క పేదవాడు ఆకలితో అలమటించకూడదన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ కార్యక్రమాలపై ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయని, పేదల సంక్షేమం కోసం గతంలో వారు ఏం చేశారో ప్రజలు ఆలోచించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని గతంలో విమర్శలు చేసిన వారు ఇప్పుడు వాస్తవాలను చూడాలని హితవు పలికారు. రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. సన్నధాన్యానికి రూ.500 బోనస్, రైతు భరోసా రూ.12 వేల చొప్పున రూ.36 వేల కోట్లను70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు.

# సిద్దిపేటలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారని, మనం సిద్దిపేట లో లాంఛనంగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించుకుంటున్నామని అన్నారు. గతంలో కొత్తగా పెళ్లి అయిన రేషన్ కార్డులు వచ్చేవి కావని, ప్రజా పాలన ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కొత్తగా 16 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేసిందన్నారు. ఇది నిరంతర ప్రక్రియ.. 365 రోజులు కొనసాగుతుందని రేషన్ కార్డులతో పాటు ఒక్కొకరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. గత 10 సంవత్సరాలుగా తమకు రేషన్ కార్డు రాలేదని గత ఏడాది ప్రజా ప్రభుత్వం రాగానే తమకు రేషన్ కార్డు వచ్చిందని,రేషన్ కార్డు రాగానే ఒక్కొకరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పొందుతున్నామని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి ,అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ , పద్మశాలి ఫెడరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్ ,లైబ్రరీ చైర్మన్ ధరిపల్లి చంద్రం , ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య, ఆర్టీఏ మెంబర్ సూర్య వర్మ , మార్కెట్ కమిటీ చైర్మన్ లు ,వివిధ గ్రామాల సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు తీపి కబురు

(మొదటి పేజీ తరువాయి)

దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టిజిపిఎస్‌సి ఛైర్మన్ బుర్రా వెంకటేశం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్ర సంగించారు. వచ్చే వారం నుంచి వరుస నోటిఫికేషన్లు జారీ చేసేందుకు చర్యలు వేగవంతం చేసినట్లు వెల్లడించారు. ఉద్యోగార్థుల భవిష్యత్తును దృ ష్టిలో ఉంచుకుని నియామక ప్రక్రియలోని ప్రతి ద శలోనూ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఛైర్మన్ సూచించా రు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చైన్ వంటి ఆధునిక డిజిటల్ సాంకేతికతలను పరీక్షలు, ఫలితాల ప్రక్రియలో వినియోగించనున్నట్లు వెల్ల డించారు. నిరుద్యోగ యువత నమ్మకాన్ని నిలబెడుతూ ఉద్యోగాల భర్తీ చేపడతామని స్పష్టం చేశారు. కమిషన్ సభ్యులు డాక్టర్ అమీర్‌ఉల్లాఖాన్, రజనీ కుమారి, సి.చంద్రకాంత్ రెడ్డి, ప్రొ ఎల్.బి. లక్ష్మీకాంత్ రాథోడ్, కార్యదర్శి ఎం.హరితలతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలు గుర్తించి సంక్షేమ పాలన

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిగా అరికట్టేందుకు ఈ కొత్త స్మార్ట్ కార్డులలో ఎన్క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్, ప్రత్యేక హోలోగ్రామ్, వాటర్ మార్క్, యూవీ లోగో సహా 9 రకాల పటిష్టమైన భద్రతా ఫీచర్లను పొందుపరిచామని భట్టి అన్నారు. ఈ-పాస్ యంత్రాలతో బయోమెట్రిక్ విధానాన్ని అనుసంధానించి రేషన్ పంపిణీలో నూరు శాతం పారదర్శకతను తీసుకువస్తున్నామన్నారు. ÷ూష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా 3.42 కోట్ల మందికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఈ సరికొత్త డిజిటల్ కార్డులు మంజూరు చేస్తూ, వాటి ద్వారా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నాం. పేదలకు మెరుగైన వైద్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడంతో పాటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింటి కల సాకారం, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే మన ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లేలా మన ప్రభుత్వం అడుగులు వేస్తోందని భట్టి తెలిపారు. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.

# సర్పంచ్ ల ఫోరం ఆధ్వర్యంలో జెండా పండుగ వేడుకలు



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 15, ప్రజావాణి:** ముత్తారం మండలం కేశనపల్లి లోమాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మాజీ ఎంపీటీసీ రామగాళ్ల పోచమ్మ మధు, మాజీ ఉప సర్పంచ్ తాత స్వప్న బాలు, సింగల్ విండో డైరెక్టర్ గిరి వీరేందర్, షేరు రమేష్, మాజీ ఎంపీటీసీ పప్పు స్వరూప చంద్రమౌళి, రామగాళ్ల రమేష్,కందుల మహేష్, గాజుల శ్రీనివాస్, నాగుల కృష్ణ, ఏరవేనా బిమేష్, జంగ్గా స్వామి, మంథని సతీష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కారం కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**జవహర్ నగర్: ఆగస్టు 15 (ప్రజావాణి ప్రతినిధి):** జవహర్ నగర్ పరిధిలోని మల్కారం కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మహమ్మద్ నూరుద్దీన్ ఫారూఖ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.అనంతరం చైర్మన్ మహమ్మద్ నూరుద్దీన్ ఫారూఖ్ మాట్లాడుతూ, ఎందరో మహానుభావుల త్యాగాలు, అభంగ పోరాటాల ఫలితమే మనకి లభించినఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలని కొనియాడారు. స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతను దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల చరిత్రను నేటి తరం పిల్లలకు, వారి తల్లిదండ్రులకందరికీ తెలియ జేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణను అలవర్చు కుని, నిబద్ధతతో, శ్రద్ధగా చదువుకుని సమాజంలో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ ఎండి షహబాజ్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ వేడుకల్లో ప్రముఖులు అబ్బు బాయ్, రమేష్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు స్థానిక పుర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్వాతంత్ర్య వేడుకల్లో మార్మోగిన దేశభక్తి



**ప్రజావాణి ప్రతినిధి, నక్క సునీల్ కుమార్ ఆగస్టు 15** సిర్పూర్(టి): మండలంలోని పారిగాం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజక్క మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఎంతోమంది సమరయోధులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని అన్నారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శారదతో పాటు, వార్డు సభ్యులు దుర్కి విశ్వనాథ్, బోర్కుటే సాకారచంద్, జాడి కవిత, దుర్కి సుధాకర్, కోయిపరే దిలీప్, నాగపూరే మంగళ, హుల్కె సుశీల బాయ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో దేశభక్తి వాతావరణం నెలకొంది.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలు...

- జెండాను ఎగురవేసి.. జాతీయ గీతానాలపించిన ఎమ్మెల్యే కుంభం.



**ఆగస్టు 15 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శని వారం రోజు భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేసి జాతీయ గీతాన్ని ఆలపిం చారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించు కుంటూ , దేశ సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమం లో మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తీ,వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ , కౌన్సిలర్లు , కో-ఆప్షన్ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయ కులు , యూత్ కాంగ్రెస్ నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంథని బిజెపి మండల అధ్యక్షుడు.

- వీరబోయిన రాజేందర్.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** ఈరోజు మంథని మండల కేంద్రంలో జాతీయ త్రివర్ణ ప్రతాకాన్ని భారతీయ జనతా పార్టీ మంతని మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా సీనియర్ నాయకులు బోగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరూ దేశ సమగ్రతను దేశ గౌరవాన్ని కాపాడే దిశగా ముందుకు సాగాలని దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగాలు చేసిన మహనీయులను ఎల్లప్పుడూస్మ రించుకుంటూ ఉండాలని వారి త్యాగాల వల్లే ఈరోజు మనం స్వేచ్ఛ వాయువులు పెంచుతున్నామని ప్రతి పౌరుడు దేశాభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ ముందుకు సాగాలని అన్నారు ఈ కార్యక్రమంలో మంతని నియోజక వర్గ కో కన్వీనర్ నాంపల్లి రమేష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు తోట మధుకర్ పట్టణ అధ్యక్షుడు సంతోష్ రాపర్తి సంతోష్ రాజశేఖర్ రేపాక శంకర్ చిట్యాల స్వరూప ఎడ్ల సదాశివ్ నారమల్ల కృష్ణ చిలువేరు సతీష్ జెట్టి శంకర్ పార్వతి విష్ణు శంకర్ ప్రకాష్ సమ్మయ్య లక్ష్మణ్ శ్రవణ్ గురువేష్ బూడిద తిరుపతిలో పాల్గొన్నారు

# మంథని మున్సిపల్ కార్యాలయంలో జెండా పండుగ వేడుకలు

- జాతీయ జెండాను ఎగురవేసిన మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్

**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 15, ప్రజావాణి:** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంథని మున్సిపల్ కార్యాలయములో మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగర వేసి,జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి,ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.మంథని పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్ల విస్తరణ,నూతన మార్కెట్ నిర్మాణం,50 పడకల ఆసుపత్రి నిర్మాణం,పుష్కరాల సందర్భంగా ప్రత్యేక రోడ్ల నిర్మాణం,గోదావరి నది వద్ద ఘాట్ల ఏర్పాటు, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ, చేయూత పెన్షన్లు తదితర పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి చైర్మన్ తెలిపారు.మంథని పట్టణాన్ని మరింత సుందరంగా, పరిశు





భ్రంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజల అవసరాల



కు అనుగుణంగా మౌలిక వసతులను మెరుగుపరచడమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక సభ్యులు కుర్ర లింగయ్య, మాచిడి రాజు గౌడ్,మద్దికట్ల స్రవంతి,పోతరబోయిన శ్రీలత,జంబోజు శ్రీమతి, మారుపాక నిహారిక, యేల్లంకి వంశీధర్,ప్రజా ప్రతినిధులు, నాయకులు,మీడియా మిత్రులు, మున్సిపల్ సిబ్బంది,ప్రజలు, చిన్నారులు,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగ అభివృద్ధికి సహకార సంఘాల పాత్ర కీలకం

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 15, ప్రజావాణి:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధిస్తూ భారత్ ప్రపంచ దేశాలతో పోటీపడే స్థాయికి చేరుకుందని మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోందని, దేశానికి అన్నం పెట్టే రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు పంట రుణాలు అందిస్తూ వ్యవసాయ రంగానికి అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లడంతో పాటు, రైతులు, ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ



పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. మంథని సహకార సంఘం ఆధ్వర్యంలో గుంజపడుగు శివారులో రూ.3.20 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సోలార్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిందని, త్వరలోనే ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అదేవిధంగా నాగారం శివారులో సహకార సంఘం ద్వారా కొనుగోలు చేసిన 3.20 ఎకరాల స్థలంలో రైస్ మిల్లును నిర్మించేందుకు చర్యలు చేపట్టామని, కొన్ని అనివార్య కారణాల వల్ల కొంత ఆలస్యం జరుగుతోందని తెలిపారు. త్వరలోనే పనులను పూర్తి చేసి రైతులకు మరింత ఉపయోగకరంగా అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు.దేశ ప్రజలకు స్వాతంత్ర్యశీ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాశ్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు, రావికంటి సతీష్ కుమార్, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మీ, మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, టీజీఈఆర్సీ సలహాదారు శశిభూషణ్ కాచే, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మారుపాక నిహారిక, జంబోజుశ్రీమతి, మాచిడి రాజుగౌడ్, కుర్ర లింగయ్య,మద్దికట్ల స్రవంతి, పోతరబోయిన శ్రీలత, ఎల్లంకి వంశీధర్, సంఘ మాజీ చైర్మన్ ఎక్కటి అనంత రెడ్డి, మాజీ ఏ ఎంసీ చైర్మన్ అజీంఖాన్, ఆకుల కిరణ్, మాజీ ఎంపిపి కొండ శంకర్, మాజీ జడ్పీటీసీ మూల సరోజన, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, నాయకులు రామడుగు మారుతి, మందల సత్యనారాయణ రెడ్డి, గోటికార్ కిషన్,గుండా పాపారావు, రాజు, రఘోత్తం రెడ్డి, నాంపల్లి సతీష్, డిగంబర్, లై శెట్టి రాజు, ఏగోలపు శంకర్ గౌడ్, వేల్పుల గట్టయ్య, సంఘ కార్యదర్శి బొద్దుల సమ్మయ్య, సంఘ సభ్యులు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్...

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.

**ఆగస్టు 15 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా యాదగిరి గుట్ట పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం , మున్సిపల్ కార్యాలయం , వడ్డే ఓబన్న సంఘం వద్ద నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో జాతీయ జెండాల ఆవిష్కరణలో పాల్గొని జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించు కోవాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశ యాలకు అనుగుణంగా దేశ



అభివృద్ధి , ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపు నిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం మనకు కేవలం పండుగ రోజు మాత్రమే కాదని , దేశం కోసం త్యాగాలు చేసిన మహ నీయులను గుర్తుచేసుకునే పవిత్రమైన రోజని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుతూ , దేశ సమగ్రత , ఐక్యతను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. యాదగిరి గుట్ట పట్టణ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడు తున్న కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో ప్రజల సహకారం అవసరమని ఆయన అన్నారు. యువత దేశ భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకుని విద్య , ఉపాధి , సామాజిక సేవ రంగాల్లో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్య కర్తలు , మున్సిపల్ అధికారులు , వడ్డే ఓబన్న సంఘం ప్రతినిధులు , ప్రజలు , యువతే మహిళలు తదితరులు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. అనంతరం దేశభక్తి నినాదాలతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఆలేరులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

- పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.

**ఆగస్టు 15 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించి తన దేశభక్తిని చాటుకున్నారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలేరు పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీర్ల అయిలయ్య జాతీయ జెండాను ఆవిష్క రించారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం చేసి , స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఆ తర్వాత ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ జెండా



ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే పి.ఎస్.ఎస్. కార్యాలయం, మార్కెట్ కమిటీ కార్యా లయాల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాల ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలు , పోరాటాల ఫలితంగానే మన దేశానికిస్వాతంత్ర్యం లభించిందని అన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధి , ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. దేశ ఐక్యత ,సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ తెలంగాణ రాష్ట్ర అభి వృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వా ములు కావాలని ఆయన ఆకాంక్షించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్య కర్తలు , మార్కెట్ కమిటీ ప్రతినిధులు , పి.ఎస్.ఎస్. సిబ్బంది , ప్రజాప్రతి నిధులు,అధికారులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ తండ గ్రామ పంచాయతీ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**హుజూర్ నగర్ ఆగస్టు 15 (ప్రజావాణి)** ఆగస్టు 15వ తేదీ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కృష్ణ తండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణ తండా సర్పంచ్ బానోతు రమాదేవి శంకర్ నాయక్ జాతీయ జెండాను ఎగురవేసి, జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. ఎంతోమంది మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యత అని తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో ఉంటూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. కృష్ణ తండా గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు గ్రామ పంచాయతీ తరపున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అలాగే యువత విద్య, ఉద్యోగం, క్రీడలు మరియు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి నిజాయితీగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వైస్ ప్రెసిడెంట్ పానుగోత్ శంభయ్య, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి పార్వతి, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు కృష్ణ నాయక్, యువత, మహిళలు, అధికారులు, సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేసి వేడుకలను విజయవంతం చేశారు.



# సుందిల్లలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- బీఎల్ఓలకు బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సన్మానం.





**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 15** రామగిరి మండలం సుందిల్లలో కమాన్ పూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాజ లింగు,గ్రామ మాజీ ఉపసర్పంచ్ గర్రెపల్లి సదానందం ఆదేశాల మేరకు గ్రామ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు బోగిరి భాస్కర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల ఇన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేసిన బీఎల్ఓలను గ్రామ బీఆర్ఎస్ శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు.ప్రథమ,ద్వితీయ,తృతీయ బూత్ లకు చెందిన బీఎల్ఓలు గర్రెపెల్లి పద్మ,ఈదునూరి చంద్రకళ,గడ్డం వసంతలను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఫైనల్ డ్రాఫ్ట్ వరకు ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసి, ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు ఎరుకల చంద్రయ్య,ఆర్ల ప్రణీత్,మనోజ్,బోగిరి స్వప్న,తిరుపతి,బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు కనుకుల సంజీవ్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు పేగ లక్ష్మీనారాయణ,పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గర్రెపెల్లి ఆనందం,గర్రెపల్లి సుమన్, తుమ్మల రాజిరెడ్డి, జనగామ ప్రభాకర్,చందు, మేకల నర్సయ్య,దుస్స మల్లేష్,బోగిరి దివాకర్, కనుకుల సతీష్,మేకల హరీన్,నస్పూరి రమేష్, మారం బాపు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ తహసీల్దార్ గా మంగ.



**హుజూర్ నగర్ ఆగస్టు 15 (ప్రజావాణి)**విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపిన మఠంపల్లి మాజీ తహసీల్దార్, ప్రస్తుతం నడిగూడెం తహసీల్దార్‌గా పనిచేస్తున్న మంగ జిల్లా ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపికయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులు ఈ అవార్డును ప్రకటించారు. మఠంపల్లి తహసీల్దార్‌గా పనిచేసిన సమయంలో మంగ రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు, ప్రజా సమస్యలపై తక్షణమే స్పందిస్తూ మంచి గుర్తింపు పొందారు. విధుల పట్ల శ్రద్ధ, క్రమశిక్షణ, పారదర్శకత, నిబద్ధతతో పనిచేసి ప్రజల మన్ననలు అందుకున్నారు. బదిలీలో భాగంగా నడిగూడెం మండలానికి వెళ్లిన అనంతరం కూడా అదే నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ జిల్లా స్థాయిలో ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపిక కావడం పట్ల మఠంపల్లి మండల ప్రజలు, నడిగూడెం మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, పాత్రికేయులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు అందించిన సేవలకు దక్కిన గుర్తింపుగా ఈ అవార్డును పలువురు అభివర్ణిస్తూ తహసీల్దార్ మంగకు అభినందనలు తెలిపారు.

# పసర సెయింట్ మేరీస్ విద్యార్థుల దేశభక్తి ప్రదర్శన వైరల్

- 152 మీటర్ల జాతీయ జెం డాతో దేశభక్తి జోష్ సెయింట్ మేరీస్ విద్యార్థుల అద్భుత ప్రదర్శన
- కరస్పాండెంట్ స్టీఫెన్ రెడ్డి
- ముఖ్య అతిథి పసర ఎస్సై తాజుద్దీన్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజావాణి)**ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పసరలో సెయింట్ మేరీస్ పాఠశాల దేశం గర్వించేలా 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిపించారు.ఈ సందర్భంగా పస్రా గ్రామంలోని ప్రముఖ విద్యాసంస్థ సెయింట్ మేరీస్ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ ప్రజలందరి దృష్టిని ఆకర్షించింది. 500 ఫీట్లు 152 మీటర్ల పొడవైన భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు.ఉదయం నుండే పాఠశాల ప్రాంగణం జాతీయ జెండాలతో, త్రివర్ణ పతాకాలతో అలంకరించబడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు త్రివర్ణ దుస్తులతో పాఠశాలకు చేరుకున్నారు.జాతీయ గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్టీఫెన్ రెడ్డి జెండా ఆవిష్కరించారు.అనంతరం సెయింట్ మేరీస్ విద్యార్థులు చేతుల్లో 152 మీటర్ల భారీ జాతీయ జెండాను పట్టుకున్నారు."భారత్ మాతా కీ జై" నినాదాలతో జాతీయ రహదారి పైకి ర్యాలీ బయలుదేరింది.ర్యాలీలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారి అడుగులకు రోడ్డంతా కదిలినట్లు అనిపించింది.భారీ జెండా రోడ్డుపై సాగుతున్న తీరు చూసేందుకు ఇరువైపులా ప్రజలు బారులు తీరారు.చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అందరూ సెల్ఫీలు తీసుకున్నారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపిస్తూ ర్యాలీలో నడిచారు."సారే జహా సే అచ్చా" పాటకు ప్రజలు కూడా గొంతు కలిపారు.ప్రతి అడుగులో దేశభక్తి కనిపించింది. ప్రతి ముఖంలో గర్వం కనిపించింది.పోలీసులు ర్యాలీకి పూర్తి సహకారం అందించారు.స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ర్యాలీని స్వాగతించారు.పూలవర్షం కురిపించి విద్యార్థులను అభినందించారు.152 మీటర్ల జెండా గాలిలో రెపరెపలాడుతుండగా చూసిన ప్రతి ఒక్కరి కళ్ళు చెమర్చాయి. ఇది కేవలం ర్యాలీ కాదు, దేశం పట్ల మన బాధ్యతకు గుర్తు అని అన్నారు.పసర ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన వీరులను మనం మర్చిపోకూడదని, విద్యార్థులు దేశ సేవకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ములుగు జిల్లాలో జాతీయ జెండాతో ర్యాలీ చేయడం ఉమ్మడి వరంగల్ ములుగు జిల్లాలో పసర సెయింట్ మేరీస్ పాఠశాల విద్యార్థుల క్రమశిక్షణను ఎస్సై అభినందనలు తెలిపారు. తల్లి దండ్రులు తమ పిల్లలతో కలిసి ర్యాలీలో పాల్గొనడం విశేషమని ర్యాలీ ముగింపులో జాతీయ సమైక్యతపై దేశభక్తి నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయని ఈ సందర్భంగా తెలిపారు.

# మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అవరణలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

- జెండావిష్కరించిన ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వడ్డేమాను సుందర్





**మేడిపల్లి ఆగస్టు 15( మన ప్రజావాణి)**మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించు కుని జెండావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి వడ్డేమాను సుందర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వడ్డేమాను సుందర్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా మీడియా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు సమాజ అభివృద్ధిలో జర్నలిస్టులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి మరాటి మల్లేష్,ఉపాధ్యక్షుడు చింత రమేష్,కార్యవర్గ సభ్యులు భూషా గణేష్, జక్కు భగీరథ్ రెడ్డి, మరాటి మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# హాసనపర్తిలో ఘనంగా జెండా ఆవిష్కరణ



**హాసనపర్తి:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హాసనపర్తిలో మన తెలంగాణ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ డ్రైవర్ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ, దేశ ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు పిలుపునిచ్చారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మన తెలంగాణ ఆటో యూనియన్ నాయకులు, సభ్యులు, డ్రైవర్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# హాసన్‌పర్తి సుజాత విద్యానికేతన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**హాసన్‌పర్తి, ఆగస్టు 15:**66వ డివిజన్ కేంద్రంలోని హాసన్‌పర్తి సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు హాసన్‌పర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఐ మహేందర్ మాట్లాడుతూ.. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకుని క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదిగి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ముఖ్యంగా డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ స్వచ్ఛమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.66వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ.. బ్రిటిష్ పాలన నుంచి దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఎందరో మహనీయులు, దేశభక్తులు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా, గౌరవప్రదంగా జీవిస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడిచి దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో విద్యార్థులు, యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించి క్రమశిక్షణతో దేశ సేవకు సిద్ధం కావాలని సూచించారు.పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని అన్నారు. దేశం మనకు ఏమిచ్చిందని కాకుండా, దేశంలో పుట్టిన మనం దేశానికి ఏమి చేస్తున్నామనే ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉండాలని, దేశ సేవకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు దేశభక్తిని చాటేలా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువజ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



**చెన్నారావుపేట ఆగస్టు 15 ప్రజావాణి** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలోని యువజ్యోతి యూత్ ఆధ్వర్యంలో వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. యూత్ అధ్యక్షుడు చెరుపల్లి రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మువ్వన్నెల జెండాకు వందనం సమర్పించారు.?ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు సుంకరి రాజు, మాజీ ఉపసర్పంచ్ మేకల సదానందం మాట్లాడుతూ...దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుల త్యాగాలు అనితరసాధ్యమని, వారి అడుగుజాడల్లో యువత పయనించాలని పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గుర్రం స్వామి, జన్ను రమేష్, సుంకరి శ్రీధర్, మైదం మహేందర్, సుంకరి సురేష్, కొయ్యల భాస్కర్, కుల పెద్దమనుషులు మరియు గ్రామస్తులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# కలెక్టరేట్లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

- జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలాపించిన జిల్లా కలెక్టర్.
- పోలీసుల గౌరవ వందనం స్వీకరణ.. గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసిన కలెక్టర్.







**ఆగస్టు 15 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం రోజు ఐడిఓసి ఆవరణ వద్ద జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ముందుగా కలెక్టర్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి గాంధీజీ , అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు సాత్విక్ , కృతిక , టి. జెఏసి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి , కలెక్టరేట్ ఏవో , వివిధ శాఖల జిల్లా అధికారులు , అన్ని శాఖల సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలోజాతీయ జెండాను ఆవిష్కరించిన టీఆర్ఎస్ ఇంచార్జ్ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్





**చందానగర్ : (ప్రజావాణి)**అగస్టు 15 దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గ టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) ఇంచార్జ్ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదీనాగూడలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద, అలాగే మక్తా మహబూబ్‌పేట్ చౌరస్తాలో ఆయన జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల సుదీర్ఘ పోరాటాలు, లెక్కలేనన్ని ప్రాణ త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని గుర్తుచేశారు. దేశ విముక్తి కోసం పోరాడిన అమరవీరులందరికీ ఈ సందర్భంగా ఆయన పాదాభివందనాలు సమర్పించారు. దేశభక్తిని చాటుతూ ప్రతి ఒక్కరూ దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుండె దయానంద్, సురేష్ శంకరొళ్ల, గుండె లక్ష్మి, ప్రభు, విష్ణు, కుమార్, మురుగేసన్, ప్రవీణ్‌లతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, టీఆర్ఎస్ అభిమానులు పాల్గొన్నారు.

# చిన్ననాటి నుంచే దేశభక్తి, క్రమశిక్షణ అలవర్చుకోవాలి

- కృష్ణవేణి స్కూల్ ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాలరావు



**రాయికల్, ఆగస్టు 15 (ప్రజావాణి):**చిన్ననాటి నుండే విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణ అలవర్చుకోవాలని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాలరావు అన్నారు.శనివారం రాయికల్ పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో హాజరై అందరినీ ఆకట్టుకున్నారు. దేశభక్తి గీతాలను ఆలపించడంతో పాటు దేశభక్తి గీతాలపై ఉత్సాహంగా నృత్యాలు చేసి తమ ప్రతిభను చాటుకున్నారు.విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవం గొప్పతనం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, దేశభక్తి వంటి అంశాలపై ప్రసంగించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశ గొప్పతనం, స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను వివరించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి ప్రదర్శనలు వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీలి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు, ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాలరావు,ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ జూపల్లి మాధవి రావు, ఉపాధ్యాయులు,విద్యార్థులు, పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టానికి ఫలితం అనన్య ప్రవళిక కు నగదు ప్రోత్సాహం

- అంతిరెడ్డిగారి నర్సింహారెడ్డి అందజేత
- ప్రతి సంవత్సరం అనవాయితీగా విద్యార్థులకు అందిస్తున్నాడు.




**చిలిపిచెడ్.ఆగస్టు 15 ప్రజావాణి** చిలిపిచెడ్ మండలం, ఫైజాబాద్ గ్రామం 2025-26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు బహుమతుల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు.బహుమతులు మొదటి బహుమతి ?5,000 - విద్యార్థిని అనన్య.రెండవ బహుమతి ?2,500 - విద్యార్థిని ప్రవళిక ఈ బహుమతులను అంతిరెడ్డిగారి నరసింహారెడ్డి తండ్రి నారాయణరెడ్డి అందజేశారు. ప్రతి సంవత్సరం ఇదేవిధంగా విద్యార్థులకు అందజేస్తానని తెలియజేశారు.ఈ సందర్భంగా ఫైజాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం నరసింహారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసింది. విద్యార్థులను ఇలా ప్రోత్సహించడం వల్ల మిగతా విద్యార్థులకు కూడా స్ఫూర్తి లభిస్తుందని ఉపాధ్యాయులు అన్నారు.ఫైజాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభను గుర్తించిప్రోత్సహించినందుకు అంతిరెడ్డిగారి నరసింహా రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేషారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

## చిలిపిచెడ్ మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు




**చిలిపిచెడ్.ఆగస్టు 15 ప్రజావాణి** చిలిపిచెడ్ మండల కేంద్రంలో వేడుకలు తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో తహశీల్దార్ శివ ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ గీతం తర్వాత పోలీసు శాఖ వందనం స్వీకరించారు. విద్యార్థులకు నోట్ బుక్ పెన్నులు పంపిణీ చేశారు. అధికారుల హాజరు మండల పరిషత్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జెండాకు వందనం చేశారు. గ్రామాల్లో సంబరాలు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు జెండా ఆవిష్కరించారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద ఎత్తున వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు.మండలం అంతా జాతీయ జెండాలతో, దేశభక్తి నినాదాలతో మార్మోగింది.

## అమీన్‌పూర్, బీరంగూడలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన కాటా సుధాశ్రీనివాస్ గౌడ్




**అమీన్‌పూర్, ఆగస్టు 15 (ప్రజావాణి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలోని పలు కాలనీల్లో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధాశ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. యువత దేశభక్తి, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోర్టు ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

- జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి.



**ఆగస్టు 15 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రోజు జిల్లా కోర్టు ప్రాంగణంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. విద్యాసాగర్ జాతీయ పతాకాన్ని ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు , ప్రత్యేక అదనపు న్యాయమూర్తి మిలింద్ కాంబ్లీ , జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత , బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ విద్యాసాగర్ , సీని యర్ న్యాయవాదులు స్వాతంత్ర్యం రావటానికి ఆనాటి దేశ భక్తులు చేసిన కృషిని , రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులు , వందేమాతరం స్ఫూర్తిని వివరిస్తూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి యం. ఉషశ్రీ , అదనపు జూని యర్ సివిల్ జడ్జి షేక్ ఆరిఫ్ , బార్ అసోసి యేషన్ కార్యదర్శి యాదగిరి , స్పోర్ట్స్ కార్యదర్శి గాదెపాక శంకర్ పాల్గొనగా , వివిధ క్రీడలలో గెలుపొందిన న్యాయవాదులకు న్యాయ మూర్తుల చేతులమీదుగా బహుమతులను అందచేశారు.

# జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గీతాలాపన చేసిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.
- పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన శాసనమండలి చైర్మన్.



**ఆగస్టు 15 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవము సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని , తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , ముఖ్య అతిథి హోదాలో ఆవిష్క రించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన శాసన మండలి చైర్మన్. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ప్రియమైన స్వాతంత్ర్య సమర యోధులకు , అమర వీరుల కుటుంబ సభ్యు లకు , జిల్లా ప్రజలకు , ప్రజా ప్రతినిధులకు, న్యాయమూర్తులకు , అధికారులు , ఉద్యోగు లకు , కర్షకులు , కార్మి కులు , పాత్రి కేయులు , విద్యార్థినీ విద్యార్థులకు 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు.ప్రపంచ చరిత్రలో ఆగస్టు 15వ తేదీకి విశిష్ట స్థానం ఉంది. సుమారు రెండు శతాబ్దాల బ్రిటిష్ పాలన నుంచి మన దేశానికి స్వాతంత్ర్యం లభించిన పవిత్రమైన రోజు ఇది. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారు. వారి త్యాగాలకు ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను.వారి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని , దేశ అభివృద్ధి , ప్రజా సంక్షేమం , సామాజిక న్యాయం కోసం మన మందరం ఐక్యంగా పనిచేద్దాం. పూజ్య బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేయడానికి కృషి చేద్దాం.ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమశీ కోసం జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలు , సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివరించారు. 99 రోజుల "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"లో తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం , అభి వృద్ధి , సుపరిపాలన లక్ష్యంగా 2026 మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"ను నిర్వహిం చింది పరిశుభ్రత , వ్యవసాయం , విద్య , వైద్యం , తాగునీరు , మౌలిక వసతులు , ఉపాధి , సంక్షేమ రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ , ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి సత్వర పరిష్కారాలు అందించటం జరిగింది.విధులలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి , మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి , వైస్ చైర్మన్ మంజుల , జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ అవేజ్ చిస్తీ , జడ్పీ సి ఈ ఓ శోభారాణి జిల్లా అధికారులు , అమర వీరుల కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండా పండుగ

- జెండా ఆవిష్కరించిన అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 15 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ భగాయత్ లో అంబరాన్నంటిన భారతదేశ 80వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ కమ్యూనిటీ ప్రాంగణంలో ఆటలు,దేశభక్తి గీతాల, నృత్యాలతో అలరించిన చిన్నారులు

ఎందరో మహానుభావుల త్యాగఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్రం ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో దేశ 8వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రాంగణంలో అసోసియేషన్ వారు ఏర్పాటుచేసిన ఆటల,పాటల పోటీలలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని, దేశభక్తి గీతాల నృత్యాలతో దేశ ఔన్నత్యాన్ని చాటుకున్నారు.అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి గారులి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్రాలని పేర్కొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రైతు సంఘం నాయకులు, ఐ ఫోకస్ సభ్యులు, ముఖ్యంగా భగాయత్ నివాసితులు,మహిళలు, యువకులు,చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 15 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సింగిరెడ్డి పద్మారెడ్డి పలు కాలనీలలో జాతీయ జెండా ఆవిష్కరణ స్వతంత్ర సమరయోధులకు ఘన నివాళులు మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ పరిధిలో వాడవాడలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భీమ్ రెడ్డి నగర్, ఫిష్ బిల్డింగ్ చౌరస్తా, ఎన్ ఐ ఎన్ కాలనీ, ఐఐసిటి కాలనీ, బోడుప్పల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయం, యూరో కిడ్స్ ఆవరణంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథి గా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుని వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది స్వతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేసి మనకు స్వేచ్ఛ, సమానత్వాలను అందించారని,80 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో ఇంకా కొన్ని వర్గాలు అభివృద్ధిలో వెనుకబడి పోతున్నారని, కేంద్ర



రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను కఠినంగా అమలు చేసి నిరుపేదలకు



మెరుగైన విద్య, వైద్యం, న్యాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు , డివిజన్ నాయకులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ జోనల్ కార్యాలయం లో జెండా పండుగ

- పాల్గొన్న ఎం ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి
- జోనల్ కమిషనర్ రాధికా గుప్తా

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 15 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి,)** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్త తో కలిసి ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధి, సమగ్ర ప్రగతి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలు,



పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ప్రజల ఐక్యత, సమైక్యతతో దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని



ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంఎంసీ అధికారులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వర్గీయ శాంతి ప్రకాష్ శుక్లా, జ్ఞాపకార్థం భూపతి నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 12,000 రూపాయల విలువగల స్కూల్ బ్యాగ్స్ పంపిణీ..

**ప్రజావాణి వేములవాడ టౌన్ 15 ఆగష్టు 2026** ఈరోజు ఎంపీపీఎస్ భూపతి నగర్ పాఠశాలల విద్యార్థులకు స్వర్గీయ శాంతి ప్రకాష్ శుక్లా జ్ఞాపకార్థం ఆయన కుమారుడు స్వాదీన్ కుమార్ శుక్లా, 12,000 రూపాయల విలువ గల స్కూల్ బ్యాగ్స్ ని విద్యార్థులకు అందించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయాలు కలిగి ఉండాలని వాటిని సాధించడాని నిరంతరం కృషి చేయాలని అన్నారు..ప్రతి సంవత్సరం విద్యార్థులకు పలు విధాలుగా సహాయం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కౌన్సిలర్ బొల్గం వైష్ణవి-నాగరాజు, మాట్లాడుతూ స్వాధీన్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు..గత రెండు సంవత్సరాలుగా దాతల సహాయంతో స్కూల్ పెయింటింగ్ ,వాటర్ ప్యూరిఫయర్ సదుపాయాలను విద్యార్థులకు అందించామని పాఠశాల హెడ్ మాస్టర్ బూర్ల గీత, తెలిపారు..విద్యార్థులకు సహాయంచేసిన శుక్లా కుటుంబానికి మరియు సహకరిస్తున్న కౌన్సిలర్ కు ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎర్రం వేణుగోపాల్,,భూపతి నగర్ కి చెందిన విద్యా అభిమానులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట:

● ప్రభుత్వ విప్ విజయరమణారావు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 15:** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో ప్రజల సంక్షేమం, జిల్లాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.తెలంగాణను 2034 నాటికి రూ.1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లాలో 30,909 కొత్త రేషన్ కార్డులు, 1,53,582 మంది రైతులకు రూ.161.38 కోట్ల రైతు భరోసా, 1,40,116 కుటుంబాలకు ఉచిత విద్యుత్, 5,982 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ.135 కోట్ల సహాయం అందించినట్లు తెలిపారు.పెద్దపల్లి ఆర్టీసీ బస్ డిపో నిర్మాణానికి రూ.8.40 కోట్లు మంజూరై పనులు కొనసాగుతున్నాయని, రూ.82 కోట్లతో నాలుగు వరుసల బైపాస్ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టామని చెప్పారు. కోకాకోలా సంస్థ రూ.700 కోట్లకు పైగా పెట్టుబడితో జిల్లాకు రానుండటం పారిశ్రామిక అభివృద్ధికి కీలకమన్నారు. వేడుకల్లో జాతీయ స్థాయి అవార్డు గ్రహీత దురిశెట్టి రామయ్యను, వరదల సమయంలో ప్రజలను రక్షించిన అంతం శేఖర్, ఆకుల అరవింద్‌లను సన్మానించారు. ఉత్తమ సేవలు అందించిన 12 మంది పోలీసు సిబ్బందికి సేవా పతకాలు, 244 మంది ఉద్యోగులకు ప్రశంసలు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు, డీసీపీ రాంరెడ్డి, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఆర్డీఓ బి. గంగయ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గుగ్గిళ్ల గ్రామసభలో పలు సమస్యలపై చర్చ

● కోళ్ల ఫారం అనుమతులు రద్దు చేయాలని గ్రామస్తుల డిమాండ్



**బెజ్జంకి,ఆగష్టు 15(ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలపై చర్చించారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పోషకాహారం, జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాల అమలుపై చర్చించారు. అలాగే గ్రామంలోని వివిధ సర్వే నంబర్లకు సంబంధించిన అంశాలను పరిశీలించారు.

కోళ్ల ఫారం అనుమతులు రద్దు చేయాలని వినతి

సర్వే నెంబర్ 55/28, 55/48, 69/57, 69/2A, 67/58, 55/40, 55/2A, 55/18, 69/14, 55/4A, 69/28,67/4/2. 4/1/1, 69/18, 69/4/1/2, 55/17 209 2 6:00 2500092) 5 20:00 200కోళ్ల ఫారం వల్ల గ్రామస్తులకు ఇబ్బందులు అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, దాని అనుమతులను రద్దు చేయాలని గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు కోరారు. ఈ మేరకు గ్రామపంచాయతీ కార్యదర్శికి వంశీదర్ వినతిపత్రం అందజేశారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.

# ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే మన స్వాతంత్ర్యం: వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

- మున్సిపల్ కార్యాలయంలో వైభవంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- తొలిసారిగా మున్సిపల్ భవనంపై జాతీయ జెండా ఆవిష్కరించిన చైర్మన్ పుల్కం రాజు
- గాంధీ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి: వేములవాడలో జెండా ఎగురవేసిన మున్సిపల్ చైర్మన్
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సారథ్యంలో వేములవాడ అభివృద్ధికి నిరంతర కృషి: పుల్కం రాజు



**ప్రజావాణి వేములవాడ టౌన్ 15 ఆగస్ట్ 2026**ఎందరో మహనీయుల ప్రాణత్యాగాలు, పోరాటాల ఫలితంగానే భారతావని స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటోందని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కొనియాడారు. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో శనివారం వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ పాలకవర్గం ఏర్పడిన తర్వాత ఇది తొలి స్వాతంత్ర్య దినోత్సవం కావడం విశేషం. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ భవనంపై చైర్మన్ పుల్కం రాజు మున్సిపల్ పాలకవర్గం తరుపున తొలిసారిగా జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడం వెనుక వేలాది మంది త్యాగధనుల కష్టం ఉందని గుర్తుచేశారు. మహాత్మా గాంధీ, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, పటేల్ వంటి ఎందరో మహనీయులు చూపిన ధైర్యం, చేసిన పోరాటాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. వారి త్యాగాలను ఎప్పటికీ మరువలేమని, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అలాగే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ పథకాలతో దేశంలోనే అగ్రగామిగా దూసుకుపోవాలని ఆకాంక్షించారు. వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సారథ్యంలో వేములవాడ పట్టణం అన్ని రంగాల్లో మరింత వేగంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మున్సిపల్ కార్యాలయంతో పాటు పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, సింగిల్ విండో సొసైటీ ఆవరణ, మున్నూరు కాపు సంఘం భవనం వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన హాజరై జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. మహనీయుల ఆశయ సాధనకు అందరం కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, కోఆప్షన్ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చింతలపాలెం తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చింతలపాలెం ఆగస్ట్ 15 (ప్రజావాణి)** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బుసిరెడ్డి రామక్రిష్ణరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, సిబ్బంది నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, రెవెన్యూ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.

# కన్నాలలో మద్యపాని నిషేధంపై ఈరోజు గ్రామసభ.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంతిని మండలం కన్నాల గ్రామంలో ఈరోజు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య అధ్యక్షతన ఈరోజు గ్రామపంచాయతీ పరిధిలో మద్యపాన నిషేధంపై గ్రామసభ నిర్వహించడం జరిగింది ఇట్టి గ్రామసభలో గ్రామ ప్రజలందరూ పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వడం జరిగింది . దీనికి గాను మద్యం అమ్మకం దారులకు ఈరోజు నుండి 15 రోజుల గడువు ఇవ్వడం జరిగింది మరియు పూర్తిస్థాయిలో మద్యం లిక్కర్ గుడుంబా డ్రగ్స్ వంటి మత్తు పానీయాలు బందు చేయడానికి గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజల సమక్షంలో తీర్మానం చేయడం జరిగింది మరియు మద్యం ఎవరైనా అమ్మినచో 50వేల రూపాయలు జరిమానా కట్టవలసిందిగా నిబంధనలు విధించడం జరిగింది . ఇది గ్రామ ప్రజల సమక్షంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించనైనది ఇట్టి కాపీని సంబంధిత మంథని పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మల్లయ్య గారికి మరియు సమ్మతిత ఎక్సైజ్ కార్యాలయం మంథని గారికి అందజేయడం జరిగింది దీనికి గ్రామపంచాయతీ పాలకవర్గం పూర్తి మద్దతుగా మరియు గ్రామ ప్రజలు పూర్తి మద్దతు తెలిపారు

# శోభాయమానంగా స్వర్ణగిరి వాసునికి వసంతోత్సవ సేవ...

- ఘనంగా స్వర్ణగిరీశున్నీ కళ్యాణ మహోత్సవం.
- మాడవీధుల్లో శ్రీనివాసుని తిరువీధి ఉత్సవ సేవ.
- వైభవోపేతంగా జల నారాయణుడికి నక్షత్ర హారతులు.





**ఆగస్టు 15 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవ స్థానంలో శనివారం రోజు ఉదయం 7 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మనీ మాయ శోభిత స్వర్ణ భరణములతో పరిమళ భరిత పుష్పమాలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ అష్ట లక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతాలు పసుపు సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను నయనానందకరంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ అర్చక స్వాములు కర్పూర మంగళ హారతులను సమర్పించారు. ఉదయం 10:30కు శ్రీవారికి పట్టు పితంరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్ప మాలతో అలంకరించి నిత్య కళ్యాణం మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేద మంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యుల దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్య క్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు నేటి సాయంత్రం ఆలయ తిరుమల వీధులలో స్వర్ణగిరీష్యుని ఊరేగించగా స్వర్ణగిరి మాడవీధులు గోవింద నామాలతో మారు మోగాయి. శనివారం సందర్భంగా ఆలయానికే ఆకర్షణీయంగా నిలిచిన జల నారాయణ స్వామి వారికి నక్షత్ర మంగళ హారతులను ఆలయ అర్చక స్వాములు సమర్పించారు. ఈరోజు శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించు కున్నట్లు ఆలయ వ్యవ స్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ,చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# చింతలపాలెం పోలీస్ స్టేషన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**?చింతలపాలెం ఆగస్టు 15 (ప్రజావాణి)** :స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని చింతలపాలెం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) పరమేష్ పోలీస్ సిబ్బందితో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేసి, గౌరవ వందనం సమర్పించారు. వారు మాట్లాడుతూ?త్యాగాల స్మరణ: దేశస్వాతంత్ర్యంకోసంప్రాణాలర్పించిన అమరవీరులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఎస్సై పరమేష్ కొనియాడారు.ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని, సేవాభావంతో ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు.?ఈ కార్యక్రమంలో ఏఎస్సై హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మన తెలంగాణ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మన ప్రజావాణి న్యూస్ రిపోర్టర్‌కు ఘన సన్మానం



**హసన్‌పర్తి:** ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తున్న మన ప్రజావాణి న్యూస్ హసన్‌పర్తి మండల రిపోర్టర్ గొర్రె ప్రణయ్ రాజ్‌ను మన తెలంగాణ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్ సోదరులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గొర్రె ప్రణయ్ రాజ్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని, హసన్‌పర్తి మండలంలోని ప్రజా సమస్యలతో పాటు ఆటో డ్రైవర్ల సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకువస్తున్న మన ప్రజావాణి న్యూస్ సేవలను యూనియన్ నాయకులు అభినందించారు.ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, రహదారుల సమస్యలు, మౌలిక వసతుల కొరత తదితర అంశాలను నిష్పక్షపాతంగా ప్రజల ముందుకు తీసుకువచ్చి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని యూనియన్ నాయకులు కోరారు.సన్మానం అందుకున్న మన ప్రజావాణి న్యూస్ హసన్‌పర్తి మండల రిపోర్టర్ గొర్రె ప్రణయ్ రాజ్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే తన ప్రధాన బాధ్యతని, ప్రజల పక్షాన నిరంతరం పనిచేస్తూ ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మన తెలంగాణ ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్ సోదరులు, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చింతలపాలెం పంచాయతీ కార్యాలయంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**చింతలపాలెం ఆగస్టు 15 (ప్రజావాణి ) :**మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కందుల రామకోటి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.జాతీయ గీతాలాపన: జెండా ఎగురవేసిన అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు గౌరవ వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.స్వాతంత్ర్య సమరయోధుల స్మరణ: దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను, వారి త్యాగాలను సర్పంచ్ కొనియాడారు.గ్రామ అభివృద్ధి పిలుపు: గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి ప్రజలందరూ ఐక్యంగా సహకరించాలని పిలుపునిచ్చారు.హాజరైన ప్రముఖులు: ఈ వేడుకల్లో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది మరియు స్థానిక గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# చేగువేరా యూత్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**ప్రజావాణి నడి కూడా ఆగస్టు 15** పరకాల పట్టణం, ఆగస్టు 15: పరకాల పట్టణంలోని రెండో వార్డులో చేగువేరా యూత్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూత్ అధ్యక్షుడు బొచ్చు అనిల్, ప్రధాన కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల తహసీల్దార్ (ఎమ్మార్వో) విజయలక్ష్మి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి మార్గంలో పయనించాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి దేశానికి, రాష్ట్రానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. యువత సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రెండో వార్డు కౌన్సిలర్ బొచ్చు శ్యామల బాబురావు, బొచ్చు సంపత్, బొచ్చు రమేష్, బొచ్చు కరుణాకర్, ఒంటేరు గోపి, చక్రి, కిషోర్, సునీల్, చరణ్, కళ్యాణ్, సందీప్, తరుణ్, ఈశ్వర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ప్రతిభ.. ఎస్ఐ సాగర్‌కు ప్రశంస పత్రం



ప్రజావాణి ప్రతినిధి నక్క సునీల్ కుమార్, ఆగస్టు (15)సిర్పూర్ (టి): విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు విశేషంగా కృషి చేసిన సిర్పూర్–టి ఎస్ఐ డి. సాగర్‌కు జిల్లా పోలీస్ శాఖ నుంచి ప్రశంస లభించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నితికాపంత్ ఎస్ఐ సాగర్‌కు ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందించారు. సిర్పూర్–టి పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ సాగర్ ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నారని అధికారులు పేర్కొన్నారు. పోలీస్ శాఖకు సంబంధించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపడంతో పాటు నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టినందుకు ఆయన సేవలను గుర్తించి ఈ ప్రశంస పత్రాన్ని అందజేశారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తూ విధుల్లో అంకితభావాన్ని కనబరిచినందుకు ఎస్ఐ సాగర్‌ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖకు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది ఎస్ఐ సాగర్‌కు అభినందనలు తెలిపారు. తన సేవలను గుర్తించి ప్రశంస పత్రం అందజేసిన జిల్లా ఎస్పీకి ఎస్ఐ సాగర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపు తన బాధ్యతను మరింత పెంచిందని, ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.

# శ్రీ సరస్వతి శిశుమందిర్ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి



రాయికల్, ఆగస్టు 15 (ప్రజావాణి):రాయికల్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాభివృద్ధికి దాతలు, పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని శిశు మందిర్ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ బోడుగం మోహన్ రెడ్డి కోరారు. శుక్రవారం శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆధ్వర్యంలో స్వర్గీయ చిలుకమర్రి పరాంకుశాచార్యుల సంస్మరణ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శిశు మందిర్ పూర్వ వైభవాన్ని పునరుద్ధరించడంతో పాటు విద్యా అభివృద్ధికి సహకరించాలనే ఉద్దేశ్యంతో ప్రముఖ న్యాయవాది చిలుకమర్రి మదన్‌మోహన్ రూ. 1,11,111 విరాళాన్ని అందజేశారు. స్వర్గీయ చిలుకమర్రి పరాంకుశాచార్యులు శిశు మందిర్ అభివృద్ధికి చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు స్మరించుకున్నారు. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలను పెంపొందించడంలో శిశు మందిర్ పాఠశాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధికి దాతలు, పూర్వ విద్యార్థులు, పట్టణ ప్రముఖులు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని కోరారు. శిశు మందిర్ పూర్వ వైభవం కోసం రూ. 1,11,111 విరాళం అందించడం అభినందనీయమని నిర్వాహకులు తెలిపారు. మరింత మంది దాతలు స్పందించి సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణం ప్రధాన కార్యదర్శి గాజంగి అశోక్, కోశాధికారి కడకుంట్ల ప్రభాకర్, శిశు మందిర్ పూర్వాచార్యులు, పూర్వ విద్యార్థులు, శిశు మందిర్ అభివృద్ధి కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 80 స్వతంత్ర దినోత్సవ వేడుకలు





ప్రజావాణి ఆగస్టు 15 కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో 80 స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వంగపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ నాకీర్త రాజు జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించి స్వతంత్ర కోసం ప్రాణ త్యాగం చేసిన స్వతంత్ర సమరయోధులకు ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం ఎందరో మహానీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకుని దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని దేశభక్తి సామాజిక బాధ్యతగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో స్వతంత్ర దినోత్సవ వేడుకలు





ప్రజావాణి ఆగస్టు 15 కమలాపూర్ మండలం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో స్వతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగరవేసిన మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి జన్ను యాకయ్య డైరెక్టర్ సముద్రాల కృష్ణయ్య జనగాం శివకృష్ణ విజేందర్ అంకినపల్లి బిక్షపతి ఓర్సు తిరుపతి కిన్నెర కృష్ణమూర్తి నెగ్గుల లింగయ్య యాకోబు పాషా విష్ణు దాస్ శశిధర్ రావు గూడెం ఐలయ్య అబ్బర వీని అనిల్ మార్కెట్ సిబ్బంది హమాలీలు తదితరులు పాల్గొన్నారు

# రామంతాపూర్ లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 15 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి ) 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రామంతాపూర్ డివిజన్ బజాజ్ డీ మార్ట్ దగ్గర, అలాగే నెహ్రూనగర్ ,ఓల్డ్ రామంతాపూర్ ,లక్ష్మి శ్రీకాంత్ నగర్ ,సత్యనగర్, గోఖలేనగర్ ,కామాక్షిపురం , వివేక్ నగర్ కాలనీలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రామంతాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంథం నాగేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధి, సమగ్ర ప్రగతి కోసం ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిర్వర్తిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమము లో బిఆర్ఎస్ నాయకులు అలె రమేష్ ,మహేందర్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి నందు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





ప్రజావాణి న్యూస్ లక్షెట్టిపేట, ఆగస్టు 15 : :-మున్సిపాలిటీతో పాటు పలు గ్రామాల్లో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు పట్టణంలోని జాతీయ నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ లో సీఐ రమణ మూర్తి, మున్సిపాలిటీ లో చైర్ పర్సన్ దొంత అంజలి,బీ ఆర్ ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులుతమ కార్యాలయాల్లో, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం భూమక్క, వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏ ఓ శ్రీకాంత్, ఏంపీడీఓ కార్యాలయంలో మధుసూదన్, ఏంఈఓ శైలజ, ఐక్య వ్యాపార సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు మైలారపు సుధాకర్,పలు గ్రామాల్లో సర్పంచ్ లు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు జెండా ఎగురవేసి వందనం చేశారు. డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సంతోష్ మహాత్మ జెండా ఎగురవేసి వందనం చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దిలీప్ కుమార్ జెండా ఎగురవేసి వందనం చేశారు. ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు బోనగిరి కుమార్ జెండా ఎగురవేసి వందనం చేశారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు,సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ప్రతిభకు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు



ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 15పెద్దపల్లి: విధి నిర్వహణలో అంకితభావంతో, ఎలాంటి ఫిర్యాదులకు తావులేకుండా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న చిన్నమూల రమేష్‌కు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు లభించింది. పెద్దపల్లి పట్టణానికి చెందిన చిన్నమూల రమేష్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్‌లో సీనియర్ అసిస్టెంట్,ఈ ఆర్ వో గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తనకు అప్పగించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు విధి నిర్వహణలో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తించిన అధికారులు శనివారం బెస్ట్ ఎంప్లాయ్ అవార్డును అందజేసి అభినందించారు. ఎస్పీ గంగాధర్, సీఈవో తిరుపతిరావు, టెక్నికల్ ఈడీ తదితరులు రమేష్‌కు అవార్డును అందజేశారు.

ఈ అవార్డు తన విధి నిర్వహణకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని రమేష్ తెలిపారు. ఉద్యోగ బాధ్యతలను నిజాయితీగా, అంకితభావంతో నిర్వర్తించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. రమేష్‌ను సహచర ఉద్యోగులు, అధికారులు అభినందించారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**● భారత్ మాతాకీ జై...**





శేరిలింగంపల్లి,ఆగస్టు15(మన సమగ్ర ప్రజావాణి):-బిజెపి రాష్ట్ర నాయకులు ములుగు జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ కొరదాల నరేష్ శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్లో ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర డివిజన్లోని ప్రగతి నగర్ లో బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని,అనంతరం వివేకానంద నగర్ డివిజన్ సుమిత్ర నగర్ లో నామాల శ్రీనివాస్ మరియు లలిత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జండా ఆవిష్కరణ చేసి అనంతరం ఆల్వేన్ కాలనీ డివిజన్లో బిజెపి రాష్ట్ర నాయకులు లంగటి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని అనంతరం హైదర్ నగర్ డివిజన్ అధ్యక్షులు అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ,దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకోవడం జరిగింది. అలాగే దేశం పట్ల యువతకు ఉండాల్సిన బాధ్యతలు గుర్తుచేస్తూ,దేశం కోసం ధర్మం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు.

# మహబూబాబాద్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 15(ప్రజా వాణి) మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ జాతీయ జెండా స్ఫూర్తితో నిర్వహించిన ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దేశభక్తి, జాతీయ సమైక్యత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,జిల్లా ఎస్పీ శబరీష్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్,జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలే నేటి స్వేచ్ఛకు పునాది..దొబ్బల సంజీవ్



కొనరావుపేట:- ఆగస్టు 15 (ప్రజావాణి)సుద్దాల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దొబ్బల సంజీవ్ గారి ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొబ్బల సంజీవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు..ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ.. నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితమని, వారి త్యాగాలను ఎన్నటికీ మరువకూడదని అన్నారు స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన నుంచి విముక్తి పొందడం మాత్రమే కాదని, ప్రతి పౌరుడు సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం, గౌరవంతో జీవించే పరిస్థితులు కల్పించడమే నిజమైన స్వాతంత్ర్య స్ఫూర్తి అని పేర్కొన్నారు..డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం దేశ ప్రజలకు హక్కులతో పాటు బాధ్యతలను కూడా కల్పించిందని అన్నారు. కుల, మత, ప్రాంత, లింగ వివక్షలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ సమానంగా గౌరవించడం, రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు...నేటి యువత స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు... ముఖ్యంగా యువత రాజ్యాంగంలోని న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువలను అర్థం చేసుకొని సమాజంలో సామాజిక న్యాయం కోసం ముందుండాలని సూచించారు...దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవడంతో పాటు, వారు కలలు కన్న సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కలిగిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సంజీవ్ కోరారు..ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, యువత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# విశ్వశాంతి విద్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 15(ప్రజా వాణి )గార్ల స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యాలయ కరస్పాండెంట్, సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్,బీరవెల్లి సంజీవరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని స్వాతంత్ర్య వేడుకలను ప్రారంభించారు. ప్రిన్సిపల్ పసుపులేటి రమేష్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి, ఉన్నత వైద్య చదువులను పూర్తి చేసుకొని ఖమ్మం పట్టణంలోని ఇండస్ ఆసుపత్రిలో ఎమ్మెస్ గ్యాస్ట్రోఎంటరాలజీ,రోబోటిక్ సర్జన్ వైద్య వృత్తిని చేపట్టి నిర్వహిస్తున్న డాక్టర్ చాగంటి రాకేష్ విద్యార్థులు చదువులను గొప్పగా రాణించుటకు ప్రత్యేక ప్రోత్సాహకంగా నగదు,మెమొంట్లను ప్రతి సంవత్సరం అందజేస్తున్నారు. అందులో భాగంగా గత సంవత్సరం 10వ తరగతిలో మండల ప్రథమం జిల్లా మేఘన, ద్వితీయం తోకల ప్రీతిక, తృతీయంగా ఇస్లావత్ శ్రీ చరిత్ లకు పాఠశాల కరస్పాండెంట్,ప్రిన్సిపాలతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, భవిష్యత్తులో క్రమశిక్షణతో చదివి అత్యుత్తమ మార్కులు సాధించి విద్యాలయంకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, దేశ స్వాతంత్ర్య కోసం పోరాడిన జాతీయ నాయకుల వేషధారణలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 15:** స్థానిక గాయత్రి విద్యానికేతన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేశభక్తి వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆకట్టుకునే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.వివిధ దేశభక్తి గేయాలపై చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అలరించగా, 6, 7, 8 తరగతుల విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్ విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కరాటే, కర్రసాము శిక్షణ పొందుతున్న విద్యార్థులు ప్రదర్శించిన ప్రత్యేక విన్యాసాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.స్వాతంత్ర్య సంగ్రామం, జాతీయ నాయకులు, మహనీయుల త్యాగాలపై విద్యార్థులు చేసిన ప్రసంగాలు దేశభక్తి స్ఫూర్తిని నింపాయి. ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ పండుగలు విద్యార్థుల్లో




దేశభక్తి, క్రమశిక్షణతో పాటు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల పట్ల గౌరవ భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.రాజని దేవి మాట్లాడుతూ, నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ ఎందరో



అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితమని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.చిన్నారులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు, విద్యార్థుల విన్యాసాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# "ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 15:** సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట మార్కెట్ కమిటీ కార్యాలయంలో దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ పతాకానికి వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యత, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఎందరో స్వాతంత్ర్య సమర యోధులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడటం వల్లే మనకు స్వాతంత్ర్యం లభించిందని



అన్నారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం రైతులు, కార్మికులు, వ్యాపారులు, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కృషి చేయాల్సిన బాధ్యత మార్కెట్ కమిటీ పాలకవర్గంపై ఉందని దేవులపల్లి యాదగిరి అన్నారు. రైతుల సంక్షేమానికి మార్కెట్ కమిటీ పాలకవర్గం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధన్నపేట సర్పంచ్ సంగు పురేందర్, ఉపసర్పంచ్ చిలుకల తిరుపతి రెడ్డి, వార్డు సభ్యులు కందికట్ల రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొట్టం రంగారెడ్డి, నాయకులు తిరుపతి, పంగ రాజశేఖరరెడ్డి, బంగారు నర్సింలు, ఆదిమూలం మైసయ్య, హమాలీ సభ్యులు మహిపాల్, రాజిరెడ్డి, మధు, ఏజాజ్, మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి : ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు

**చిలుకూరు ఆగస్టు15(ప్రజావాణి):** చిలుకూరు మండల ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేందుకు మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి నోడల్ అధికారిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చిలుకూరు ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో 17.08.2026 నుండి ప్రతి సోమవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. ?ప్రజలు తమ సమస్యలు, విజ్ఞప్తులపై నేరుగా దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. మండల స్థాయి అధికారులు రెవెన్యూ శాఖ,పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ,వ్యవసాయ శాఖ,నీటి పారుదల శాఖ,పంచాయతీ రాజ్



ఇంజనీరింగ్ శాఖ,రహదారులు మరియు భవనముల శాఖ,మండల విద్యా శాఖ,విద్యుత్ శాఖ,వైద్య, ఆరోగ్య శాఖ,ఇందిరమ్మ ఇండ్ల శాఖ,పశు సంవర్ధక శాఖ,స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ (ఐసిడిఎస్),మిషన్ భగీరథ గ్రిడ్ శాఖ,గ్రామీణ ఉపాధి హామీ పథకము శాఖ,మిషన్ భగీరథ ఇంట్రా శాఖ,ఇందిరా క్రాంతి పథకం శాఖ,బి.సి.సంక్షేమ శాఖ,యస్.సి.సంక్షేమ శాఖ,యస్.టి.సంక్షేమ శాఖ,ఉద్యానవ శాఖ,ఫారెస్ట్ శాఖ,ఫిషెరీస్ శాఖ,భూగర్భ జాల శాఖ అందరూ నిర్ణీత సమయానికి తప్పనిసరిగా హాజరై, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారదర్శకమైన, బాధ్యతాయుతమైన పాలన అందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు

# చిన్నారి అలీమ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం...

- **అలిమ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం.**
- **అలిమ కుటుంబానికి అండగా ఉంటాం కుంభం అనిల్ కుమార్ రెడ్డి హామీ.**

**ఆగస్టు 15 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిది** భువనగిరి పట్టణ బాగాయత్ పాఠశాలలో ప్రమాదవశాత్తు చెట్టు కొమ్మ విరిగి మీదపడి మృతి చెందిన విద్యార్థిని అలీమ కుటుంబాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం రోజున పరామర్శించారు. ఈ సందర్భంగా అలిమ



కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే. చిన్నారి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి , విచారాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. అలీమ కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.1 లక్షల ఆర్థిక సహాయాన్ని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అంద జేశారు. కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని , అవసర మైన సహాయ సహ కారాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , స్థానిక ప్రజా ప్రతినిధులు , కౌన్సిలర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థి సాయిచరణ్ ప్రతిభకు ప్రోత్సాహం

- **చెకుముకి పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక.. ప్రధానోపాధ్యాయురాలి అభినందన**




**ప్రజావాణి నడి కూడా ఆగస్టు 15 :**కౌకొండ: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో ప్రతిభకు కొదవ లేదని కౌకొండ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థి గోల్కొండ సాయిచరణ్ నిరూపించాడు. పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం, మండల స్థాయిలో తృతీయ ర్యాంకు సాధించడంతో పాటు శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించే చెకుముకి పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికై నగదు బహుమతిని సైతం అందుకున్నాడు. సాయిచరణ్ చదువులోనూ ప్రతిభ కనబరుస్తూ ప్రభుత్వ పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చాడని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థి ప్రతిభను గుర్తించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జ్ఞానప్రసునాంబ రూ.2,000 నగదు బహుమతిని అందజేసి అభినందించారు. అంతేకాకుండా సాయిచరణ్ పైచదువులకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా ఇంటర్ కళాశాలలో ఫీజు రాయితీ కల్పించేందుకు స్వయంగా చొరవ తీసుకున్నారు.అదేవిధంగా పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన మరో ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ.. ప్రతి పేద విద్యార్థికి చదువుకునే హక్కు ఉందని, తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు మాత్రమే చూడకుండా ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్య, ఉపాధ్యాయుల కృషిని ఒకసారి పరిశీలించాలని కోరారు. ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తే వారు ఉన్నత స్థాయికి ఎదగగలరని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచేలా..కౌకొండ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తూ, ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా వారికి ప్రోత్సాహం అందిస్తున్న ప్రధానోపాధ్యాయురాలి చొరవపై గ్రామస్థులు, తల్లిదండ్రులు, తోటి ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. సాయిచరణ్ వంటి విద్యార్థుల విజయాలు ప్రభుత్వ పాఠశాలలపై మరింత నమ్మకాన్ని పెంచుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఎంపీపీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చింతలపాలెం ఆగస్టు 15 (ప్రజావాణి) :** మండల కేంద్రంలోనిమండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మచ్య నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు.కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఐ. అండాలు, మండల పంచాయతీ అధికారి ఎన్. భూపాల్ రెడ్డితో పాటు కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఉప్పల్ ప్రెస్ క్లబ్‌కు టీవీ అందజేసిన ఎం ఎల్ ఏ బండారి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా 15 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ ప్రెస్ క్లబ్‌కు శనివారం నాడు టీవీని అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూడూరు జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, ఉప్పల్ ప్రెస్ క్లబ్‌కు



టీవీని అందజేశారు. జర్నలిస్టుల సౌకర్యార్థం ఈ టీవీని అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజావాణి న్యూస్ లక్షెట్టిపేట, ఆగస్టు 15 :** ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ భవన్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా బోనగిరి కుమార్, ప్రధాన కార్యదర్శిగా దూడ సందీప్ కుమార్, గౌరవ అధ్యక్షులు గా చీకటి తిరుపతి, కోశాధికారిగా వొజ్జల(చింతల) శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా బోనగిరి మహేష్, ఉపాధ్యక్షులుగా కొండజీ శ్రీనివాస్, బోరె రమేష్, ప్రధాన సలహాదారులుగా నేరెళ్ల లక్ష్మీ రాజం, సలహాదారులుగా మల్యాల సంతోష్, పిట్టల రాకేష్, ప్రచార కార్యదర్శిగా చీకటి సాయి కిరణ్ లను ఎన్నుకున్నారు. 2026 నుంచి 2028 వరకు నూతనంగా ఎన్నికైన ఈ కార్యవర్గానికి పలువురు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.అంతకుముందు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో పని చేసే పాత్రికేయులు తమ జీవితంలో ఎదురయ్యే కష్ట, నష్టాలకు బెదిరిపోవద్దన్నారు. మహాత్మ గాంధీ చెప్పినట్లు సేవా గుణంతో పాత్రికేయులుగా పని చేయాలని నూతన కమిటీకి, సభ్యులకు సూచించారు.సమాజం కోసం పని చేసే క్రమంలో ఎన్నో రకాల ఇబ్బందులుంటాయని తెలిపారు. పాత్రికేయునిగా మన వంతు కర్తవ్యం నిర్వర్తిస్తే సమాజ సేవ చేసినట్లేనని మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తిరుపతి, ప్రసాద్, శ్రీనివాస్,రాజశేఖర్, నారాయణ తదితరులున్నారు.

# 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజావాణి న్యూస్ లక్షెట్టిపేట ఆగస్టు 15:::-**లక్షెట్టిపేట మున్సిపాలిటీ లో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను చాలా ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలు కౌన్సిలర్లు శనిగరపు చిన్నయ్య గారు మరియు బిరుదులు సత్యనారాయణ గారు సూరం చంద్రమౌళి గారు ఎశీ శీజూఅష్అశీఅ హాజీ గారు మున్సిపల్ కమీషనర్ విజయ్ కుమార్ సార్ గారు యాత్ కాంగ్రెస్ సభ్యులు శనిగరపు అభిలాష్ షాహిద్ సీనియర్ కాంగ్రెస్ లీడర్ జాకిర్ గారు తదితరులు పాల్గొన్నారు అలాగే లక్షెట్టిపేట వివిధ వాడు కాంగ్రెస్ సభ్యులు అధికారులు పాల్గొన్నారు ఇందులో భాగంగా 80 వా స్వాతంత్ర వేడుకలను మిఠాయి పంచి కార్యక్రమాన్ని సంతోషంగా జరుపుకున్నారు

# రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి,ఆగష్టు15(మన సమగ్ర ప్రజావాణి):-**గుల్మోహర్ పార్క్‌లోని రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రావుస్ విద్యా సంస్థల చైర్మన్ పోల్సాని ప్రభాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తిని ప్రతిబింబించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రసంగాలు,దేశభక్తి గీతాలు,నృత్యాలు, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను,దేశ స్వాతంత్ర్య ప్రాముఖ్యతను విద్యార్థులు తమ ప్రసంగాల ద్వారా వివరించారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ పోల్సాని ప్రభాకర్ రావు విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ,దేశ అభివృద్ధిలో విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.







Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# అనూషకు ప్రతిష్టాత్మక అవార్డు

● కలెక్టర్ స్నేహ శబరిష్,ఎమ్మెల్యేరామచంద్రు నాయక్ చేతుల మీదుగా సన్మానం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగస్టు 15(ప్రజా వాణి )**కొత్తగూడ మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రీమెట్రిక్ వసతి గృహ వార్డెన్ అనూష విశిష్ట పురస్కారానికి ఎంపికయ్యారు. వసతి గృహంలోని విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తూ, వారి విద్య,సంక్షేమం కోసం కృషి చేస్తున్నందుకు గాను ఆమెకు ఈ గుర్తింపు దక్కింది.?80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో నిర్వహించే వేడుకల్లో, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్,ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందజేశారు. వార్డెన్ అనూషకి ఈ అవార్డు రావడం పట్ల పాఠశాల సిబ్బంది,విద్యార్థులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.?విధి నిర్వహణలో నిబద్ధత చూపిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచిన వార్డెన్ అనూషను అభినందిస్తున్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

● బానోత్ పార్వతి హతిరామ్ నాయక్ గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి,ఆగస్టు 15 (ప్రజావాణి)** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గార్ల మేజర్ గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ బానోత్ పార్వతీ హతిరామ్ నాయక్ శనివారం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం 80 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ జీవితకాలంలో ఒక మొక్క నాటి సంరక్షించేలా ఆశయం పెట్టుకోవాలని కోరారు.అనంతరం నిత్యావసర సరుకులతో కూడిన పండుగ కానుకలను గ్రామపంచాయతీ సిబ్బందికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎండి జరీనా బేగం,వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తులు, షూల పంపిణీ



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 15:**సిద్ధిపేట నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 65 మంది విద్యార్థులకు దాతల సహకారంతో శనివారం క్రీడా దుస్తులు, షూలను పంపిణీ చేశారు. హైదరాబాద్‌కు చెందిన రాజా నిఖిల్--శ్వేత దంపతులు సుమారు రూ.50 వేల వ్యయంతో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్, షూలను అందజేశారు.ఈ సందర్భంగా దాతలు రాజా నిఖిల్--శ్వేత దంపతులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతోందని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకుని రావాలని ఆకాంక్షించారు.గ్రామ సర్పంచ్ పోతరాజు రేణుక--రమేశ్ మాట్లాడుతూ "మానవ సేవయే మాధవ సేవ" అని అన్నారు. సాటి వారికి సహాయం చేయడం, సేవ చేయడం ప్రతి మనిషి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన క్రీడా దుస్తులు, షూలను అందించిన దాతల సేవాభావాన్ని అభినందించారు. అనంతరం రాజా నిఖిల్--శ్వేత దంపతులను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగారపు అఖిల కృష్ణ, వార్డు సభ్యులు నరేశ్, ప్రవీణ్, మల్లేశం, నర్సింలు, మంగ రాజు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ తహసీల్దార్‌గా నాగార్జునకు ప్రశంస పత్రం



**రాయికల్, ఆగస్టు 15 (ప్రజావాణి):** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపిన రాయికల్ తహసీల్దార్ ఎస్. నాగార్జునకు జిల్లా ఉత్తమ తహసీల్దార్‌గా అవార్డు లభించింది.రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్,ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ చేతుల మీదుగా ఈ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. 2026 సంవత్సరంలో సివిల్ సొసైటీకి అందించిన మెరిటోరియస్ సేవలు,రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు ప్రజా సమస్యలపై తక్షణమే స్పందిస్తూ, పారదర్శకతతో విధులు నిర్వహించినందుకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రధానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపిక కావడం పట్ల రాయికల్ పట్టణ,మండల ప్రజలు,నాయకులు, ప్రజాప్రతినిధులు,వివిధ కుల సంఘాల నాయకులు, పాత్రికేయులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# చింతలపాలెం తహసీల్దార్ రామకృష్ణారెడ్డికి 'ఉత్తమ తహసీల్దార్' పురస్కారం



**చింతలపాలెం, ఆగస్టు 15 (ప్రజావాణి )** చింతలపాలెం మండల తహసీల్దార్ బుసిరెడ్డి రామకృష్ణారెడ్డి జిల్లా స్థాయి ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపికయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సూర్యాపేట జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చేతుల మీదుగా రామకృష్ణారెడ్డి ప్రశంసాపత్రాన్ని స్వీకరించారు. ఈయన చింతలపాలెం మండలంలో రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న సమయంలో ఇక్కడ పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈయన రెవెన్యూ విధుల నిర్వహణలో ప్రతిభ కనబరచడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు పరిపాలనా వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించినందుకు గాను ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు అధికారులు వెల్లడించారు.పదేళ్లలో తొలిసారి..చింతలపాలెం మండలం ఏర్పడిన తర్వాత, గత పదేళ్ల కాలంలో ఇక్కడి తహసీల్దార్‌కు ఈ స్థాయి గుర్తింపు లభించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ అరుదైన గౌరవం దక్కడంపై స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల కీర్తిని పెంచిన తహసీల్దార్ రామకృష్ణారెడ్డికి పలువురు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.

# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

● పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు కె కేశవ రావు జిల్లా కలెక్టర్ మను చౌదరి







**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 15 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )**కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా 80వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జాతీయ జెండాను ఎగురవేసి, పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన ప్రభుత్వ సలహాదారు డా. కె. కేశవరావు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ లో 80వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడాక్టర్. కె. కేశవరావు పాల్గొని జాతీయ జెండా ను ఎగురవేసి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ యం. మను చౌదరి, ఉప్పల్ డిసిపి సురేష్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు వారి జీవితాలను పణంగా పెట్టారని, వారి కుటుంబాలకు కృతజ్ఞతలతో జోహార్లు అర్పించారు. ఆ త్యాగఫలంతో స్వాతంత్ర్యం సిద్ధించుకున్నామన్నారు, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వము చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును ఆయన వివరించారు.తెలంగాణ రాష్ట్రం రాష్ట్రభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించే దిశలో కృషి చేస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రజా పాలనను రూపకల్పన చేసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించి, పేదలను ఆర్థికంగా అభివృద్ధి పర్చుటకు నిరంతరం శ్రమిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా గృహజ్యోతి, రేషన్ కార్డుల పంపిణీ తో పాటు లబ్దిదారులకు సన్న బియ్యం అందిస్తుందని, అలాగే విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, బస్తీ దవఖానాలు ఏర్పాటు చేసి నిరంతరం వైద్య సేవలను అందిస్తుంది. అలాగే రాష్ట్రంలోని వసతి గృహాలలో అన్ని మౌళిక వసతుల కల్పనతో పాటు బుక్స్, యూనిఫామ్స్ అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును సందేశం ద్వారా ఈ వేడుకలలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులు జానాభాయ్, రాజారెడ్డిలను ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశరరావు, జిల్లా కలెక్టర్ మను చౌదరి, డిసిపి, అదనపు కలెక్టర్లు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు విద్యాశాఖ ఆధ్వర్యంలో కీసర ఎంజిపిటిబిసి, శామీర్ పేట్ జెడ్ పిహెచ్ఎస్, ఉప్పల్ టిజిఎంఆర్, మేడిపల్లి జెడ్ పిహెచ్ఎస్, గిరిజన హాస్టల్, కుత్బుల్లాపూర్ ఎస్సీ వెల్ఫేర్ వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకర్షించాయి. ఉత్తమ నృత్యప్రదర్శనలు ఇచ్చినందున వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మెమెంటోలను అందించి, చిన్నారుల ను అభినందించారు. ప్రశంసా పత్రాల పంపిణీ ఈ సందర్భంగా జిల్లాలోని ఉద్యోగ ధర్మంలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులకు ఉద్యోగులకు డిసిపి సురేష్ కుమార్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి లతో కలసి జిల్లా కలెక్టర్ మన చౌదరి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మాలతి, , డిఇఓ రేణుక, కలెక్టరేట్ పరిపాలన అధికారి సీతారాం, ఇంచార్జ్ డిఆర్డిఓ పిడి కాంతమ్మ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు. లెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా 80వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జాతీయ జెండాను ఎగురవేసి, పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన ప్రభుత్వ సలహాదారు డా. కె. కేశవరావు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ లో 80వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్. కె. కేశవరావు పాల్గొని జాతీయ జెండా ను ఎగురవేసి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ యం. మను చౌదరి, ఉప్పల్ డిసిపి సురేష్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు వారి జీవితాలను పణంగా పెట్టారని, వారి కుటుంబాలకు కృతజ్ఞతలతో జోహార్లు అర్పించారు.ఆ త్యాగఫలంతో స్వాతంత్ర్యం సిద్ధించుకున్నామన్నారు, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వము చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును ఆయన వివరించారు.తెలంగాణ రాష్ట్రం రాష్ట్రభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించే దిశలో కృషి చేస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రజా పాలనను రూపకల్పన చేసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించి, పేదలను ఆర్థికంగా అభివృద్ధి పర్చుటకు నిరంతరం శ్రమిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా గృహజ్యోతి, రేషన్ కార్డుల పంపిణీ తో పాటు లబ్దిదారులకు సన్న బియ్యం అందిస్తుందని, అలాగే విద్యా,వైద్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, బస్తీ దవఖానాలు ఏర్పాటు చేసి నిరంతరం వైద్య సేవలను అందిస్తుంది. అలాగే రాష్ట్రంలోని వసతి గృహాలలో అన్ని మౌళిక వసతుల కల్పనతో పాటు బుక్స్, యూనిఫామ్స్ అందిస్తుందన్నారుఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును సందేశం ద్వారా వివరించారు. ఈ వేడుకలలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులు జానాభాయ్, రాజారెడ్డిలను ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశరరావు, జిల్లా కలెక్టర్ మను చౌదరి, డిసిపి, అదనపు కలెక్టర్లు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు విద్యాశాఖ ఆధ్వర్యంలో కీసర ఎంజిపిటిబిసి, శామీర్ పేట్ జెడ్ పిహెచ్ఎస్, ఉప్పల్ టిజిఎంఆర్, మేడిపల్లి జెడ్ పిహెచ్ఎస్, గిరిజన హాస్టల్, కుత్బుల్లాపూర్ ఎస్సీ వెల్ఫేర్ వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకర్షించాయి. ఉత్తమ నృత్యప్రదర్శనలు ఇచ్చినందున వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మెమెంటోలను అందించి, చిన్నారులను అభినందించారు. ప్రశంసా పత్రాల పంపిణీ ఈ సందర్భంగా జిల్లాలోని ఉద్యోగ ధర్మంలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులకు ఉద్యోగులకు డిసిపి సురేష్ కుమార్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి లతో కలసి జిల్లా కలెక్టర్ మన చౌదరి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మాలతి, , డిఇఓ రేణుక, కలెక్టరేట్ పరిపాలన అధికారి సీతారాం, ఇంచార్జ్ డిఆర్డిఓ పిడి కాంతమ్మ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# నస్రుల్లాబాద్ మండలంలో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

■ గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసిన తాసిల్దార్.
■ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తాసిల్దార్ సువర్ణ.
■ ప్రభుత్వ కార్యాలయల వద్ద జాతీయ పథకావిష్కరణ.





**నస్రుల్లాబాద్ ఆగస్టు 15 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండలంలోని అన్ని కార్యాలయాల్లో 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలం కేంద్రంలో ఎమ్మార్వో ఎంపీడీవో. మువ్వ వెన్నెల జెండా ఎగురవేసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. త్రివర్ణ పథకానికి గౌరవ వందనం సమర్పించారు అనంతరం ఎమ్మార్వో సువర్ణ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాలు. అభంగ పోరాటాల ఫలితమే మనకి లభించిన ఈ స్వచ్ఛ స్వాతంత్రానికి కొనియాడారు 80 వ స్వాతంత్రం దినోత్సవం జరుపుకుంటున్న. స్వాతంత్రం సాధించి ఎనిమిది దశాబ్దాలు పూర్తవుతున్న సందర్భంగా దేశ ప్రగతిని 20 47 నాటికి వికాస్ విత్ భారత్ నిర్మాణానికి కొత్త సంకల్పం తీసుకోవలసిన సమయం ఇది. ఏదాది యువశక్తిని దేశ అభివృద్ధికి ప్రధానంగా బలంగా మలచుకోవాలని సందేశం ప్రధానిత్య సత్కరించుకుంది. భారత స్వాతంత్రం అనేక దశాబ్దాల పోరాటం త్యాగాలు, ఉద్యమాలు, ప్రాణార్పణాలు, ఫలితం మాత్మ గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, ఝాన్సీ రాణి, లక్ష్మీబాయి తదితర మహనీయుల త్యాగాలు స్వాతంత్ర పోరాట చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయి. 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలనకు ముగింపు పలికిన భారత్ స్వాతంత్ర దేశముగా నూతన ఆయుధాన్ని ప్రారంభించింది. స్వాతంత్రం వచ్చిన సమయంలో పేదరికం నిర్మూలలతో పాటు మహిళలకు సమాన అవకాశాలు రైతులకు గౌరవం యువతకు ఉపాధి అవకాశాలు అందరికీ సమగ్ర అభివృద్ధి అందే భారతదేశానికి నిరూపించారు. ఇది ప్రభుత్వాలకి పరిమితమైన బాధ్యత కాకుండా. ప్రతి పౌరుడికి సమైక్యంగా బాధ్యత 80 వ స్వాతంత్రం దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల త్యాగాల దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు తమ వంతు పాత్ర పోషించాలి. యువశక్తిని దేశ శక్తిగా మలచి 20 47 నాటికి వికసిత్ భారత్ నిర్మాణానికి కృషి చెయ్యాలి ఎమ్మార్వో సువర్ణ 80 వ స్వతంత్ర దినోత్సవ ప్రజా ప్రతినిధులకు అధికారులకు పత్రిక విలేకరులకు, నాయకులకు, గ్రామ పెద్దలకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలలో ఎమ్మార్వో సువర్ణ, ఎంపీడీవో రాజేశ్వర్ గౌడ్, ఎండిఓ చందర్, మెడికల్ ఆఫీసర్ సౌజన్య, ఎంపీ ఓ సుబ్రహ్మణ్యం, ఆర్ ఐ స్వామి, పోలీస్ సిబ్బందులు, అన్ని కార్యాలయాల సిబ్బందులు ప్రజా ప్రతినిధులు అధికారులు, నాయకులు గ్రామ పెద్దలు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే సహించేది లేదు: తోటకూర వజ్రేష్ యాదవ్





**మేడ్చల్ ఆగస్టు 15 (ప్రజా వాణి):-** తనపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు చేస్తున్న భూకబ్జా ఆరోపణలను మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. శనివారం శామీర్‌పేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. తనపై చేస్తున్న ఆరోపణలను నిరూపించేందుకు ఆధారాలను ప్రజల ముందుంచాలని సవాల్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును ప్రస్తావించే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.2005 తర్వాత ఆస్తుల వివరాలు చూపిస్తా 2005 తర్వాత తాను, తన కుటుంబ సభ్యులు కొనుగోలు చేసిన ఆస్తుల వివరాలన్నింటినీ బహిరంగంగా చూపించేందుకు సిద్ధంగా ఉన్నానని వజ్రేష్ యాదవ్ తెలిపారు. వాటిలో ఎక్కడైనా అక్రమంగా కబ్జా చేసిన భూమి ఉన్నట్లు నిరూపిస్తే, బాండ్ పేపర్‌పై రాసిచ్చి ఆ భూమిని పేదలకు ఇచ్చేస్తానని ప్రకటించారు.అదే ధైర్యం మాజీ మంత్రి మల్లారెడ్డికి ఉందా అని ప్రశ్నించిన ఆయన, తనపై ఆరోపణలు చేసే ముందు ఆధారాలతో ప్రజల ముందుకు రావాలని డిమాండ్ చేశారు.ప్రజల భూములు, హక్కుల విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ప్రజల పక్షాన నిలుస్తుందని వజ్రేష్ యాదవ్ స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను తిప్పికొడతామని ఆయన అన్నారు.

# కలెక్టర్ క్యాంప్ ఆఫీస్, జడ్పీ లలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు....!

● జాతీయ జెండా ను అవిష్కరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, మహనీయుల ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శనివారం జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అంతకుముందు జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, నేటి స్వేచ్ఛ వెనుక ఎన్నో త్యాగాలు



ఉన్నాయన్నారు. ప్రజలు బాధ్యతతో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ఉద్యోగులు నిబద్ధతతో సేవ చేయాలని, దేశ ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు కలలు కన్న సమసమాజ స్థాపన, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులతో పాటు బాధ్యతలను కూడా కల్పించిందని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేయాలని అధికారులకు సూచించారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను



సమర్థవంతంగా ప్రజలకు చేరేలా అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో దీక్షారైనా, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకటరెడ్డి, ఈఈ మహేష్ బాబు, కలెక్టర్ క్యాంప్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బొక్కల వాగు ప్రమాదంలో బాలికను కాపాడిన యువకులకు ఘన సన్మానం



**మంథని నియోజక వర్గ ప్రతినిధి, ఆగస్టు 15, ప్రజావాణి:** మంథని మండలం బోయిన్‌పేట్ బొక్కల వాగులో ఇటీవల జరిగిన ప్రమాదంలో బాలికను తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ధైర్యసాహసాలతో కాపాడిన అంకం రాజశేఖర్, ఆకుల అరవింద్‌లను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఐఏఎస్, తెలంగాణ ప్రభుత్వ విప్ విజయరామరావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారికి ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఆపద సమయంలో ప్రాణాలకు తెగించి బాలికను రక్షించిన యువకుల ధైర్యసాహసాలను అధికారులు, ప్రజాప్రతినిధులు కొనియాడారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్క ఉన్నతాధికారికి బోయిన్‌పేట్ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బోయిన్‌పేట్ 6వ వార్డు ఇండిపెండెంట్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి మాట్లాడుతూ, ప్రమాద సమయంలో మానవత్వంతో స్పందించి బాలిక ప్రాణాలను కాపాడిన యువకులను ప్రభుత్వం గుర్తించి సత్కరించడం అభినందనీయమన్నారు.

# మేడ్చల్ డిపో సిబ్బంది నిజాయితీకి ఘన సత్కారం

● రూ.2 లక్షల నగదు, ల్యాప్‌టాప్‌ను ప్రయాణికుడికి తిరిగి అప్పగించిన కండక్టర్ గోవింద్

**మేడ్చల్ ఆగస్టు 15 (ప్రజా వాణి):-** మేడ్చల్ డిపో సిబ్బంది నిజాయితీకి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అరుదైన గౌరవం లభించింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మేడ్చల్ డిపో కండక్టర్ శ్రీ సీహెచ్. గోవింద్‌కు ప్రశంస పత్రం అందజేశారు. కొద్ది రోజుల క్రితం మేడ్చల్ డిపో బస్సులో ప్రయాణించిన ప్రశాంత్ అనే ప్రయాణికుడు అనుకోకుండా రూ.2 లక్షల నగదు, ల్యాప్‌టాప్‌ను బస్సులోనే మరిచిపోయారు. వాటిని గుర్తించిన కండక్టర్ గోవింద్



ఎలాంటి స్వార్థానికి తావివ్వకుండా డిపో అధికారులకు అప్పగించారు. అనంతరం ప్రయాణికుడిని డిపోకు పిలిపించి, అతని నగదు మరియు ల్యాప్‌టాప్‌ను సురక్షితంగా తిరిగి అందజేశారు. కండక్టర్ గోవింద్ చూపిన నిజాయితీని గుర్తించిన అధికారులు, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా మేడ్చల్ డిపో మేనేజర్ శ్రీమతి పరిమళ, అసిస్టెంట్ మేనేజర్ శ్రీ రామారావు కండక్టర్ గోవింద్‌ను అభినందించి, ఆయన నిజాయితీని ప్రశంసించారు. ప్రజల ఆస్తిని కాపాడుతూ నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన గోవింద్‌కు లభించిన ఈ గౌరవం మేడ్చల్ డిపో సిబ్బందికి గర్వకారణంగా నిలిచింది. నిజాయితీకి లభించిన గౌరవం... మేడ్చల్ డిపోకు గర్వకారణం!

# బేగంపేటలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 15 :**రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని శనివారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. నూతనంగా చేపట్టిన శ్రీపాదరావు స్మారక బస్ షెల్టర్ ఆవరణలో జరిగిన 80వ స్వాతంత్ర్య వేడుకల్లో దాసరి శివ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. దాసరి శివ మాట్లాడుతూ.... గ్రామంలో మంత్రి శ్రీధర్ బాబు,శ్రీను బాబుల సౌజన్యంతో రేణుక ఎల్లమ్మ దేవి ఆలయం వరకు సిసి రోడ్డు నిర్మాణం, నూతన ఐకెపి ఏర్పాటు, సిమెంటు కరెంటు స్తంభాలు,బోరు చేతి పంపుల ఏర్పాటుతో పాటుగా అనేక అభివృద్ధి కార్యక్రమా లు చేసినట్లు దాసరి శివ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కలవల శంకర్, మాజీ సర్పంచ్ లక్కర్తి మల్లయ్య,వార్డు సభ్యులు మాతంగి సంజీవరాణి కుమార్,నేదురు సురేష్, అంకతి కుమార్,సీనియర్ నాయకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నల్లగండ్ల డివిజన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి,ఆగస్ట్15(మన సమగ్ర ప్రజావాణి):-**నల్లగండ్ల డివిజన్ పరిధిలోని కేశవ్‌నగర్, గోపనపల్లి,గోపనపల్లి తండా,ఎన్టీఆర్ నగర్,నల్లగండ్ల గ్రామాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పల్లపు సురేందర్ మాట్లాడుతూ,దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ



కార్యక్రమాల్లో రాజు నాయక్,హనుమంత్,బాలరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు,కార్యకర్తలు,



విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలి: కచ్చకాయల ఎల్లయ్య



**కొనరావుపేట:- ప్రజావాణి ఆగస్టు 15** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కోనరావుపేట మండల కేంద్రంలోని నిజామాబాద్ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కచ్చకాయల ఎల్లయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని,వారు చూపిన దేశభక్తి, సేవా స్ఫూర్తిని నేటి తరాలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.రైతుల సంక్షేమం,వ్యవసాయ రంగ అభివృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే మార్కెట్ కమిటీ ప్రధాన లక్ష్యాలని కచ్చకాయల ఎల్లయ్య అన్నారు. మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించి, వాటి పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా భాగస్వామి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, అధికారులు, సిబ్బంది, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తితో పరిమళించిన సెయింట్ ఆన్స్ హైస్కూల్

● స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థుల అద్భుత ప్రదర్శనలు

**మేడ్చల్, ఆగస్టు 15(ప్రజా వాణి):-** దేశభక్తి, జాతీయ భావం ఉట్టిపడేలా మేడ్చల్ పరిధిలోని సెయింట్ ఆన్స్ హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లూర్దు రత్న అధ్యక్షతన జరిగిన వేడుకల్లో అడ్వకేట్ జంగా శ్రీకాంత్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ పతాకం ఆవిష్కరణ అనంతరం విద్యార్థుల జాతీయ గీతాలాపనతో పాఠశాల ఆవరణం దేశభక్తి భావంతో మార్మోగింది.

**ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలు, నాటికలు, పిరమిడ్ ప్రదర్శనలతో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు పాల్గొని



వారి త్యాగాలను, దేశానికి చేసిన సేవలను వివరిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు.

**బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలి**

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లూర్దు రత్న, ముఖ్యఅతిథి జంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని



అన్నారు. విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందించుకుని భవిష్యత్తులో దేశాభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించే పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. "భారత్ మాతా కీ జై", "జై హింద్" నినాదాలతో పాఠశాల ప్రాంగణం ఉత్సాహభరితంగా మారింది.

# జోగిపేటలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 15 (జోగిపేట ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జోగిపేట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పాల్గొన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో, అలాగే కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు .అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పి. జైపాల్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్లు పి. నారాయణ ముదిరాజ్, డి.బి. నాగభూషణం, మాజీ ఎంపీపీలు అర్జుణయ్య, రామగౌడ్, బాలయ్య, కౌన్సిలర్లు పట్లూరి శివశేఖర్, నాగరత్నం గౌడ్ పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, మాచర్ల విజయ్ కుమార్, ఎ. శంకరయ్య, పత్తి వీరేశం, మాణిక్ రెడ్డి, బిర్ల శంకర్, ఉసా నాగరాజు, ఆకుల శంకర్, ఎర్ర సాయిలు, ఖాజా పాషా, రఫీక్, మహేష్ యాదవ్, నాయికోటి అశోక్, కరుణాకర్, పరిపూర్ణం తదితరులు, భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# డబిల్ పూర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

● విద్యార్థులకు మాజీ సర్పంచ్ మల్లారెడ్డి ఆర్థిక ప్రోత్సాహం





**మేడ్చల్ ఆగస్టు 15( పీపుల్స్ డైరీ):-** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని డబిల్‌పూర్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ వీర్లపల్లి మల్లారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి వీర్లపల్లి రాజా మల్లారెడ్డి మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని అన్నారు. ప్రపంచంలోని అనేక దేశాల్లో భారతీయులు వివిధ రంగాల్లో ఉద్యోగాలు చేస్తూ దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని దేశానికి తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన 10 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.7 వేల చొప్పున చెక్కులను అందజేశారు. అలాగే మొత్తం తరగతి ఒక్కో విద్యార్థికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మొత్తాన్ని ఉన్నత విద్యకు అవసరమైన ఖర్చుల కోసం వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులకు భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలని మల్లారెడ్డి కోరారు. కార్యక్రమంలో తలారి అశోక్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నవాబ్‌పేటలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గంకడం మండలం నవాబ్‌పేట గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గ్రామస్థులు ఘనంగా, సంతోషంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్యం ట్రెడిషనల్ ఆశ్రమం వ్యవస్థాపకులు డా. సత్యం స్వామీజీ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం ట్రెడిషనల్ ఆశ్రమం తరపున ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ప్రతి తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1,116 చొప్పున నగదు బహుమతులు అందించారు. అలాగే అంగన్‌వాడీ పాఠశాలకు ఒక టేబుల్, నాలుగు కుర్చీలు అందజేశారు. గతంలో కూడా ఆశ్రమం తరపున ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు డా. సత్యం స్వామీజీ గారిని శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ఇదే తరహాలో నగదు బహుమతులు అందిస్తామని డా. సత్యం స్వామీజీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, వార్డు మెంబర్లు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, యువజన సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ క్లాస్ పూర్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మంతని డివిజన్ అధ్యక్షులు
- మంథని సత్యం.



మన ప్రజావాణి. మంథని ప్రతినిధి. మంథని మండలం ఎగ్లా స్ పూర్ గ్రామంలో ఈరోజు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎస్సీ కాలనీలో చాలా ఘనంగా జరుపుకున్నామని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మంతని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం అన్నారు శ్రీధర్ బాబు ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ యువకులు దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# ఎల్కల్ ప్రాథమిక పాఠశాలకు స్మార్ట్ టీవీ, సౌండ్‌బార్ అందజేత



రాయపోల్ ఆగష్టు 15. (ప్రజావాణి) సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోనిఎల్కల్ గ్రామంలోయువ నాయకుడు నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్కల్ వాలీబాల్ యువ సభ్యులు కలిసి ఎల్కల్ ప్రాథమిక పాఠశాలకు స్మార్ట్ టీవీ, సౌండ్‌బార్‌ను అందజేశారు. విద్యార్థుల అభ్యాసానికి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడేలా ఈ సౌకర్యాన్ని అందించడం జరిగింది. పాఠశాల విద్యార్థుల కోసం స్మార్ట్ టీవీ, సౌండ్‌బార్ అందించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు యువతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేష్ గౌడ్, రతన్, మనోజ్ గౌడ్, నాగరాజు వడ్లకొండ, బద్రీనాథ్ చారి, నవీన్ జాల, మంగలి గణేష్, దానబోయిన స్వామి, జాల శ్రీకాంత్, మీ సేవ రాజు, పిట్ల నరేష్, శ్రీను ధోనపల్లి, సాయి మార్కంటి, వడ్లకొండ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఉమ్మడి జిల్లా కేంద్రములో తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ ఖమ్మం బ్రాంచి కార్యాలయంలో ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఆధ్వర్యములో ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

- తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సమైక్యత ప్రజాస్వామ్య విలువలు స్వేచ్ఛా స్వాతంత్ర్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఫసుద్దీన్,జిల్లా కోశాధికారి ప్రణీత్,రావెళ్ల రవి కుమార్,రామకృష్ణ,లోకేష్, కె కిరణ్ కుమార్,భూక్యా ప్రసాద్,ఐ చక్రవర్తి,ప్రెస్ క్లబ్ ఇంచార్జ్ శ్రీదేవి,గంధం బాబూరావు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





కోదాడ ఆగష్టు 15,ప్రజావాణి : జోనల్ ఇంచార్జ్ స్నేహలత ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేసి స్నేహలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిబద్ధతో పాటుపడుతూ దేశాభివృద్ధిలో భాగం కావాలని కోరుకున్నారు. స్వాతంత్రం కోసం ఎందరో అమరవీరులు తమ ప్రాణాలను పణంగా పెట్టి మనకు స్వాతంత్రాన్ని అందించారు అన్నారు. వారందరి స్ఫూర్తితో అందరూ దేశం కోసం పాటుపడాలని విద్యార్థులకు సూచనలను తెలియజేశారు . దేశమంటే మట్టి కాదు దేశం అంటే మనుషులు అని, అందరూ సహాయం చేసే గుణాన్ని కలిగి ఉండాలని కోరుకున్నారు. ప్రిన్సిపల్ పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులే నేటి సమాజానికి స్ఫూర్తిదాయకులని కొనియాడారు. చిన్నతనం నుండే విద్యార్థులకు దేశభక్తి అలవాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల, తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రంలో మిన్నంటిన 'ఎనభై' వసంతాల స్వాతంత్ర్య సంబరాలు.!

- ఘనంగా జాతీయ పతాకావిష్కరణలు.
- అధికారుల ఆధ్వర్యంలో మువ్వన్నెల పండుగ.
- పట్టణ వికాసానికి పునరంకితం కావాలి: చైర్మన్లు, అధికారులు.





కేసముద్రం, ఆగస్టు 15, ప్రజావాణి.భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం కేసముద్రం పట్టణంలో అత్యంత వైభవంగా, దేశభక్తి ఉట్టిపడేలా నిర్వహించారు. పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు మువ్వన్నెల జెండాలతో, విద్యుత్ దీపాల అలంకరణలతో పండగవాతావరణాన్ని తలపించాయి. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించి, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేశారు.

రైతాంగ సంక్షేమమే ధ్యేయం: మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి.

వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి జాతీయ జెండానుఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశానికి వెన్నెముక అయిన రైతు సంక్షేమం కోసమే స్వాతంత్ర్య భారత ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని అన్నారు. కేసముద్రం మార్కెట్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది, రైతులకు మెరుగైన సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు.

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం: చైర్మన్ బానోత్ సునీత.

మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బానోత్ సునీత పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఫలాలు సమాజంలో ప్రతి ఒక్కరికీ అందాలని ఆకాంక్షించారు. ప్రజల సహకారంతో కేసముద్రం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు వార్డు కౌన్సిలర్లు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

గ్రామీణ వికాసంతోనే దేశాభివృద్ధి: డిఆర్డిఓ మధుసూదన్ రావు.

మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో డిఆర్డిఓ మధుసూదన్ రావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గ్రామీణ ప్రాంతాల ఆర్థిక, సామాజిక వికాసం ద్వారానే దేశం మరింత బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేర్చడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు.

పారదర్శక సేవలే అమరవీరులకు ఇచ్చే నివాళి: తహసిల్దార్ జి. వివేక్.

తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జి. వివేక్ జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు జవాబుదారీగా, పారదర్శకంగా రెవెన్యూ సేవలు అందించడమే మనం దేశానికి ఇచ్చే గొప్ప గౌరవమని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నారని, శాంతియుత సమాజ స్థాపనే ధ్యేయమని పోలీస్ స్టేషన్‌లో జెండా ఆవిష్కరించిన క్రాంతి కిరణ్ పేర్కొన్నారు. ఈ సంబరాల్లో తోట హరీష్, స్థానిక రెవిన్యూ సిబ్బంది, పోలీస్ బలగాలు, పంచాయతీరాజ్ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల ప్రతినిధులు మరియు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# మహనీయుల విగ్రహాలకు గౌరవం ఎక్కడ?

- గుండ్లపోచంపల్లి 299 డివిజన్‌లో నాయకులు, అధికారుల తీరుపై స్థానికుల ఆవేదన



మేడ్చల్ ఆగస్టు 15 (ప్రజా వాణి)- మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడంలో పోటీ పడే నాయకులు, వాటి నిర్వహణ విషయంలో మాత్రం అదే శ్రద్ధ చూపడం లేదనే విమర్శలు గుండ్లపోచంపల్లి 299 డివిజన్‌లో వినిపిస్తున్నాయి. వార్డు కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహాల పరిస్థితిపై స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహనీయుల సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా విగ్రహాలు ఏర్పాటు చేసినప్పటికీ, అనంతరం వాటి సంరక్షణను పట్టించుకోకపోవడం బాధాకరమని గ్రామస్తులు అంటున్నారు. విగ్రహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, క్రమం తప్పకుండా పర్యవేక్షించడం వంటి కనీస చర్యలు కూడా కనిపించడం లేదని వారు ఆరోపిస్తున్నారు.

ఇదిలా ఉండగా, వార్డు కార్యాలయం ఎదుట ఉన్న జాతీయ జెండాను సైతం ఎగురవేయకపోవడం స్థానికుల ఆగ్రహానికి కారణమైంది. దేశభక్తి గురించి ప్రసంగాలు చేసే నాయకులు, అధికారులు జాతీయ పతాకం విషయంలో మాత్రం నిర్లక్ష్యం చూపడం సరికాదని ప్రజలు అంటున్నారు. మహనీయుల విగ్రహాలు కేవలం అలంకరణ కోసం కాకుండా వారి ఆశయాలను, త్యాగాలను భవిష్యత్ తరాలకు గుర్తు చేసే చిహ్నాలని స్థానికులు పేర్కొంటున్నారు. వాటికి గౌరవం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేస్తున్నారు. "మహనీయులకు గౌరవం మాటల్లో కాదు... చేతల్లో చూపించాలి" అంటూ స్థానికులు అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి విగ్రహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు జాతీయ పతాకానికి తగిన గౌరవం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

# దాదాయపల్లి గ్రామంలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేసిన సర్పంచ్

- స్త్రీ విద్యా వ్యాప్తికి కృషి చేస్తా............
- గ్రామ సర్పంచ్ దేశ్పాండే నరసింహారావు



టేక్మాల్ ఆగస్టు 15 (మన ప్రజావాణి) స్త్రీ విద్యా వ్యాప్తి కోసం కృషి చేస్తామని దాదాయపల్లి సర్పంచ్ దేశ్పాండే నర్సింగ్ రావు అన్నారు. శనివారం మండల పరిధిలోని దాదాయపల్లి గ్రామంలో 80 వ, స్వతంత్ర దినోత్సవం సందర్భంగా అల్లాదుర్గం సీఐ రేణుక ఆధ్వర్యంలో 29 సైకిల్ పంపిణీ ఐదు ఎలక్ట్రిక్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామం నుండి సుమారు 3 నుండి 14 కిలోమీటర్ల దూరం వెళ్లి విద్యార్థినిలు చదువును అభ్యసించాల్సిన పరిస్థితి ఉంది అని గుర్తు చేశారు. ఆడపిల్లలు అంత దూరం వెళ్లడం ఇబ్బందిగా ఉందని పిల్లల తల్లిదండ్రులు తన దృష్టికి తీసుకువచ్చారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినిలు ఎంతమంది ఉన్నారో గుర్తించి తనకు లిస్ట్ ఇవ్వాలని గ్రామస్తులు ఆదేశించడంతో, 29 మంది విద్యార్థులు చదువుతున్నారని, ఆడపిల్లలు ఉన్నట్లు గుర్తించి వారికి సైకిల్లను పంపిణీ చేస్తాం అని మాట ఇచ్చామన్నారు. ఈ మాట ప్రకారమే ఇంటర్ ఆపై చదువులు చదువుతున్న వారికి ఎలక్ట్రిక్ క్ సైకిలను పంపిణీ చేయడానికి ముందుకు వచ్చానని గుర్తు చేశారు. ఈ సైకిల్ అనుభద్రపరచుకొని తమ చదువు కోసం ఉపయోగించుకోవాలని విద్యార్థులను కోరారు. బాగా చదివి జీవితంలో పైకి రావాలని వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మీరు పొందిన ఈ సహాయాన్ని జీవితంలో ఉన్నత స్థితిలోకి చేరుకొని మీరు కూడా కొంతమందిని దత్తత తీసుకొని, వారి విద్యా వ్యాప్తి కోసం కృషి చేయాల్సిందేనని ఆయన వారిని కోరారు. అనంతరం సిఐ రేణుక మాట్లాడుతూ... స్త్రీలను ఆట వస్తువులుగా చూసే నేటి సమాజంలో పోలో నిస్వార్థ సేవతో గ్రామ ప్రజలను సహోదయంతో ఆదుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. మహిళల పట్ల ఆయనకున్న సముచిత గౌరవాన్ని సౌరుదయానికి నిజంగా గర్వపడాలన్నారు. ఆడపిల్లల చదువు ప్రాముఖ్యతను గుర్తించి ఆయన ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు. పాలనా రంగంలో యువకులు, విద్యావంతులు వస్తే గ్రామాలు ఏ విధంగా అభివృద్ధి చెందుతాయో దాదాయపల్లి గ్రామాన్ని చూసి మార్పు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో స్థిరపడి పదిమందికి ఉపయోగపడేలా సేవలు చేయాల్సిన అవసరం గుర్తుంచుకోవాలని ఆమె వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో... టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్. శంకరంపేట ఎస్సై. ప్రవీణ్ రెడ్డి, దాదాయపల్లి గ్రామ పాలక వర్గం వార్డు మెంబర్లు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు.. ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్...

- రాష్ట్రవ్యాప్తంగా 1.05 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.
- క్యూఆర్ కోడ్‌తో కార్డులకు పటిష్ట భద్రత.
- ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.



ఆగస్టు 15 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధి దారుల గౌరవానికి ప్రతీకగా నిలుస్తాయి. శని వారం రోజు జిల్లా సమీ కృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ లతో కలసి లబ్ధి దారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బెన్షాలోం , జనగామ మున్సిపల్ చైర్మన్ కడకంచి బాల మణి , డిసిసి అధ్యక్షురాలు అధ్యక్షురాలు ధన్వంతి నాయక్ , యాదగిరిగుట్ట ట్రెస్ట్ బోర్డు డైరెక్టర్ లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 6 కిలోల బియ్యం పొందే సౌకర్యం తో పాటు , క్యూ ఆర్ కోడ్ ద్వారా స్మార్ట్ రేషన్ కార్డు కు భద్రత కల్పించామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1.05 కోట్ల కుటుంబాలకు సుమారు రూ. కోటి 87 లక్షల స్మార్ట్ రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, తద్వారా సుమారు 3.43 కోట్ల మంది ప్రయోజనం పొందనున్నారని చెప్పారు. పుట్టిన పిల్లల నమోదు , కొత్త రేషన్ కార్డులు , పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామని , ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. స్మార్ట్ రేషన్ కార్డుతో సంక్షేమ సేవలు అందించుట , ప్రతి చివరి గడపకు పథకాల ఫలితాలను చేరవేయుట, ఆరు కిలోల బియ్యం సరఫరా , క్యూ ఆర్ కోడ్ ద్వారా రేషన్ పరి మాణాన్ని పరిశీలించడం , ఆరోగ్య పథకాలు , విద్యా ఫీజు రాయితీలు , ఇతర ప్రయోజనాలకు కార్డు ఎంతోగానో ఉపయోగ పడుతుందన్నారు. ఒంటరి మహిళలు , డయాలిసిస్‌తో ఇబ్బందులు పడుతున్న వారు , అర్హులైన ఇతరులు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ పథకాల ఫలాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేర వేయడంలో జనగామ జిల్లా ముందంజలో ఉండేలా కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్‌ను , ప్రభుత్వ విప్ అభినందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం సంతోషకర మన్నారు. ఆధార్ కార్డు తరహాలో స్మార్ట్ రేషన్ కార్డు కూడా రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఉపయోగ పడుతుందని తెలిపారు.

మీ సేవా కేంద్రం ప్రారంభం...

అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీ-సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా , అదనపు కలెక్టర్ బెన్షాలోం లతో కలిసి ముఖ్య అతిథి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. మీ - సేవా కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించి , వారి మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్య క్రమంలో డీసీసీ అధ్యక్షు రాలు లకావత్ ధన్వంతి, యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు సభ్యులు లక్ష్మీ నారాయణ నాయక్ , జనగామ , ఘనపూర్ (స్టేషన్) ఆర్డీఓలు గోపిరామ్ , కిరణ్ ప్రకాష్ , డీసీఎస్ఓ సురేష్ రెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు , రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ఆచరించాలి

- ప్రిన్సిపాల్ బి. శంకర్ నాయక్.
- తెలంగాణ మోడల్ స్కూల్, మఠంపల్లి లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**హుజూర్నగర్ ఆగస్టు 15 (ప్రజావాణి)** తెలంగాణ మోడల్ స్కూల్, మఠంపల్లి లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ బి. శంకర్ నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభభాయ్ పటేల్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు, కొమురం భీమ్ తదితర స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. వారి చిత్రాలను ఉంచడం, పేర్లను స్మరించడం మాత్రమే కాకుండా వారు పాటించిన సత్యం, అహింస, సమానత్వం, ఐక్యత, దేశభక్తి వంటి విలువలను జీవితంలో ఆచరించడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉంటుందని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవడం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పెద్దలను గౌరవించడం, పాఠశాల ఆస్తులను కాపాడటం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ఇతరులకు సహాయం చేయడం వంటి మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు. భారత రాజ్యాంగాన్ని



గౌరవిస్తూ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ విలువలను పాటించాలని, కులం, మతం, భాష, ప్రాంతం పేరుతో వివక్ష, ద్వేషాలకు తావివ్వకుండా అన్ని మతాలు, సంస్కృతులు, భాషలను గౌరవించాలని పిలుపునిచ్చారు. అలాగే జంతువులు, ప్రకృతి, చెట్లు, నీటి వనరులను సంరక్షించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రతను పాటించాలని విద్యార్థులకు సూచించారు. ఇతరుల విజయాన్ని అభినందించడం,



కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడం, కోపం కంటే సహనాన్ని, ద్వేషం కంటే మానవత్వాన్ని ఎంచుకోవాలని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు. విద్య మనకు జ్ఞానాన్ని ఇవ్వడం తో పాటు మంచి వ్యక్తిత్వాన్ని, క్రమశిక్షణను, మానవత్వాన్ని పెంపొందించాలి. విజయవంతమైన వ్యక్తులుగా మాత్రమే కాకుండా మంచి మనుషులుగా, బాధ్యతాయుతమైన భారతీయులు గా ఎదగాలి" అని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు. చివరగా స్వాతంత్ర్య సమరయోధులు మనకు స్వేచ్ఛను అందించారు. మన బాధ్యత తరువాతి తరానికి మెరుగైన భారతదేశాన్ని అందించడం అని విద్యార్థులకు సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సైదులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నిర్మల విద్యార్థులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం దేశభక్తి నినాదాలతో ఉత్సాహభరితంగా ముగిసింది.

# ఎండపల్లిలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి ఆగస్టు 15 (ప్రజావాణి):**జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో 80వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సింహాచలం జగన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింహాచలం జగన్ మాట్లాడుతూ.. ఎండపల్లి మండల ప్రజలకు, రైతులకు, యువతకు, మహిళలకు, పార్టీ నాయకులు, శ్రేణులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మారం జలంధర్ రెడ్డి, మెరుగు జానీ, గాజుల మల్లేశం, ఉప్పు రాజయ్య, పడిదం వెంకటేష్, చెలుపూరి మల్లేశం, ముక్తి చెందు, భారత రాజు, పడిదం నారాయణ, ఏలేటి కృష్ణారెడ్డిలతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభకు దక్కిన గౌరవం

- రాయికల్ మండలానికి చెందిన ముగ్గురు ఉద్యోగులకు ప్రతిభ పురస్కారం

**జగిత్యాల, ఆగస్టు 15 (ప్రజావాణి):**80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జగిత్యాల కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఇందులో రాయికల్ మండలానికి చెందిన ముగ్గురు ఉత్తమ ఉద్యోగులు ఎంపికయ్యారు. తాట్లవాయి గ్రామానికి చెందిన (అంగన్వాడీ టీచర్) బీఎల్వో చిట్టెమ్మ, జగన్నాథపూర్ గ్రామానికి చెందిన అంగన్వాడీ ఆయా జయసుధ, కట్కాపూర్ బీట్ ఆఫీసర్ రమణారెడ్డి ఉత్తమ సేవలకు గాను ప్రతిభా పురస్కారాలను అందుకున్నారు. రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కలెక్టర్ బి. సత్య



ప్రసాద్ చేతుల మీదుగా వారికి పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి ప్రతిభా పురస్కారం అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ



అవార్డు తమ బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు. ఇకపై కూడా ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు- భూక్య సంతోష్ నాయక్ కు సన్మానం

- గ్రామ అభివృద్ధికి...నావంతు సహాయ సహకారాలు అందిస్తా!...





**వీర్నపల్లి ఆగస్టు 15 ప్రజావాణి:**వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన భూక్య సంతోష్ నాయక్ ను పంద్ర ఆగస్టు 80 వ స్వతంత్ర దినోత్సవం రోజు గ్రామ సర్పంచ్ మాలోత్ సుధాకర్, ఉపసర్పంచ్ భూక్య లత సంతోష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామాశాఖ అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్, బాబాయిచెరువు గ్రామ పెద్దమనిషి భూక్య గజన్ నాయక్, గ్రామ వార్డు సభ్యులు లకావత్ శ్రీను, భూక్య రజిత ప్రకాష్ నాయక్, బానోత్ రాజు, నునవత్ రజిత రవి నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య మదన్ నాయక్ లు శాలువాతో సన్మానం చేశారు, కార్యక్రమంలో మహిళ సంఘం అధ్యక్షురాలు భూక్య అమ్ము, తండా పెద్దలు అజ్మీర గోవింద్, భూక్య ప్రకాష్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్ గోపాల్, పంచాయతీ కార్యదర్శి పాల్గొనడం జరిగింది.

# మండల కేంద్రంలో ఘనంగా 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**చిలుకూరు ఆగస్టు15(ప్రజావాణి):** చిలుకూరు మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలలో గ్రామపంచాయతీలలో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ధ్రువ కుమార్, ప్రెస్ క్లబ్ లో జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షులు మల్లం వెంకటేశ్వర్లు తమ తమ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేస్తూ దేశ సమైక్యత ప్రజాస్వామ్య విలువలను స్వేచ్ఛ స్వతంత్ర పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు కాంపాటి గురవయ్య, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సిద్దెల శ్రీనివాస్, సాక్షి రిపోర్టర్



కొదారు బ్రహ్మం, ఈనాడు రిపోర్టర్ గోవిందా చారి, నమస్తే తెలంగాణ రిపోర్టర్ లక్ష్మణ్, విజన్ ఆంధ్ర రిపోర్టర్ కందుకూరి కృష్ణమూర్తి, వుదయం పత్రిక రిపోర్టర్ కాంపాటి శ్రీను, ప్రజావాణి రిపోర్టర్ షేక్ మీరా, జనం సాక్షి రిపోర్టర్ వంశీకృష్ణ, నేటి సాక్షి రిపోర్టర్ ముక్క వెంకన్న, మీడియా టుడే రిపోర్టర్ వేముల వెంకట్,



మీడియా టుడే జిల్లా స్టాపర్ అమరగాని కృష్ణ, ప్రజా దర్బార్ రిపోర్టర్ వీరబాబు, కుద్ర రామారావు, ప్రజా ప్రతినిధులు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# సువర్ణ పురం గ్రామంలో ఘనంగా 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న

- సువర్ణపురం స్థానిక పాస్టర్ ఊటుకూరి జాన్ సుధాకర్ రావు





**మన ప్రజావాణి మధిర ఆర్ సి ఆగస్టు 15**ముదిగొండ మండలం సువర్ణ పురం గ్రామంలో సెవెంత్ డే అడ్వెంటిస్ట్ చర్చిలో స్వాతంత్ర దినోత్సవం లో ఘనంగా జరిగింది స్థానిక చర్చి పాస్టర్ ఊటుకూరు సుధాకర్ రావు జెండా ఆవిష్కరణ చేశారు దేశానికి ఎంతో మంది త్యాగదనులు తమ త్యాగాలు ఫలితంగా మన దేశానికి స్వాతంత్రం వచ్చింది అనే సుధాకర్ రావు పేర్కొన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో పాస్టర్ అజయ్ కుమార్ బాబురావు శ్యామ్ సన్నీ భగత్ శారమ్మ అచ్చమ్మ సునీత రాణి సునీత గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు

# అమరుల త్యాగాలే దేశానికి పునాది: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న

- చెన్నారావుపేట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వైభవంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**చెన్నారావుపేట ఆగస్టు 15 ప్రజావాణి** దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన మహనీయుల త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛా భారత్ అని బీఆర్ఎస్ చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మువ్వన్నెల పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా బాల్నే వెంకన్న మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ప్రతి ఒక్కరూ గుండెల్లో నింపుకొని, వారి బాటలో పయనించాలని పిలుపునిచ్చారు. దేశ సమగ్రతను, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ సమాజంలో శాంతి, సోదరభావాలను పెంపొందించడంలో యువత ముందుండాలని



సూచించారు. మండల ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ చింతకింది వంశీ, వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్, ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, యూత్ ప్రెసిడెంట్ మనోజ్ కుమార్, మండల కార్యదర్శి సాధు నర్సింగరావు, రఫీ, గఫర్, రాంరెడ్డి, శ్రీనివాస్, సంపత్ రెడ్డి, మల్లారెడ్డి, మల్లయ్య, మురళి నాయక్, సాంబయ్య, సతీష్, రాజు,



రాంబాబు, రవి నాయక్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు బాధ్యతా హితం గా మెలిగి నవసమాజ నిర్మాణం లో పాలు పంచుకోవాలి

- Si శ్రీకాంత్ గౌడ్



**గరిడేపల్లి ఆగస్టు 15 (ప్రజావాణి)** ఈ రోజు గరిడేపల్లి మండల కేంద్రంలో పోలీసుస్టేషన్ లో80వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఎఱ శ్రీకాంత్ గౌడ్ స్వతంత్ర సమరయోధుల చిత్రపటాలకు నివాళులు అర్పించి జాతీయ జెండా ను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పోలీస్ సిబ్బంది, అందరూ శాయశక్తులా కృషి చేయాలని మండలం లోని పౌరులు అందరూ కూడా బాధ్యతా యుతం గా మెలగాలని ప్రతి ఒక్కరూ నవ సమాజ నిర్మాణం లో పాలుపంచుకోవాలి అని ప్రతిజ్ఞ చేశారు

# నల్లబెల్లిలో పండుగ వాతావరణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎస్సై సాయి ప్రసన్నకుమార్

**నల్లబెల్లి, ఆగస్టు 15 ప్రజావాణి:** నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో నిర్వహించారు. మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ ప్రజా సంఘాలు, విద్యాసంస్థల ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. మండల తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను, వారి పోరాట పటిమను స్మరించుకున్నారు. దేశ సమగ్రత, సమగ్ర అభివృద్ధి సాధన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సాయి ప్రసన్నకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య అధ్యక్షురాలు జంగిలి మమత జెండాను ఎగురవేశారు. ఈ వేడుకల్లో ఏపీఎం సుధాకర్, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను దిగ్విజయం చేశారు.





# ఆచార్య లగూడెంలో నూతన మహిళా సమాఖ్య భవన శంకుస్థాపన



**చిలుకూరు ఆగస్టు 15 (ప్రజావాణి):** మండల పరిధిలోని ఆచార్య లగూడెంలో గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి లక్ష్మి బిక్షం చేతుల మీదుగా పది లక్షల రూపాయల శ్రీ శక్తి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. సర్పంచి లక్ష్మీ బిక్షం మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే నలమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో పది లక్షల రూపాయల శ్రీ శక్తి భవన్ తీసుకురావడం జరిగిందని ఇలాగే ఎమ్మెల్యే సహాయ సహకారాలు ఎప్పుడు మన ఊరికి ఉంటాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నెమ్మది వీరబాబు, కార్యదర్శి రాము, వార్డు నెంబర్లు అలవాల భాస్కర్, లక్ష్మారెడ్డి, నాగలక్ష్మి, రత్నకుమారి, ధనలక్ష్మి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైలారిశెట్టి రాంబాబు, మాజీ సర్పంచ్ వనోద వీరారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నర్సిరెడ్డి గ్రామ పెద్దలు మేలారిశెట్టి వెంకయ్య, ముసి శ్రీనివాస్, మైలారిశెట్టి చిన్న ఎల్లమందయ్య, దుస్సా రామ నరసయ్య, సంఘ బంధం అధ్యక్షురాలు నాగమణి, వన సేవక్ అనిత, నాగన్న, సోమయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం ,
ఆగస్టు 16, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# స్మార్ట్ రేషన్ కార్డు పై ప్రధాని ఫోటోలు పెట్టాలి

**శాలిగౌరారం ఆగస్టు 15( మన ప్రజావాణి)** రేషన్ షాపులో,కొత్తగా ఇచ్చే స్మార్ట్ రేషన్ కార్డు పై ప్రధాని ఫోటో పెట్టాలని బిజెపి జిల్లా కౌన్సిల్ నెంబర్ జమ్ము రమేష్ డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం జమ్ము రమేష్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ కొత్తగా ఇచ్చే రేషన్ స్మార్ట్ కార్డులో ప్రధాని ఫోటో పెట్టకపోవడం ఫోటో కాలుకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నారు.కేంద్రం ప్రభుత్వం రేషన్ బియ్యం ఇచ్చేది 5 కిలోలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది ఒక కిలో సొమ్మొకడిది సోకొకడిది అని చందనంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి అయిదు కిలోలు ఇస్తున్న ఫోటో పెట్టకపోవడం చాలా విడ్డూరంగా ఉంది.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది ఒక్క కేజీ మాత్రమే ఆరు కిలోలు ఇస్తున్నట్టుగా రాష్ట్ర ముఖ్యమంత్రి పౌరసరఫరాల శాఖ మంత్రి ఫోటో పెట్టుకోవడం ఇది సరైన పద్ధతి కాదు ఐదు కేజీలు ఉచితముగా ఇస్తున్న ప్రధానమంత్రి ఫోటో వెంటనే రేషన్ స్మార్ట్ కార్డులు ప్రచురించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వమే ఆరు కిలోలు ఇస్తున్నట్టుగా ఫోటోలకు ఫోజులు ఇవ్వడం సరియైన కాదు,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫోటో కాల్ పాటించి రేషన్ స్మార్ట్ కార్డు పై ప్రధానమంత్రి ఫోటోలు వెంటనే ప్రచురించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంకి పర్యవసానం తప్పదని హెచ్చరిస్తూ రాష్ట్రమే 6 కిలోల ఇస్తున్నట్టు ప్రజల్లో తప్పుడు సంకేతం ఇవ్వాలని చూస్తుంది ప్రజలందరికీ కేంద్రం 5 కిలోలు ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఒక కేజీ మాత్రమే ఇస్తుందని ప్రజలందరికీ తెలుసు అయినా రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తున్నట్టు మేకపోతు గంభీర్ వ్యవహరించిన ప్రజలు నమ్మే స్థితిలో లేరు అది గుర్తుంచుకోవాలి,ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో అమల్లో విఫలమైనదని ఈ ప్రభుత్వం ప్రజల్లో ఆదరణ కోల్పోయిందని ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని బిజెపి జిల్లా కౌన్సిల్ నెంబర్ జమ్మూ రమేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు బోడ రాజు, అయితగోని గణేష్,యమ గాని వీరేందర్,రాచకొండ సందీప్, చిప్పలపల్లి అంజయ్య,ఉడుగు రమేష్, రెబ్బ ఉమేష్,రాచమల్ల శ్రీనివాస్,కుక్కడం సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట టిడబ్ల్యూజేఎఫ్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అధ్యక్షుడు సౌడమల్ల యోహన్

**జమ్మికుంటఆగస్టు 15 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అధ్యక్షులు సౌడమల్ల యోహన్ మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారుఅనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలు అమూల్యమైనవని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై





ఉందన్నారుసమాజ హితం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం విలేకరులు ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొంటూ పట్టణ ప్రజలకు విలేకరుల మిత్రులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారుఈ వేడుకల్లో జర్నలిస్టులు యూనియన్ నాయకులు భానుచందర్ దొడ్డే రాజేంద్రప్రసాద్ ఖాజా ఖాన్ దెయ్యాల సుధాకర్ కందుకూరి రాజుఎల్ల స్వామి అంబాల శ్రీరామ్ కొండపాక రాజు కొక్కుల శ్రీ రాములు రచ్చ రవి కృష్ణ వంశీకృష్ణ సంతోష్ నాగపురి రాజులతో పాటు పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# మహాత్మా గాంధీ శాంతి సేన ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు...



**మధిర: మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 15** మధిర అగ్రికల్చర్ కాలేజ్ బైపాస్ రోడ్డు ఉన్న గాంధీ విగ్రహం దగ్గర . మహాత్మా గాంధీ శాంతి సేన కన్వీనర్ అయిన మొగిలి శీను జాతీయ పతాకమును ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ గారి సిద్ధాంతాలను ఆచరణ శాంతి అహింస అని నినాదాలను అనుసరిస్తూ మహాత్మ గాంధీ శాంతి సేన నడుస్తుందని చెప్పారు. అదేవిధంగా మహాత్మా గాంధీ శాంతి సేన గత వారంలో జరిగిన వ్యాసరచన పోటీలో పాల్గొన్న అగ్రికల్చర్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు. బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందున్న రోజుల్లో విద్యార్థులకు క్విజ్ పోటీలు ఇలాంటి స్ఫూర్తిదాయకమైన వ్యాసరచన పోటీలు వారి కావలసినటువంటి విద్య అభ్యున్నతికి. తోడ్పడుతామని ఈ కార్యక్రమాలకు విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం అందరూ సహకరించాలని ఉపన్యాసించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ శాంతి సేన టీమ్ సురేష్ సతీష్ నాగుల్ మీరా వేణు విజయ్ ప్రదీప్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పుసాక గ్రామపంచాయతీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు,..

- సర్పంచ్ వరస. మంగమ్మ

**బూర్గంపాడు (ప్రజావాణి) న్యూస్ ఆగస్టు 16:** బూర్గంపాడు మండలం ఉప్పుసాక గ్రామపంచాయతీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వర్స. మంగమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వర్స. మంగమ్మ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులు, యువత దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, గ్రామస్తులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్



వర్స.మంగమ్మ , ఉప సర్పంచ్ పోదాం సుధాకర్, మాజీ సర్పంచ్ పాయం వెంకటేశ్వర్లు,వార్డు సభ్యులు కొరస వెంకటేశ్వర్లు, అజ్మీర బాబురావు, బొల్లి రామకృష్ణ, మడకం. అరుణ, ధరావత్ జానకి,సోడే.జయంతి, బూర్గంపాడు మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరస లక్ష్మయ్య, కొరస వెంకటేశ్వర్లు, సోడా తిరుపతిరావు, ఎడమ రామారావు, పంచాయతీ సెక్రటరీ సురేష్, స్థానిక గ్రామ పెద్దలు, సపకం. నాగేశ్వరరావు ధరవత రూప్లా నాయక్, ఫుల్ సింగ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు



# కొత్త స్మార్ట్ రేషన్ కార్డులో ప్రధాని మోదీ ఫోటో పెట్టాలి జాకట ప్రేమ్ దాస్



దేశంలోని ప్రతి పేద కుటుంబానికి ఆకలి బాధ లేకుండా ఉచిత బియ్యం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి వ్యక్తికి 5 కిలోల ఉచిత బియ్యాన్ని అందిస్తోందని బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్ తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యానికి రాష్ట్ర ప్రభుత్వం మరో కిలో బియ్యం కలిపి మొత్తం 6 కిలోల బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయాలని నిర్ణయించడం స్వాగతించదగ్గ విషయమన్నారు.అయితే కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యం పథకంలో భాగంగా లబ్ధిదారులకు అందించే రేషన్ కార్డుపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటో లేకుండా ముఖ్యమంత్రి, మంత్రుల ఫోటోలు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.కొత్తగా పంపిణీ చేసే స్మార్ట్ రేషన్ కార్డులపై కేంద్ర ప్రభుత్వ పథకం, ఉచిత బియ్యం అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటోను తప్పనిసరిగా ముద్రించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ప్రధాని మోదీ ఫోటో లేకుండా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదని, దీనిపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని జాకట ప్రేమ్ దాస్ హెచ్చరించారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు...

- పేదలందరికీ నాణ్యమైన 6 కీలోల సన్నబియ్యం.
- తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.

**ఆగస్టు 15 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , గ్రంధాలయ సంస్థల చైర్మన్ అవేజ్ చిస్తి , మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి లతో కలసి రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లడుతూ ప్రజలకు భద్రత తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులు మరింత పారదర్శకంగా , అవకతవ కలకు తావు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు క్యూఆర్ కోడ్ భద్రతతో కూడిన ట్యాంపర్ ప్రూఫ్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 2,51,513 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.



రాష్ట్ర ప్రభుత్వం అభి వృద్ధి , సంక్షేమ రంగాలకు భారీగా నిధులను మంజూరు చేస్తున్నది. ఏప్రిల్-2025 మాసము నుండి అర్హులైన లబ్ధి దారులకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మొత్తం 5034 టన్నులకు గాను కిలోకు రూ.49.11 పైసలు చొప్పున మొత్తం రూ. 24,73,20,420/- ప్రభుత్వం నిధులు వినియోగిస్తుందన్నారు. ఆగస్టు , సెప్టెంబర్ , అక్టోబర్ 2026 మూడు నెలలకు గాను ఒకేసారి రేషన్ పంపిణీ చేయుటకై 15,104 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కేటాయించడం జరిగిందన్నారు. దీనికి గాను మొత్తం రూ. 74,19,61,260/- ప్రభుత్వం నిధులు వినియోగిస్తుందన్నారు. రైతులకు రుణమాఫీ , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరంటు , సబ్సిడీ గ్యాస్ సిలెండర్ , కొత్త రేషన్ కార్డులు , సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగు తుందని తెలిపారు. ఈ సందర్భంగా భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వం పేద ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వడం జరగలేదని , ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ముఖ్య మంత్రి ఒక గొప్ప ఆలోచన చేసి ముఖ్యమంత్రి ఏ బియ్యం అయితే తింటున్నారో అవే బియ్యం ప్రతి పేద కుటుంబాలకు మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడంతో కడుపు నిండా అన్నం తినడం జరుగుతుందని అన్నారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు , మున్సిపల్ వైస్ చైర్మన్ మంజుల , ఆర్డీవోలు కృష్ణా రెడ్డి , శేఖర్ రెడ్డి , జిల్లా పౌర సరఫరాల అధికారి రోజారాణి , సంబంధిత అధికారులు , ప్రజా ప్రతి నిధులు , లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూరు పోలీస్ స్టేషన్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**బీర్కూర్:** బీర్కూర్ మండల కేంద్రంలోని బీర్కూర్ పోలీస్ స్టేషన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్కూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాములు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎస్ఐ రాములు, పోలీస్ సిబ్బంది జాతీయ జెండాకు వందనం చేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల కేంద్రం లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**గరిడేపల్లి ఆగస్టు 15 (ప్రజావాణి)** ఏంధరో త్యాగ ధనుల పోరాట ఫలితమే స్వాతంత్ర దినోత్సవం అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం నాడు భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గణంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా జాతీయ పతకాన్ని ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బెజ్జం రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,దేశ స్వాతంత్ర్య.కోసం ఎందరో త్యాగధనులుపోరాటం చేశారని,వారి వారి త్యాగాల పలమే నేడు స్వాతంత్ర దినోత్సవ వేడుకలని ఆయన అన్నారు.స్వాతంత్ర ఫలాలు అందరికీ అందాలనే భారత రాజ్యాంగాన్ని నిర్మించుకొన్నామని, స్వేచ్ఛ, సమానత్వం ,సౌభ్రాతృత్వం అందరికీ



అందాలని ఆయన అన్నారు.దేశంలో అపారమైన ఖనిజ సంపద ఉందని దానిని వెలికి తీసి, దేశాభివృద్ధికి పాటుపడాలని అంతరాలు లేని సమాజం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి కార్మికుల హక్కులను హరిస్తోందని, ఇది సరైన విధానం కాదని, ప్రజాస్వామ్యబద్ధంగా అందరి హక్కులను గౌరవించాల్సిన బాధ్యత ఉందని కేంద్ర ప్రభుత్వం పై వున్నదని ఆయన అన్నారు.స్వాతంత్రం సిద్ధించి 80 సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా కింది స్థాయి వరకు స్వేచ్ఛ పలాలు, అందరికీ అందటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బెజ్జం రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి యడవల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, ఎతీజాం మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి, నకిరేకంటి రవి, సతీష్,పిట్టా సైదులు, మైసయ్య, శేఖర్, బిక్షం, ఏసు,మీరా,పాషా,కార్మికులు.పెద్ద ఎత్తున పాల్గొనారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- హాఫీజ్ పేట డివిజన్ కాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,ఆగస్ట్15(మన సమగ్ర ప్రజావాణి):-** దేశ వ్యాప్తంగా జరుగుతున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, హాఫీజ్ పేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శేరిలింగంపల్లి శాసనసభ్యులు,పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం,అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పెన్సిల్ కిట్లు మరియు మిఠాయిలను పంపిణీ చేశారు.

# విద్యార్థులకు నగదు ప్రోత్సహాకం అందజేత

**బీర్కూర్:** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని,గ్రానూ బీర్కూర్ పాఠశాలలో 2025--26 విద్యా సంవత్సరంలో డివిజన్ టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు.నా. సుశాంత్‌కు మేకల విఠల్ సార్ ?2,500, చిన్నయ్య స్వామి సార్ ?2,500 బహుమతిగా అందించారు. A. పూజకు మేకల విఠల్ సార్ 2,500, చిన్నయ్య స్వామి సార్ ?2,000 అందించారు.అలాగే లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూర్ ఆధ్వర్యంలో A. సుశాంత్‌కు ?1,000, A. పూజకు ?1,000 నగదు బహుమతులు అందించారు. ద్రోణవల్లి శ్రీలత (NRI) గారు ూా. పూజకు ?6,000, బి. అమృతకు ?4,000 అందించారు. బలాజీ స్వీట్ హోమ్, బీర్కూర్ వారు A. పూజకు ?1,100 నగదు బహుమతిని అందజేశారు.విద్యార్థులను ప్రోత్సహిస్తూ నగదు బహుమతులు అందించిన మేకల విఠల్ సార్, చిన్నయ్య స్వామి సార్, ద్రోణవల్లి శ్రీలత (NRI), లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూర్, బలాజీ స్వీట్ హోమ్ బీర్కూర్ వారికి పీఎం శ్రీ జిల్లా పరిషత్ బీర్కూర్ పాఠశాల తరఫున హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ప్రోత్సాహం విద్యార్థుల్లో మరింత ప్రతిభను పెంపొందించేందుకు దోహదపడుతుందని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలోసర్పంచ్ ధర్మ తేజ, ఎంఈఓ వెంకన్న, బస్వరాజ్ పటేల్, పోగు పాండు, ఇంచార్జ్ హెచ్ఎం శివరాం, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పద్మ మరియు ఉపాధ్యాయ బృదాం పాల్గొన్నారు



# సెయింట్ మేరీస్ విద్యార్థుల అద్భుత దేశభక్తి ప్రదర్శన

- 80వ స్వాతంత్ర్య దినోత్సవం - పసరలో సరికొత్త రికార్డ్.
- ఎస్సై తాజుద్దీన్ చేతుల మీదుగా విద్యార్థులకు అభినందనలు.
- జాతీయ రహదారిపై త్రివర్ణ జాతర.
- ప్రతి అడుగులో దేశభక్తి - ప్రతి ముఖంలో గర్వం.
- పూలవర్షం మధ్య సాగిన త్రివర్ణ ర్యాలీ.
- సారే జహా సే అచ్చా" తో మార్మోగిన పసర.







**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజావాణి):**-ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పసర సెయింట్ మేరీస్ పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 152 మీటర్ల భారీ జాతీయ జెండాతో విద్యార్థులు జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఉదయం నుండే పాఠశాల ప్రాంగణం త్రివర్ణ పతాకాలతో కళకళలాడింది. ప్రధానోపాధ్యాయులు స్టీఫెన్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. "భారత్ మాతా కీ జై" నినాదాలతో మార్మోగిన ర్యాలీని చూసేందుకు ప్రజలు బారులు తీరారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథి పసర ఎస్సై తాజుద్దీన్ విద్యార్థుల క్రమశిక్షణను ప్రశంసించారు. స్వాతంత్ర్య విలువను గుర్తుంచుకుని దేశసేవకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు పిల్లలతో కలిసి ర్యాలీలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. ర్యాలీ అనంతరం దేశభక్తి నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ ప్రదర్శన సోషల్ మీడియాలో "పసర గర్వం" గా వైరల్ అయ్యింది. ఇది ర్యాలీ కాదు, ప్రతి భారతీయుడి గుండెలో దేశభక్తిని మేల్కొలిపిన జాతీయ యజ్ఞం.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి

- యూనిఫాం అంటే కేవలం ఉద్యోగం కాదు.. బాధ్యత, సేవ
- ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా ముందుగా చేరేది పోలీసులే
- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,





**మెదక్ జిల్లా బ్యూరో ప్రజావాణి ఆగస్టు 15**మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాల నుంచి స్ఫూర్తి పొంది దేశ అభివృద్ధి, ప్రగతిలో తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఎలాంటి ఘటన జరిగినా ముందుగా సంఘటనా స్థలానికి చేరుకుని ప్రజలకు రక్షణ, సహాయ సహకారాలు అందించేది పోలీసులేనని అన్నారు. అత్యవసర, క్లిష్ట పరిస్థితుల్లో పోలీసు సిబ్బంది రెస్క్యూ టీమ్‌లా ముందుండి ప్రజలకు అండగా నిలుస్తారని తెలిపారు. పోలీసులపై కొందరు ఎందుకు ప్రతికూలంగా మాట్లాడుతున్నారనే ప్రశ్నకు స్పందిస్తూ.. సమాజంలో పోలీసుల పాత్ర "స్ట్రిక్ట్ పేరెంట్స్" లాంటిదని అదనపు ఎస్పీ అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భద్రత, సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్లే.. పోలీసులు కూడా ప్రజల భద్రత, రక్షణకే అత్యంత ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. విద్యార్థులు ట్రిపుల్ రైడింగ్ చేయకుండా నిరోధించడం, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపకుండా చూడటం, రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపేవారిపై చర్యలు తీసుకోవడం ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు కాదని స్పష్టం చేశారు. ప్రాణాలను కాపాడటం, ప్రమాదాలను నివారించడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజల భద్రత కోసం పోలీసులు కూడా తల్లిదండ్రుల మాదిరిగా ముందస్తు చర్యలు తీసుకుంటారని, అందువల్ల కొన్ని సందర్భాల్లో కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని అన్నారు. పోలీసుల కఠినత్వం వెనుక ఎల్లప్పుడూ ప్రజల భద్రత, సంక్షేమమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. "పోలీసు యూనిఫాం అంటే కేవలం ఉద్యోగం కాదు.. అది బాధ్యత, సేవ. ప్రజలకు, సమాజానికి సేవ చేయాల్సిన బాధ్యత," అని అదనపు ఎస్పీ అన్నారు. సమాజంలో నేరాల స్వభావం వేగంగా మారుతోందని తెలిపారు. గతంలో వామపక్ష తీవ్రవాదం వంటి సవాళ్లు ప్రధానంగా ఉండగా.. ప్రస్తుతం సైబర్ నేరాలు, డ్రగ్స్, ఆహార కల్తీ వంటి కొత్త తరహా నేరాలు, సవాళ్లు సమాజాన్ని ఎదుర్కొంటున్నాయని అన్నారు. మారుతున్న నేరాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని, నేరాల నివారణలో భాగస్వాములు కావాలని అదనపు ఎస్పీ పిలుపునిచ్చారు. అనుమానాస్పద కార్యకలాపాలు, సైబర్ మోసాలు లేదా డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తమ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, సుభాష్ చంద్రబోస్, ఇన్‌స్పెక్టర్లు మహేష్, రాజశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, సందీప్ రెడ్డి, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





**అశ్వారావుపేట, ప్రజావాణి న్యూస్ ఆగష్టు 15:**భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా అశ్వరావుపేట ప్రధాన రింగ్ రోడ్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ విగ్రహం సమానత్వానికి ప్రతీక అని, సామాజిక న్యాయానికి చిహ్నమని, ప్రతి పేద కుటుంబానికి ఆశాజ్యోతిగా మరియు ప్రతి యువకుడికి స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. అంబేద్కర్ జీవితం మనందరికీ ఆదర్శమన్నారు. చిన్నతనంలోనే కుల వివక్షను ఎదుర్కొని చదువుతో ప్రపంచాన్ని గెలిచారని కొనియాడారు. పుట్టుక మన చేతిలో ఉండదు, కానీ జీవితాన్ని ఎలా తీర్చిదిద్దుకోవాలో మన చేతిలోనే ఉంటుందని ఆయన మనకు గొప్ప సందేశం ఇచ్చారన్నారు. బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ బహుభాషావేత్త అని, ఆర్థికశాస్త్రం, రాజకీయశాస్త్రం, న్యాయశాస్త్రం, చరిత్ర అన్నింటిలో నిష్ణాతులని తెలిపారు. అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరాటం చేశారని, సమాజం కోసం జీవిస్తూ అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. గౌరవంగా జీవించడం ప్రతి మనిషి హక్కు అని నేర్పించారని, మన దేశానికి ఆయన అందించిన అత్యంత గొప్ప కానుక రాజ్యాంగం అని స్పష్టం చేశారు. రాజ్యాంగం ద్వారా ప్రతి భారతీయుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అందించినందుకే ఆయనను భారత ప్రజాస్వామ్య శిల్పిగా పిలుస్తామన్నారు. యువత బాబాసాహెబ్ జీవితాన్ని చదవాలని, రాజ్యాంగాన్ని తెలుసుకుని విద్యను ఆయుధంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ చెప్పిన మార్గంలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, మానవ గౌరవం కోసం మనమందరం కలిసి ముందుకు సాగుదామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్ పర్సన్ జూపల్లి శశికళ ,వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ ,ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం ,అంబేద్కర్ కమిటీ సభ్యులు,మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**అశ్వారావుపేట, ప్రజావాణి న్యూస్ , ఆగష్టు 15:**అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత జాతీయ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని భక్తిశ్రద్ధలతో ఆలపించారు. ఈ వేడుకల్లో నియోజకవర్గంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరియు సాధించిన ప్రగతిపై ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి సందేశాన్ని అందించారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు,ఉద్యోగులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. అలాగే లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పనలో భాగంగా ఉచిత కుట్టు మిషన్లు, వికలాంగుల రవాణా సౌకర్యార్థం ఎలక్ట్రికల్ త్రిచక్ర వాహనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, నియోజకవర్గ ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే మన ప్రభుత్వ ధ్యేయమన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధికారులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల నాయకులు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ లో స్వాతంత్ర్య వేడుకలు



**చెన్నారావుపేట ఆగస్టు 15 ప్రజావాణి** మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ సుభాన్ జాతీయ జెండాను ఆవిష్కరించి, సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను వెలుగులోకి తెస్తూ, వాస్తవాలను సమాజానికి చేరవేయడంలో మీడియా బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె





**దమ్మపేట,ప్రజావాణి న్యూస్,ఆగష్టు 15:**దమ్మపేట మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పలు అభివృద్ధి,సంక్షేమ మరియు పరామర్శ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని పట్వారిగూడెం గ్రామంలో సుమారు 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఖబరిస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రంగువారిగూడెం గ్రామంలో ఇటీవల ప్రమాదానికి గురైన ఎర్ర రాంబాబుకి అలాగే దమ్మపేట టీటీడీ కళ్యాణ మండపం వద్ద మద్దల గంగా భవానికి ఒక్కొక్కటి రూ. 1,00,000 (లక్ష రూపాయలు) విలువైన ఉచిత వికలాంగుల ట్రై-సైకిళ్లను పంపిణీ చేశారు. అదేవిధంగా అంకంపాలెం గ్రామంలో ఇటీవల మరణించిన అడపా వీర్రాజు పెద్ద కర్మ కార్యక్రమంలో పాల్గొని,వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి, కుటుంబ సభ్యులకు గాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాల్వంచ గురుకుల, సీ ఓ ఈ కళాశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు,..

- ప్రిన్సిపాల్, మందుల.అన్వేష్





**పాల్వంచ (ప్రజావాణి) న్యూస్ ఆగస్టు 16,..** పాల్వంచ గురుకుల సీఓఈ కళాశాలలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మందుల. అన్వేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది, తల్లిదండ్రులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా పాల్గొని వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ అన్వేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆకట్టుకున్నారు. అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, పేరెంట్స్ కమిటీ సభ్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.

# నెల్లికుదురు మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ప్రజావాణి,నెల్లికుదురు:**మండల కేంద్రం నెల్లికుదురు తో పాటు వివిధ గ్రామాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు త్రివర్ణ పతాకాలను ఎగురవేసి శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చంద నరేష్, ఎంపీడీవో ఆఫీసులో ఎంపీడీవో సింగారపు కుమార్ లు ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్ తో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై గంగారపు కరుణాకర్, పి హెచ్ సి లో మెడికల్ ఆఫీసర్ డా.రమ్య,ఎంఆర్సి లో ఎంఈఓ రాందాస్,జిజెసిలో ప్రిన్సిపాల్ కె.వీరస్వామి,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి. ఉపేందర్ రావు, కస్తూరిబా గురుకులంలో ప్రిన్సిపాల్ సుమలత, గ్రామపంచాయతీలో సర్పంచ్ పులి వెంకన్న ఆయా పార్టీల కార్యాలయాలలో సంబంధిత బాధ్యులు త్రివర్ణ పతాకాలను ఎగరవేశారు. తహసిల్దార్ ఆఫీస్ ఉత్సవాలలో విద్యార్థులకు విద్య మెటీరియల్ అందజేశారు. హనుమాన్ నగర్ తండాలో సర్పంచి గుగులోతు అశోక్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా గ్రామాలలో ఆయా సర్పంచ్లు ఫ్లాగ్ లు ఎగరవేశారు. ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో, అంగన్వాడీ కేంద్రాలలో, యువజన సంఘాలలో,ఆయా బాధ్యులు మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించి ఇండిపెండెన్స్ డే ను జరుపుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ ఆవశ్యకతను పోరాటయోధుల జీవిత చరిత్రలను వివరించారు.

# కోటగిరిలో సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



**కోటగిరి/ప్రజావాణి:-**దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కోటగిరి మండల సీనియర్ సిటిజన్స్ సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజున సంఘ అధ్యక్షులు బర్ల సత్యనారాయణ ఆయన కాంప్లెక్స్ ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్యం యొక్క విలువను, దేశభక్తిని యువతకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోల విఠల్ సేటు,తాటి వీరేశం,గంగాధర్ గౌడ్,జి. అశోక్,గర్దాస్ గంగాధర్,ప్రభాకర్ సార్,పుల్లెల మోహన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి స్ఫూర్తితో స్వతంత్ర వేడుకలు నిర్వహించిన కలాం ప్రెస్ క్లబ్

- జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొమ్మ బాలరాజు



**నల్లబెల్లి,ఆగస్టు 15 ప్రజావాణి :**నల్లబెల్లి మండల కలం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొమ్ము బాలరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుండి విముక్తి కలుగజేసిన ఎందరో అమరవీరుల త్యాగ ఫలితమే ఈ స్వాతంత్ర్య దినోత్సవం అని అన్నారు. స్వాతంత్ర్య ఫలాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. జర్నలిస్టులుగా ప్రజలకు నిజాలు చేరవేయడమే తమ కర్తవ్యమని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వోల్లాజి సురేష్ . ఉపాధ్యక్షులు పడాల మురళి . సహాయ కార్యదర్శి ఎండి జహంగీర్ పాషా తో పాటు కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువజన సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం ప్రతిస్టాపన మహోత్సవం

● పాల్గొన్న ఉప్పల్ భాగయత్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 15 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ ప్రతిష్ఠాపన మహోత్సవం ఉప్పల్ శాంతినగర్‌లోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో విగ్రహం, సింహ వాహనం, బలిపీఠం, శిఖరం మరియు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈ పవిత్ర కార్యక్రమంలో మేకల మధుసూదన్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు భక్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నాను.

# హ్యాపీ ఫెదర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**అమీన్‌పూర్, ఆగస్టు 15 (ప్రజావాణి):** అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని ఓడీఎఫ్ కాలనీలో హ్యాపీ ఫెదర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. కాలనీ వాసులు, అసోసియేషన్ సభ్యులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. దేశభక్తి, ఐక్యత, సోదరభావంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో చిన్నారులు, మహిళలు, కాలనీ వాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం పాల్గొన్న వారికి మిఠాయిలు పంపిణీ చేశారు.

# ఇనుగుర్తి మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం..



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మండల కేంద్రం ఇనుగుర్తి తో పాటు వివిధ గ్రామాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు త్రివర్ణ పతాకాలను ఎగురవేసి శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సుంకరి శ్రీనివాసులు, ఎంపీడీవో కార్యాలయంలో స్పెషలాఫీసర్ మల్లేశ్వరి ఎంపీడీవో పార్థసారథి తో కలిసి పతకవిష్కరణ చేశారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై పి.నరేష్ తమ పోలీస్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్ ఎగరవేశారు. పి హెచ్ సి లో మెడికల్ ఆఫీసర్ డా. సురేష్, హై స్కూల్ లో హెచ్ ఎం అమ్మ యాకయ్య,గ్రామపంచాయతీలో సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, చిన్ననాగారం జిపి లో సర్పంచి చెడుపాక సుజాత యాకయ్య, పెద్ద తండాలో రేణుక నరేష్, కోమటిపల్లి లో మద్దెల బిక్షపతి గౌడ్,చీన్య తండాలో జాటోత్ హరి చందు, చిన్న ముప్పారంలో రాయలి భవాని శేఖర్, మీత్య తండాలో చిన్ని వెంకన్న ఆయా గ్రామపంచాయతీలలో ఆయా సర్పంచులు మువ్వన్నెల జండాలను ఎగురవేశారు. చిన్న ముప్పారం హైస్కూల్లో స్థానిక ఎంఈఓ,హెచ్ఎం వెన్న వెంకటరెడ్డి, ఆయా పార్టీల కార్యాలయాలలో సంబంధిత బాధ్యులు త్రివర్ణ పతాకాలను ఎగరవేశారు. ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో, అంగన్వాడీ కేంద్రాలలో, యువజన సంఘాలలో,ఆయా బాధ్యులు త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించి ఇండిపెండెన్స్ డే ను జరుపుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ ఆవశ్యకతను పోరాటయోధుల జీవిత చరిత్రలను వివరించారు.

# కోదాడలోని గ్రంథాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కోదాడ ఆగష్టు 15,ప్రజావాణి :** కోదాడలోని గ్రంథాలయంలో ఎమ్మెల్యే పద్మావతి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాని, ఎగురవేసి ఎమ్మెల్యే పద్మావతి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థుల మీద ఆధారపడి ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు దేశాభివృద్ధికి పాటుపడాలని అన్నారు. కోదాడ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను గుండెలో నిలుపుకొని, వారి దారిలో అందరూ నడవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరకట్న వేధింపులకు మహిళ బలి

● భర్త అరెస్టు



**జైపూర్,ఆగస్టు 15,ప్రజావాణి:** వరకట్న వేధింపులు తాళలేక ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జైపూర్ మండలంలో చోటుచేసుకుంది. ఈ కేసులో మృతురాలి భర్తను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిట్టపల్లి గ్రామానికి చెందిన గుర్ర లక్ష్మి (28)కి సురేష్‌తో వివాహమైంది. పెళ్లి సమయంలో రూ. 3 లక్షలు కట్నంగా ఇచ్చారు. అయితే, భర్త సురేష్ ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటుపడి ఎలాంటి పనీ చేయకుండా జల్సాలు తిరిగేవాడు. పైగా అదనపు కట్నం తీసుకురావాలంటూ లక్ష్మిని మానసికంగా, శారీరకంగా వేధించడం మొదలుపెట్టాడు. భర్త వేధింపులు రోజురోజుకూ ఎక్కువ కావడంతో మనస్తాపం చెందిన లక్ష్మి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి కుందే కమల ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. శనివారం సాయంత్రం ఇందారం స్టేజి వద్ద నిందితుడు సురేష్‌ను అదుపులోకి తీసుకున్నట్లు, అతడిని కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ఎస్టిపిపిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జైపూర్ , ఆగస్టు 15, ప్రజావాణి:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఎస్టిపిపి) శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్టిపిపి కార్యనిర్వాహక సంచాలకులు (ఈడి) సిహెచ్. చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈడి చిరంజీవి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం, రక్షణ కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. 79 ఏళ్ల ప్రగతి ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని 80వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న వేళ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. దేశాభివృద్ధిలో సింగరేణి సంస్థ, అలాగే ఎస్టిపిపి భాగస్వామ్యం కావడం గర్వకారణమని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి నాయకత్వంలో కంపెనీ ప్రగతి పథంలో పయనిస్తోందన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చొరవతో తాడిచర్ల ఓసి-2 బొగ్గు గని, మణుగూరు డీప్ సైడ్ బ్లాక్‌లు సింగరేణికి దక్కడంతో సంస్థ మనుగడకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. అలాగే నైని బొగ్గు గని నుంచి తొలిసారిగా తెలంగాణలోని ఎస్టిపిపికి రైల్వే ర్యాక్ ద్వారా బొగ్గు రావడం శుభపరిణామమని తెలిపారు. 30 ఏళ్ల గని



జీవిత కాలం కలిగిన ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. కార్మికుల సంక్షేమానికి సంస్థ పెద్దపీట వేస్తోందని, సిఎస్ఆర్ నిధులతో నిరంతరం గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఉత్తమ ఉద్యోగులకు సత్కారం:కార్యక్రమంలో భాగంలో విధుల్లో ప్రతిభ కనబరిచిన సీనియర్ అసిస్టెంట్ లక్కోజు బాలసుబ్రహ్మణ్యం, వార్డ్ అసిస్టెంట్ అడ్డూరి కిరణ్ కుమార్‌లను శాలువా, పూలమొక్క, ప్రశంసాపత్రం, మెమొంటోలతో సత్కరించారు. అలాగే ఉత్తమ సింగరేణియన్‌గా ఎంపికైన



సీనియర్ అసిస్టెంట్ మెరుగు రాజ్‌కుమార్ కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగిన సెంట్రల్ ఫంక్షన్‌లో సీఎండీ, డైరెక్టర్ల చేతుల మీదుగా పురస్కారం అందుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ వేడుకల్లో జీఎం (పిసిఎస్) కే. సూర్యనారాయణ రాజు, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ చంచల్ సర్కార్, ఏఐటియుసి పిట్ సెక్రెటరీ సిహెచ్. సత్యనారాయణ, సీఎంఓఏఐ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ పి. అప్పారావు, ఏజీఎం (ఫైనాన్స్) బి. శ్రీధర్, పర్సనల్ విభాగాధిపతి ఎస్వీ రాజేశ్వర్ రావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మపేటలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**ముదిగొండ ఆగస్టు 15 ప్రజావాణి ప్రతినిధి** ముదిగొండ మండల పరిధిలోని అమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో మరియు ప్రాథమిక పాఠశాలలో 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ పంచాయతీ కార్యాలయం నందు స్థానిక సర్పంచ్ మేకపోతుల భద్రమ్మ త్రి వర్ణ పథకాన్ని ఆవిష్కరణ చేసి శనివారం ఘనంగా నిర్వహించినారు. మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు జ్యోతి జండా ఆవిష్కరించారు. స్వతంత్ర దినోత్సవ వేడుక కార్యక్రమంలో గ్రామ స్థానిక పంచాయతీ సెక్రెటరీ మహిముద,ఉపసర్పంచ్ ఊటుకూరి గోపయ్య, వార్డు సభ్యులు రేగళ్ల భద్రమ్మ, బెజవాడ శారద, ఊటుకూరి రామారావు, చెంగపొంగు పుష్పారాణి, మాజీ ఉపసర్పంచ్లు ఊటుకూరి లక్ష్మణ్, నాగభూషణం, పెద్దలు ఊటుకూరి యాలాద్రి నరసయ్య



వెంకటేశ్వర్లు, బొడ్డు రాంబాబు, స్కూలు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు యువకులు వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు



గ్రామస్థాయి అధికారులు తదితరులు వేడుక లో పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యను సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగించాలి

● హరీశ్ రావుకు పాలిటెక్నిక్ విద్యార్థుల విజ్ఞప్తి

**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 15:** రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మేకల అక్షయ్ కుమార్ డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థులతో కలిసి శనివారం సిద్ధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి, సిద్దిపేట తన్నీరు హరీశ్ రావును కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అక్షయ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణలో పాలిటెక్నిక్ విద్యాసంస్థలకు ఏడు దశాబ్దాల సుదీర్ఘ చరిత్ర ఉందన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వేలాది మంది విద్యార్థులు పాలిటెక్నిక్ విద్యను అభ్యసించారని తెలిపారు. పాలిటెక్నిక్ చదివారు దేశ, విదేశాల్లో వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. రాష్ట్రంలోని 59 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో సుమారు 95 శాతం మంది నిరుపేద విద్యార్థులు నామమాత్రపు రుసుముతో నాణ్యమైన ఇంజినీరింగ్ డిప్లొమా విద్యను అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి పటిష్టమైన ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను తెలంగాణ



విద్యాశాఖ పరిధి నుంచి తొలగించాలన్న నిర్ణయం తగదన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ(పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యం) చట్టం పరిధిలోకి తీసుకు రావడం వల్ల పేద విద్యార్థులు పాలిటెక్నిక్ విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందస్తుగా విద్యార్థులు, అధ్యాపకులు, సంబంధిత వర్గాల అభిప్రాయాలను సేకరించ లేదని చెప్పారు. ఇప్పటివరకు స్పష్టమైన విధి విధానాలను వెల్లడించక పోవడం వల్ల ప్రస్తుతం పాలిటెక్నిక్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు తమ భవిష్యత్తుపై ఆందోళనకు గురవుతున్నారన్నారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థ నిర్వీర్యానికి దారితీసే జీవో 97ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని అక్షయ్ కుమార్ డిమాండ్ చేశారు. అలాగే శక్తి శాఖలోకి పాలిటెక్నిక్ కళాశాలల విలీనం నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థకు అండగా నికావాలని హరీశ్ రావును కోరారు. శక్తి శాఖలో పాలిటెక్నిక్‌ల విలీనం బిల్లు చట్టబద్ధం కాకుండా శాసనసభలో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని హరీశ్ రావుకు విజ్ఞప్తి చేశారు. ఎఐసీటీఈ ప్రమాణాలకు అనుగుణంగా రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే ఎస్‌బీటీఈటీ బోర్డు పర్యవేక్షణలో ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యావ్యవస్థ యథా తథంగా కొనసాగేందుకు ప్రత్యేక కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

అసెంబ్లీలో ప్రశ్నిస్తానన్న హరీశ్ రావు

పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యను శాసనసభలో ప్రస్తావించి, పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థకు అండగా నిలుస్తానని హరీశ్ రావు విద్యార్థులకు హామీ ఇచ్చారని అక్షయ్ కుమార్ తెలిపారు. హరీశ్ రావును కలిసిన వారిలో పాలిటెక్నిక్ విద్యార్థి నాయకులు సాయికుమార్, విష్ణు, మంజునాథ్, సాత్విక్, సాయి గణేశ్, విజేందర్ దాస్, మహేశ్, సాయి యశ్వంత్, ప్రణీత్, అర్షద్, విజయ్ కుమార్, మణిదీప్, రామ్ చరణ్, అశ్విత్, రణిత్, హరికృష్ణ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి వివేకానంద నగర్ కాలనీ లో జెండా ఆవిష్కరణలో ఘర్షణ..

● కాలనీ అధ్యక్షుడిపై దాడి
● పరామర్శించిన మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్

**మేడిపల్లి,ఆగస్టు15 ( మన ప్రజావాణి)** మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి వివేకానంద కాలనీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ విషయంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాలనీ అధ్యక్షుడు కొండె శంకర్ జెండా ఆవిష్కరణకు ఏర్పాట్లు చేస్తుండగా స్థానిక బీఆర్ఎస్ నాయకుడు మల్లం వెంకటేష్ గౌడ్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం



చోటుచేసుకుంది. వాగ్వాదం క్రమంగా ఘర్షణకు దారితీయడంతో కొండె శంకర్‌పై దాడి జరిగినట్లు సమాచారం. ఈ ఘటనలో ఆయనకు గాయాలు కావడంతో వెంటనే సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటన సమాచారం తెలుసుకున్న పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్,మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,సీనియర్ నాయకులు పాశం బుచ్చి యాదవ్,జైపాల్ రెడ్డి ఆస్పత్రికి చేరుకుని శంకర్‌ను పరామ ర్శించారు. అనంతరం ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్న నాయకులు,జాతీయ జెండా ఆవిష్కరణ వంటి దేశభక్తి కార్యక్రమాల సందర్భంగా వివాదాలు,ఘర్షణలు చోటుచే సుకోవడం బాధాకరమని పేర్కొన్నారు. జాతీయ జెండాను గౌరవించే ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఘటనపై స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి

**పెద్దపల్లి:** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి మనోహర్ రెడ్డి పలు ప్రాంతాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, పెద్దపల్లి బస్టాండ్ కార్ అసోసియేషన్, బస్టాండ్ ఆటో అసోసియేషన్, ట్రినిటీ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. దేశ సమైక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ మాజీ శాసన సభ్యుడు కోరుగంటి చందర్ నాయకులు, మురళీదర్ రావు కార్యకర్తలు, కార్, ఆటో అసోసియేషన్ ప్రతినిధులు, ట్రినిటీ విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థులు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు వందనం సమర్పించారు.





# రానున్న అన్ని ఎలక్షన్లో విజయదుందుభి మోగించాలి

● ఎమ్మెల్యే ఎంపీ డీసీసీ ప్రెసిడెంట్
● నెల్లికుదురు లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

ప్రజావాణి,నెల్లికుదురు:రానున్న అన్ని ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించడానికి సర్వం సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్,ఎంపీ పోరిక బలరాం నాయక్,డిసిసి అధ్యక్షురాలు డా.ఉమా మురళి నాయక్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రం నెల్లికుదురులో పార్టీ మండల నూతన అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే, ఎంపీ,డిసిసి ప్రెసిడెంట్, మాజీ డిసిసి లు శనివారం భరత్ చంద్ర రెడ్డి,నాయిని సత్యపాల్ రెడ్డి, హెచ్ వెంకటేశ్వర్లు,ఆకుతోట సతీష్,బాలాజీ నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులతో కలిసి ప్రారంభించారు.అనంతరం పార్టీ నూతన అధ్యక్షులు అధ్యక్షులు యాదవ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ఎంపీ డిసిసి ప్రెసిడెంట్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ, గృహాలకు ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు,సన్న బియ్యం, మహిళలకు ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం లక్షల కోట్లలో అప్పులు చేసి అధోకతి అధోగతి పాలు చేయగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు చెల్లిస్తూ హామీలను అమలు చేస్తోందన్నారు. నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పని చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు చెందినదని అందరి శ్రేయస్సు కోసం పాటు



పడుతుందన్నారు.

అర్హులైన ఓట్లు గల్లంతు కాకుండా చూడాలి

సర్ ప్రక్రియలో 32వేల మంది ఓటర్ల పేరు,అడ్రస్ తదితర కారణాలతో తొలగించే ప్రమాదం ఉన్నందున పార్టీపరంగా బిఎల్ఎ లకు తగిన శిక్షణ ఇచ్చి సరైన ఆధారాలతో సర్ ప్రక్రియ అధికారులకు వివరించి ఓట్లు తొలగిపోకుండా వారు చూడాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓటర్లకు ఎక్కువ నష్టం జరగనున్న దృష్ట్యా పార్టీ నాయకులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సర్ ప్రక్రియలో ఓట్లు తొలగించినట్లయితే తిరిగి ఓటర్లుగా నమోదు కావడం కష్టం అన్నారు.

ఏ బాధ్యత అప్పగించిన వినమ్రతగా స్వీకరిస్తా..

కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని పార్టీ ఏ బాధ్యత అప్పగించిన వినమ్రతతో సంతోషంగా స్వీకరించి ముందుకు సాగుతానని పార్టీ మండల అధ్యక్షులు యాదవ రెడ్డి అన్నారు. జిల్లా స్థాయి నుంచి,మండల స్థాయి చివరికి గ్రామస్థాయికి పదవి ఇచ్చినా చిన్న బుచ్చుకోకుండా



పోకుండా ఆప్టి బలోపేతానికి కృషి చేస్తానన్నారు.కలిసి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు.

మండల అధ్యక్షులు యాదవ రెడ్డికి ఘన సన్మానం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన ఎదల్ల యాదవరెడ్డిని మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు,వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,శ్రేయోభిలాషులు పార్టీ కార్యకర్తలు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ యాదవ రెడ్డి ఈ ప్రాంతం తో పాటు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేశారని అభినందించారు.ఎమ్మెల్యే ఎంపీ సర్పంచుల ఎలక్షన్లలో గెలుపు కోసం అందరిని సమన్వయపరిచి కష్టపడిన గొప్ప నేత అని ప్రశంసించారు. కార్యక్రమంలో వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ సిబ్బందికి సేవా పతకాలు ప్రదానం...

● పథకాలను అందజేసిన ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్.



ఆగస్టు 15 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శనివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖకు చెందిన పలువురు పోలీస్ సిబ్బందిని వారి విశిష్ట సేవలు , అంకిత భావం , విధి నిర్వహణలో ప్రతిభకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక సేవా పతకాల తో సత్కరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఆధ్వర్యంలో విధి నిర్వ హణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి , ప్రజలకు సేవలందించడంలో విశేష కృషి చేసిన పోలీస్ సిబ్బందికి ఈ అవార్డులను జిల్లా ఎస్పీ అందజేశారు.ఉత్తమ సేవా పతకం -- 1 హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ . యాదగిరి ఆలేరు పోలీస్ స్టేషన్ , సేవా పతకం -- 5 ఎస్ఐ తకియుద్దీన్ రాజా పేట పోలీస్ స్టేషన్ , హెడ్ కానిస్టేబుల్ హబీబుద్దీన్ క్లూస్ టీమ్ , హెడ్ కానిస్టేబుల్ రాములు , సంతోష్ రెడ్డి , రమేష్ డిఏఆర్ హెడ్‌క్వార్టర్స్ భువనగిరి వారికి అవార్డులు అందుకున్న పోలీస్ సిబ్బందిని ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ అభినందించారు. వారి అసాధారణ కృషి , క్రమ శిక్షణ , అంకితభావం , విధి పట్ల నిబద్ధతను ప్రశంసించారు. ఇలాంటి పురస్కారాలు పోలీస్ సిబ్బందిలో మరింత స్ఫూర్తిని నింపడంతో పాటు , ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలను అందించేందుకు ప్రోత్సా హాన్ని కలిగిస్తాయని ఎస్పీ పేర్కొన్నారు. సేవా పతకాలు అందుకున్న సిబ్బందికి యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖ హృదయపూర్వక అభినందనలు తెలిపింది. ప్రజాసేవలో వారు అందించిన విశిష్ట సేవలను ప్రశంసించడం జరిగింది.

# ఫౌండర్ అండ్ చైర్మన్ చల్లా కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వాయిస్ ప్రొడక్షన్ ఫోరమ్ ఏర్పాటు

● సామాన్యులకు కూడా న్యాయం జరిగేలా ప్రయత్నం

మేడిపల్లి ఆగస్టు 15( మన ప్రజావాణి) మేడ్చల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఫీర్జాదిగూడలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజల్లో అవగాహన,విద్యా, సామాజిక బాధ్యతతో పాటు పౌరహక్కుల పరిరక్షణ నిబద్ధతను ప్రజల గొంతుకగా తెలియజేసేందుకు, ఫౌండర్ అండ్ చైర్మన్ చల్లా కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వాయిస్ ప్రొడక్షన్ ఫోరమ్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఫౌండర్ మాట్లాడుతూ ఈ ఫోరం యొక్క ముఖ్య సమాజ సేవ,సంక్షేమం కోసం పోరాడుతామని, ఈరోజుల్లో




అనేకమంది సామాన్యులు చిన్నచిన్న విషయాలు ఎవరికీ చెప్పుకోలేక,అది ఏ విధంగా పరిష్కరించాలో తెలియక చాలా ఇబ్బందులు పడుతున్నారని,అలాంటి సామాన్య ప్రజల కోసం వారి న్యాయం కోసం ఈ ఫోరంని ఏర్పాటు చేశామని,ఎలాంటి సమస్యలు ఉన్నా వారిని సంప్రదించాలని, ఏ విధమైన ఖర్చులు లేకుండా సామాజిక దృక్పథంతోనే వారి సమస్య పరిష్కరించే దిశగా ముందుకు సాగుతామని తెలిపారు. వాయిస్ ప్రొటెక్షన్ ఫోరంతో కలిసి సామాజిక సేవ పట్ల ఆసక్తి ఉన్నవారు తమ గొంతుకను వినిపించాలని అనుకునేవారు. వాలంటీర్లుగా చేరేందుకు అవకాశం కల్పిస్తు న్నామని,వాయిస్ ప్రొటెక్షన్ ఫోరం సమాజానికి సేవ చేయాలనే సామాజిక దృక్పథం ఉన్న ప్రతి ఒక్కరు ఈ ఫోరంలోకి ఆహ్వానించబడతారని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షుడు శిరీష రెడ్డి, ఫోరం సభ్యులు సుశీల్,తిలక్,కృష్ణవేణి,ఉపేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన తహసిల్దార్ అబిద్ అలీ, ఎస్ఐ రాజేష్ రెడ్డి






చెన్నారావుపేట ఆగస్టు 15 ప్రజావాణి :చెన్నారావుపేట తహసీల్దార్ కార్యాలయం మరియు స్థానిక పోలీస్ స్టేషన్ లో భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అబిద్ అలీ, పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాజేష్ రెడ్డి మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బందితో పాటు కస్తూరి బా గాంధీ విద్యార్థినీలు పాల్గొని మువ్వన్నెల జెండాకు వందనం సమర్పించారు. విద్యార్థినుల దేశభక్తి గీతాలు నినాదాలతో ప్రాంగణాలు మారుమోగాయి. మండల ప్రజల సేవలో, రక్షణలో ముందంజలో ఉంటామని అధికారులు పేర్కొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

● త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు వివేక్ వెంకట స్వామి

మెదక్ జిల్లా బ్యూరో ప్రతినిధి ప్రజావాణి ఆగస్టు 15 ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు మెదక్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగాయి.ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకట స్వామి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మీదట, పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని నివేదిస్తూ, ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక, అటవీ, విద్యా, వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమం, మిషన్ భగీరథ, నీటి పారుదల, సమగ్ర శిక్ష అభియాన్ తదితర శాఖల ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్ ను సందర్శించారు. . ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. పతకాలు



పొందిన పోలీసులకు మెడల్స్ బహూకరించారు. స్వాతంత్ర్య సమర యోధులను, వారి కుటుంబీకులను ఘనంగా సన్మానించారు. పంద్రాగస్టు.వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. పాఠశాలల చిన్నారులు సాంస్కృతిక గేయాలపై చక్కటి అభినయం ప్రదర్శించారు.

ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి మంత్రి వివేక్




వెంకట స్వామి ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,మెదక్ ఎమ్మెల్యేలు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్, మెదక్ ఆర్డీవో రమాదేవి ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గోడిశలపేటలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

● ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతులు ప్రదానం



జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి ఆగస్టు 15 (ప్రజావాణి):ఎండపల్లి మండలం గోడిశలపేట గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పాఠశాలలో 10వ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గ్రామ ప్రముఖులు ఘనంగా సన్మానించారు. పదో తరగతిలో ప్రతిభ చూపిన మేరుగు వర్షత్ (తండ్రి: మహేందర్), కందికట్ల శ్వేత (తండ్రి: సత్తయ్య)లకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. జెల్ల సాగర్ (8వ వార్డు) రూ. 5,000, వార్డు మెంబర్ మేరుగు సుజాత-కుమార్ (2వ వార్డు) రూ. 5,000 చొప్పున మొత్తం రూ. 10,000 నగదు పారితోషికాన్ని విద్యార్థులకు అందజేసి అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత చదువుల్లో మరింత రాణించాలనే ఉద్దేశంతోనే ఈ నగదు ప్రోత్సాహకాలను అందించినట్లు దాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, వార్డు మెంబర్లు, గ్రామ యూత్ సభ్యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

● అసమానతలు లేని సమాజ నిర్మాణమే స్వాతంత్ర్య సమర యోధులకు నిజమైన నివాళి
● ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 15 (ప్రజావాణి న్యూస్) ఎందరో మహనీయుల త్యాగఫలితంగానే బానిస సంకెళ్ల నుంచి భారతావని విముక్తి లభించిందని సమాజంలో అసమానతలు నిర్మూలించటమే వారికిచ్చే నిజమైన నివాళిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం వివిధ చోట్ల జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఇబ్రహీంపట్నంలోని ప్రజాభవన్ పై జాతీయ జెండాను ఎమ్మెల్యే ఎగురవేసి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన



ఆయన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేశారు అనంతరం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో జరిగిన స్వాతంత్ర్య వేడుకకల్లో జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కలెక్టర్ నారాయణరెడ్డితో కలిసి మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు వేడుకల్లో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించగా స్వాతంత్ర్య సమరయోధులను సమాజసేవలో ముందుకు సాగుతున్న ప్రముఖులను ఉత్తమ పనితీరు కనబర్చిన అధికారులను ప్రత్యేకంగా సన్మానించటం జరిగింది. అన్ని సామాజిక వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామీణ,పట్టణ,నగర ప్రాంతాలకు సమప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ నేతృత్వంలోని మన ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతోందని వారు తెలిపారు ఈసందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు వివిధ శాఖల స్టాళ్లు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ?

# ప్రెస్ క్లబ్ భవనంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఆర్మూర్ టౌన్, ఆగస్టు 15(మన సమగ్ర ప్రజావాణి):ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ ఆవరణలో నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుంకరి గంగా మోహన్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ పతాకానికి వందనం చేశారు. అనంతరం ఆర్మూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చౌల్ సందీప్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం 80 ఏళ్ల క్రితం మహనీయులు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని గుర్తు చేశారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. బ్రిటిష్ వారి కబంధహస్తాల నుంచి దేశాన్ని విముక్తి చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవనాథపురం ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు సాత్ పుతే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మ్యాకల దినేష్, చిన్న, రాజేందర్, చక్రి, సాయి ప్రణీత్, నరేందర్, షికారి శ్రీనివాస్, యయాపై, చరణ్ గౌడ్, వెంకటేశం, సుదర్శన్, అరుణ్, క్రాంతి, లిక్కి శ్రావణ్, అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట సిద్ధార్థ హై స్కూల్ లో అంబరాన్నంటిన స్వాతంత్ర్య సంబరాలు

చెన్నారావుపేట ఆగస్ట్ 15 ప్రజావాణి స్థానిక సిద్ధార్థ హై స్కూల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కన్నుల పండుగగా సాగాయి. విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు దేశభక్తి సందేశాన్ని అందించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు మహాత్మా గాంధీ, ఝాన్సీ లక్ష్మీబాయి, భగత్ సింగ్ వంటి జాతీయ నాయకుల వేషధారణలతో పాటు మిలట్రీ దుస్తుల్లో మెరిసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పతాకావిష్కరణ అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాహసోపేతమైన మానవ పిరమిడ్ విన్యాసాలు జాతీయ జెండాల కవాతు వీక్షకులను ఎంతగానో అలరించాయి. దేశభక్తి గీతాలు, సంస్కృతిక కార్యక్రమాలతో ప్రాంగణమంతా మార్మోగింది. ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు






**రాయపోల్ ఆగస్టు 15 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై కే .మానస, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ కృష్ణమోహన్, గ్రామపంచాయతీ కార్యాలయం సర్పంచి మాసంపల్లి రాజు, ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారి బాబు నాయక్, ప్రాథమిక పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు హనుమంత రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అంగన్వాడీ కేంద్రాల వద్ద అంగన్వాడి టీచర్లు, యువజన సంఘాల అధ్యక్షులు, వివిధ పార్టీ కార్యాలయాల వద్ద ఆయా పార్టీల అధ్యక్షులు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం కోసం ఎందరో ఉద్యమకారులు,మహానుభావులు ఎన్నో త్యాగాలు చేశారు. అమరవీరుల త్యాగ ఫలితమే ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛాయుత వాతావరణం. కాబట్టి నేటి యువత మహనీయులను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు.

## అనారోగ్యంతో చేనేత కార్మికుడు మృతి...

- ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యుల వేడుకోలు..



**రేగొండ ఆగస్టు 15 ( మన ప్రజావాణి)**జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరికొత్త పల్లి మండలం చిన్నకోడెపాక గ్రామంలో అనారోగ్యం కారణంగా చేనేత కార్మికుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది..వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన వడ్డేపల్లి చిన్న సమ్మయ్య,అనే వ్యక్తి చేనేత వృత్తి పై ఆధారపడి జీవిస్తున్నాడు.కాగా కొంత కాలంగా అనారోగ్య బారిన పడి కులవృత్తి చేనేత పని మానేసి మంచిపట్టాడు అర్థిక పరిస్థితి బాగోలేక మెరుగైన వైద్య చికిత్స చేయించుకోక పోవడం వల్ల శనివారం ఉదయం మృతి చెందాడు.మృతుడు సమ్మయ్యకు భార్య ఐదుగురు కూతుళ్లు ,ఒక కుమారుడు ,ఉన్నారు .నిరుపేద సమ్మయ్య ను ప్రభుత్వం ఆదుకోవాలని చిన్న కొడపాక చేనేత సహకార సంఘం చైర్మెన్ ఆడేపు రామనాధం ,ప్రభుత్వాన్ని వేడుకున్నాడు..

## బాధిత కుటుంబానికి 10150 ఆర్థిక సాయం.



**నస్రుల్లాబాద్ ఆగస్టు 15 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో గ్రామానికి చెందిన గడ్డం బాలయ్య ఇటీవల ఆ అనారోగ్యంతో మృతి చెందారు. ఆపదలో ఉన్నవారికి గ్రామ కమిటీ సభ్యులందరూ కలిసి వంతు సాయం చేయడంతో ఎల్లప్పుడు ముందు ఉండి గ్రామ కమిటీ సభ్యులు మానవత్వానికి చాటుకున్నారు. ఆపదలో ఉన్నవారికి గ్రామ కమిటీ సభ్యుల వారికి తమ సాయం చేయడంలో ఎప్పుడు ముందు ఉండే గ్రామ కమిటీ సభ్యులు సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కుటుంబ సభ్యులు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేరడలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ



**మధిర ఆర్సి మన ప్రజావాణి** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దూసరి నేతాజీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న కొత్త సామాజిక భద్రతా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు . అర్హులైన వృద్ధులు , వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు తదితరులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దరఖాస్తు చేసుకునేలా అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు . పింఛన్‌కు అర్హత ఉన్న వారు సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు సూచించారు గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా , ఆరోగ్యంగా, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజాప్రతినిధులు,అధికారులు, గ్రామస్థులు సమన్వయంతో పనిచేయాలని సర్పంచ్ అన్నారు వేడుకల్లో గ్రామ ప్రజలు, మహిళలు , యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆనందంగా నిర్వహించి, అనంతరం వారికి బిస్కెట్లు,చాక్లెట్లు, స్వీట్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామఉపసర్పంచ్ వార్డు సభ్యులు గ్రామలి కార్యదర్శి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలుఉపాధ్యాయుడు అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు గ్రామపంచాయతీ సిబ్బంది,ఆశ వర్కర్లులి గ్రామ పెద్దలు ప్రజలు,మహిళలు,యువత,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ కలెక్టర్ కార్యాలయంలో ఘనం గా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...





**మెదక్ జిల్లా బ్యూరో ప్రతినిధి. ప్రజావాణి ఆగస్టు 15** శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు కలెక్టర్.కు డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్ స్వాగతం పలికారు. కలెక్టర్ ఆర్డిఓ అధికారులు. వందేమాతరం, జనగణమన ఆలపించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన కొత్తపల్లి గోరి పోలీస్ స్టేషన్





**రేగొండ మండల రిపోర్టర్ ఆగస్టు 15 (మన ప్రజావాణి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లాగోరికొత్తపల్లి మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తపల్లి గోరి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఎస్సై త్రిలోక్ నాథ్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ఎస్సై త్రిలోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవిస్తూ, విధులు మరియు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడం ద్వారా దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు.పోలీస్ శాఖకు ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ అత్యంత ముఖ్యమైన బాధ్యతలని ఎస్సై తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను పరిష్కరించేందుకు పోలీసులు కృషి చేయాలని, ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. యువత దేశ భవిష్యత్తుకు కీలకమని, వారు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ విద్య, క్రీడలు, సామాజిక సేవ వంటి సానుకూల కార్యక్రమాల వైపు దృష్టి సారించాలని సూచించారు.అలాగే దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడి పాత్ర ఎంతో కీలకమని, కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ముందుకు సాగినప్పుడే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. దేశ సమైక్యత, సౌభ్రాతృత్వం, సామాజిక శాంతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక వాతావరణం నెలకొంది. పోలీస్ సిబ్బంది జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం సిబ్బంది పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై తిలక్‌నాథ్ రెడ్డితో పాటు కొత్తపల్లి గోరి పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్య విలువలను కాపాడుతూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.

# రైతు సేవలో 'కేసముద్రం' కిరీటాలు.. ఒకే శాఖ.. ఒకే వేదికపై ఇద్దరు అధికారులకు జిల్లా స్థాయి ప్రశంసలు!

**కేసముద్రం ఆగస్టు 15, ప్రజావాణి.:**
అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు దానంతట అదే వస్తుందని కేసముద్రం మండలానికి చెందిన ఇద్దరు వ్యవసాయ అధికారులు నిరూపించారు. క్షేత్రస్థాయిలో వారు అందిస్తున్న అసాధారణ సేవలకు గాను మహబూబాబాద్ జిల్లా స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేదికగా శనివారం నాడు ఈ ఇద్దరు అధికారులను జిల్లా యంత్రాంగం ఘనంగా సత్కరించింది.జిల్లా కేంద్రంలో జరిగిన అధికారిక వేడుకల్లో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, జిల్లా వ్యవసాయ అధికారి విజయచంద్ర చేతుల మీదుగా వీరిద్దరూ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.వ్యవసాయ రంగంలో వినూత్న మార్పులు తెస్తూ, నిరంతరం రైతు సంక్షేమం కోసమే పరితపించే ఇద్దరు అధికారులు ఒకే మండలానికి చెందడం ఇక్కడి విశేషం.

జక్కుల ఉదయ్ (కొత్తగూడ ఎంఏఓ):
కేసముద్రం మండలం దనసరి గ్రామానికి చెందిన జక్కుల ఉదయ్ ప్రస్తుతం కొత్తగూడ మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గిరిజన ప్రాంతమైన కొత్తగూడలో రైతులకు



ప్రభుత్వ పథకాలను చేర్చడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు.

కర్పూరపు అనిల్ కుమార్ (డోర్నకల్ ఎంఏఓ):
కేసముద్రం మండలానికి చెందిన కర్పూరపు అనిల్ కుమార్ ప్రస్తుతం డోర్నకల్ మండల వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాన్య రైతులకు సైతం అర్థమయ్యేలా వివరిస్తూ, సాగు ఉత్పాదకత పెంచడంలో ఆయన విశేష కృషి చేశారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక వ్యవసాయ పథకాలను అర్హులైన ప్రతి రైతుకు చేరవేయడం, అకాల వర్షాలు లేదా తెగుళ్లు సోకినప్పుడు నేరుగా పొలాల్లోకి వెళ్లి రైతులకు సాంకేతిక సలహాలు ఇవ్వడంలో వీరిద్దరూ ముందున్నారు. సాగును లాభసాటిగా మార్చేందుకు వీరు పడిన శ్రమను గుర్తించిన ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది.ఒకే మండలానికి చెందిన ఇద్దరు అధికారులు, అదీ ఒకే శాఖలో ఒకే వేదికపై ప్రశంసలు అందుకోవడం కేసముద్రం మండల చరిత్రలోనే ఒక అరుదైన రికార్డు. ఈ ఘనత పట్ల స్థానిక రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం కేసముద్రం మండలానికే కాకుండా,ఉమ్మడి మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ శాఖకే గర్వకారణమని తోటి ఉద్యోగులు కొనియాడుతున్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛ: ఎమ్మెల్సీ శంకర్ నాయక్

- మిర్యాలగూడ ఎమ్మెల్సీ కార్యాలయం నందు ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్సీ





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 15** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మిర్యాలగూడ నియోజకవర్గంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ నాయక్ ముందుగా ఎమ్మెల్సీ కార్యాలయంలో వందేమాతరం గీతాన్ని ఆలపించి,అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం ఒక్కరోజులో వచ్చినది కాదని, తరతరాలుగా సాగిన పోరాటాలు, త్యాగాలు, జైలు జీవితం, ప్రాణత్యాగాల ఫలితంగానే 1947 ఆగస్టు 15న దేశానికి స్వేచ్ఛ లభించిందని అన్నారు.1857లో జరిగిన ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం నుంచి 1947 వరకు దాదాపు 90 ఏళ్లపాటు వివిధ దశల్లో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారతీయులు పోరాడారని తెలిపారు. 1857లో మంగళ్ పాండే, రాణి లక్ష్మీబాయి, బహదూర్ షా జఫర్, తాంతియా తోపే వంటి వీరులు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటానికి ప్రతీకలుగా నిలిచారని గుర్తు చేశారు.
తరువాత జాతీయోద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మలిచిన మహాత్మా గాంధీ 1915లో భారత్‌కు తిరిగి వచ్చిన అనంతరం చంపారన్ సత్యాగ్రహం (1917), అహ్మదాబాద్ మిల్లు కార్మికుల పోరాటం (1918), రౌలట్ వ్యతిరేక సత్యాగ్రహం (1919), సహాయ నిరాకరణ ఉద్యమం (1920), ఉప్పు సత్యాగ్రహం--దండి యాత్ర (1930) వంటి ఉద్యమాలకు నాయకత్వం వహించారని తెలిపారు.లోకమాన్య బాల గంగాధర్ తిలక్, లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్ర పాల్, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్ వంటి నాయకులు తమదైన మార్గాల్లో స్వాతంత్ర్య ఉద్యమానికి బలాన్ని చేకూర్చారని అన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి యువ విప్లవకారులు దేశం కోసం ప్రాణత్యాగం చేసి యువతలో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించారని పేర్కొన్నారు.1942 ఆగస్టు 8న క్విట్ ఇండియా ఉద్యమానికి మహాత్మా గాంధీ "చేయండి లేదా చావండి" అనే పిలుపునిచ్చారు. ఈ ఉద్యమంలో రైతులు, కార్మికులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 1942 నుంచి 1947 వరకు సాగిన చివరి ఐదేళ్ల ప్రజా ఉద్యమం బ్రిటిష్ పాలన ముగింపుకు కీలకంగా మారిందని అన్నారు.మనకు లభించిన స్వాతంత్ర్యం వెనుక వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు ఉన్నాయి. వారి త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే కాదు.. వారు కలలుగన్న స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం,ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు. "స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. యువత దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్య, విజ్ఞానం, క్రమశిక్షణతో ముందుకు సాగాలి. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేయాలి" అని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోతులబోగుడలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- సొంత నిధులతో పాఠశాలలకు స్మార్ట్ టీవీ, సౌండ్ బాక్స్ అందజేసిన సర్పంచ్ ముద్దాపురం రాజు






**మన సమగ్ర ప్రజావాణి ఆగస్ట్ 15 (పోతులబోగూడ ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** వట్‌పల్లి మండలంలోని పోతులబోగుడ గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముద్దాపురం రాజు తన సొంత నిధులతో జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు సౌండ్ బాక్స్‌ను, ఎంపీపీ పాఠశాలకు విద్యార్థుల సౌకర్యార్థం 42 అంగుళాల కలర్ స్మార్ట్ టీవీని అందజేశారు.అలాగే గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థుల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహకంగా నగదు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతిని బోయిన్ కీర్తన, ద్వితీయ బహుమతిని బోయిన్ మహేష్, పెద్దలోడి సౌజన్యలకు అందించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని సర్పంచ్ ముద్దాపురం రాజు తెలిపారు.పాఠశాలలకు సౌండ్ బాక్స్, స్మార్ట్ టీవీతో పాటు విద్యార్థులను ప్రోత్సహించేందుకు నగదు బహుమతులు అందించడం పట్ల రెండు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల చదువుకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో సర్పంచ్ చేస్తున్న కృషిని గ్రామ పెద్దలు అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముద్దాపురం రాజు, ఉప సర్పంచ్ బక్క దత్తు, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కోసిగి శేఖర్, జడ్పీహెచ్‌ఎస్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ మాడే వీరన్న, వార్డు సభ్యుడు కోర్మని రాజు, చిత్రాల యాదగిరి, ధర్మ, ప్రభాకర్ గౌడ్, జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం సుకన్య, ఎంపీపీ పాఠశాల హెచ్‌ఎం నాగయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు కేవలం కాగితం కాదు.. పేదల ఆకలి తీర్చే ఆత్మగౌరవం

- పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- సీఎం రేవంత్ రెడ్డి







**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 15 సంగారెడ్డి ప్రతినిధి** స్మార్ట్ రేషన్ కార్డు కేవలం ఒక కాగితం కాదని, పేదల ఆకలి తీర్చే ఆత్మగౌరవానికి ప్రతీక అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్క పేదవాడు ఆకలితో అలమటించకూడదన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. పేదలకు నిత్యావసర సరుకులు అందించేందుకు రేషన్ షాపుల వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు.రైతుల సంక్షేమంపై మాట్లాడుతూ రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, సన్నధాన్యం సాగును ప్రోత్సహించేందుకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నామని చెప్పారు. రైతు భరోసా కింద ఏడాదికి రూ.12 వేల చొప్పున అందిస్తూ ఇప్పటివరకు రూ.36 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేసి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు.గత 32 నెలల్లో రైతులు పండించిన ధాన్యానికి సంబంధించి రూ.90 వేల కోట్లను వారి ఖాతాల్లోకి బదిలీ చేశామని, రెండున్నరేళ్లలో రైతుల కోసం మొత్తం రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేశామని సీఎం తెలిపారు.

ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హామీలకు భిన్నంగా తమ ప్రభుత్వం రెండేళ్లలో సుమారు 7 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. అర్హులైన ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులకు పెన్షన్లు అందిస్తామని చెప్పారు.

రెండున్నరేళ్లలో 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, మరో 10 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశామని సీఎం వెల్లడించారు. ప్రతి ఆరు నెలలకు ఉద్యోగ ఖాళీలను గుర్తించి భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జగ్గారెడ్డిపై సీఎం కీలక వ్యాఖ్యలు

సంగారెడ్డిలో జగ్గారెడ్డి పోటీ చేయాలా వద్దా అన్నది ఆయన ఒక్కరి నిర్ణయం కాదని, కాంగ్రెస్ అగ్ర నాయకత్వం నిర్ణయిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీతో జగ్గారెడ్డికి ఉన్న అనుబంధాన్ని రాముడు--హనుమంతుడి సంబంధంతో పోల్చారు. ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల కోసం పనిచేస్తున్న జగ్గారెడ్డి వంటి నాయకుడు ప్రజా జీవితంలో ఉండాల్సిన అవసరం ఉందని, ఆయనకు ప్రజలు అండగా నిలవాలని కోరారు.

సన్నబియ్యం, రేషన్ కార్డులపై మంత్రుల వ్యాఖ్యలు

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. మెదక్ జిల్లా ప్రజలకు ఇందిరాగాంధీతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. మహిళా సాధికారతలో భాగంగా కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని సీఎంను కోరారు.పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పదేళ్లపాటు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 3.42 కోట్ల మంది లబ్ధిదారులకు 1.06 కోట్ల రేషన్ కార్డులు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి కుటుంబ సభ్యునికి నెలకు 6 కిలోల చొప్పున ఉచితంగా నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని చెప్పారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించేందుకు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..సన్నధాన్యం పండించే రైతులను ప్రోత్సహించేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా బోనస్ అందిస్తున్నామని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యేలు సంజీవరెడ్డి, నవీన్ యాదవ్, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ మంత్రి ఏ. చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యేలు జయప్రకాశ్ రెడ్డి, నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ప్రజాప్రతినిధులు, పౌరసరఫరాల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జన్నారం పోలీస్ స్టేషన్‌లో పెండింగ్ ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలి -- దుర్గం లింగేశ్వర్

**ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గం**జన్నారం మండలం ధర్మారం గ్రామానికి చెందిన దుర్గం లింగేశ్వర్ జన్నారం పోలీస్ స్టేషన్‌లో గతంలో సమర్పించిన ఫిర్యాదులపై సరైన విచారణ జరపకుండా పెండింగ్‌లో ఉంచుతున్నారని ఆరోపించారు. తన ఫిర్యాదులపై తక్షణమే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర డీజీపీ, రాష్ట్ర హోం శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, మంచిర్యాల జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు.అయితే సంబంధిత పోలీసు అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాలను సైతం పట్టించుకోకుండా విధులు నిర్వహిస్తున్నారని, ప్రజల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేస్తున్నారని దుర్గం లింగేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. జన్నారం ఎస్సై, లక్షెట్టిపేట సీఐల వ్యవహారశైలిపై విచారణ జరిపి,బాధ్యత నిర్లక్ష్యం చేసినట్లు తేలితే చట్టపరమైన మరియు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీ, హోంశాఖ అధికారులను కోరినట్లు తెలిపారు.ప్రజలకు ప్రాణ రక్షణ కల్పించడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ మానవ హక్కుల కమిషన్‌ను కూడా ఆశ్రయించినట్లు లింగేశ్వర్ తెలిపారు. తనకు ప్రాణహాని ఉందని,తన ఇంటిపై దాడి చేసి దౌర్జన్యం చేసిన వ్యక్తులపై వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు తనకు పోలీసు రక్షణ కల్పించాలని కోరారు.జన్నారం పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న తన ఫిర్యాదులపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.గతంలో ఇచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకో కుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై శాఖాపరమైన విచారణ జరిపించాలని కోరారు. తనపై దాడి చేసి దౌర్జన్యం చేయడంతో పాటు చంపుతామని బెదిరించిన ఘటనపై కూడా జన్నారం ఎస్సై తగిన విధంగా స్పందించలేదని లింగేశ్వర్ ఆరోపించారు.ఈ విషయంపై ఉన్నతా ధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి, తనకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.తక్షణమే సంబంధిత ఫిర్యాదులపై కేసు నమోదు చేసి,తనకు ప్రాణ రక్షణ కల్పించడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దుర్గం లింగేశ్వర్ డిమాండ్ చేశారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజావాణి ఆగస్టు 15** కమలాపూర్ మండలం కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తిని ప్రతిబించేలా వివిధ సంస్కృతి కార్యకలాపాలను ప్రదర్శించారు విద్యార్థుల ప్రసంగాలు దేశభక్తి గీతాలు ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి స్వతంత్ర సమరయోధుల త్యాగాలను తమ ప్రసంగాల ద్వారా వివరించారు ఈ సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ చల్లూరి ప్రభాకర్ మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ దేశ అభివృద్ధిలో విద్యార్థులు బాధ్యతయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారుద

## రెడ్డిపల్లి గ్రామంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



త్రివర్ణ పథాకాన్ని ఆవిష్కరించిన మహేష్- అమరవీరుల త్యాగఫలితమే ఈనాటి స్వాతంత్ర్య దినోత్సవం- స్వాతంత్ర్య సమరయోధుల పోరాటం చిరస్మరణీయం- మహేష్

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలే దేశ ప్రగతికి పునాది -- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి





**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దుబ్బాక నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ఐసీడీఎస్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, గాంధీ విగ్రహం ప్రాంగణం మరియు చేనేత భవన్‌లలో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించారు.స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి భారతీయుడు గుర్తుంచుకోవాలని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి నాయకత్వంలో దుబ్బాక నియోజకవర్గంతో పాటు సిద్దిపేట జిల్లా అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధించిందన్నారు. రైతులు, విద్యార్థులు,యువత, మహిళల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయని తెలిపారు.దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని, రైతులకు సాగునీటి సదుపాయాలు, విద్యార్థులకు నాణ్యమైన విద్య, యువతకు ఉపాధి అవకాశాలు, గ్రామాలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రస్తుత ప్రభుత్వం ప్రజల సమస్యలను పక్కనపెట్టి డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. రైతుల సమస్యలు, సాగునీటి ప్రాజెక్టులు, గ్రామీణాభివృద్ధి, యువత ఉపాధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అభివృద్ధి కోసం వినియోగించి తెలంగాణను మరింత ప్రగతి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తూ, దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు, పార్టీ శ్రేణులకు, యువతకు, విద్యార్థులకు మరియు అన్ని వర్గాల ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సిరికొండ ప్రశాంత్ జన్మదిన వేడుకలు




**రేగొండ మండల రిపోర్టర్ ఆగస్టు 15 (మన ప్రజావాణి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో సిరికొండ ప్రశాంత్ జన్మదిన వేడుకలు జిల్లా యూత్ నాయకులు బింగి బిక్షపతి గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ యొక్క కార్యక్రమంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందిఈ యొక్క వేడుకల్లో జిల్లా బిఆర్ఎస్ నాయకులు మండల్ నాయకులు కందకట్ల రాజు రావుల తిరుపతి బూర్గుల ప్రభాకర్ పసుల అశోక్ పున్నం కరుణ్ ఉదయ్ గౌడు ఖలీల్ లెంకలపల్లి సంతోష్ మున్వర్ జన్ను కిరణ్ యాసిన్ ఓంకార్ తిరుపతి మహేష్ శివ వెంకటేష్ సన్నీ అల్లావుద్దీన్ సిరికొండ అభిమానులు ఈ యొక్క కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క బర్డే కార్యక్రమాన్ని విజయవం తం చేయడం జరిగింది

# పంచ పరివర్తనతోనే యువత దేశ నిర్మాణం, రక్షణలో కీలక పాత్ర పోషించాలి

- ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్ జీ..





**రాయికల్ ;ఆగస్టు 15 (ప్రజావాణి)**వ్యక్తిలో మార్పు వచ్చినప్పుడే కుటుంబంలో, సమాజంలో, దేశంలో పరివర్తన సాధ్యమవుతుందని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్ జీ అన్నారు. దేశ నిర్మాణం, రక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని, సంఘ స్ఫూర్తితో క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా రాయికల్ ఖండ కేంద్రంలోని శ్రీ మార్కండేయ దేవాలయ ఫంక్షన్ హాల్‌లో ఆరవ ఉత్సవంగా యువ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన లింగం శ్రీధర్ జీ యువతకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మన పతనానికి మనమే కారణం. మనలో మార్పు వచ్చినప్పుడే దేశంలో మార్పు వస్తుంది" అన్నారు. కులం, ప్రాంతం, వ్యక్తిగత ప్రయోజనాలకు పరిమితం కాకుండా దేశం కోసం ఆలోచించే చైతన్యం యువతలో రావాలని సూచించారు. దేశానికి నష్టం జరిగినప్పుడు ప్రతి ఒక్కరూ స్పందించే బాధ్యతను కలిగి ఉండాలన్నారు. సంఘ్ ప్రతిపాదిస్తున్న పంచ పరివర్తనలో కుటుంబ ప్రబోధన్, సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ, పౌర విధులు ప్రధాన అంశాలని తెలిపారు. కుటుంబంలో ప్రేమ, ఆప్యాయత, పెద్దల పట్ల గౌరవం, పిల్లల్లో సంస్కారాలను పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం, సమాజంలో సోదరభావం పెంపొందించుకోవాలని అన్నారు. హిందూ సమాజ భవిష్యత్తు, కుటుంబ వ్యవస్థ బలోపేతం కోసం యువత బాధ్యతాయుతమైన కుటుంబ జీవనాన్ని స్వీకరించాలని, 25 ఏళ్లలోపు వివాహం చేసుకుని కనీసం ముగ్గురు పిల్లలను కనడం ద్వారా హిందూ దేశ రక్షణకు, హిందూ కుటుంబ వ్యవస్థకు బలం చేకూర్చాలని సూచించారు. వ్యక్తి నిర్మాణం, క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక ఐక్యత కోసం డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ సంఘ్ శాఖను 1925 విజయదశమి రోజు ప్రారంభించారని తెలిపారు. యువతలో దేశభక్తి, సేవాభావం, సామాజిక బాధ్యత పెంపొందితేనే శక్తివంతమైన అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణం సాధ్యమవుతుందని, విశ్వగురు స్థానంలో నిలుస్తుందని అన్నారు."కుటుంబంలో మార్పు -- సమాజంలో పరివర్తన -- దేశంలో అభివృద్ధి" అనే లక్ష్యంతో పంచ పరివర్తనను ప్రతి యువకుడు తన జీవితంలో ఆచరించి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని లింగం శ్రీధర్ జీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా సహకార్యవాహ్ డాక్టర్ సాయిమధూకర్ జీ 276 మంది యువ సమ్మేళనం లో పాల్గొన్నారు.

## జనహృదయనేతవొడితల ప్రణవ్ జన్మదిన సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయంకులు పొనగంటి మల్లయ్య పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎంర్రం సతీష్ రెడ్డి
- 15వ వార్డ్ కౌన్సిలర్ పాతకాల మౌనిక-అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు





**జమ్మికుంట ఆగస్టు 15 (ప్రజావాణి)** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని 15వ వార్డు కేశవపురం గ్రామ రోజువారీ కూలీ రైతుల పంట పొలాల వద్దకు వెళ్లి ఆడపడుచులకి భారీ ఎత్తున ఎన్నడూ లేని విధంగా ఘనంగా చీరలు పంపిణీ చేసి స్వీట్స్ పంపిణీ చేసి కూలీల మధ్యలో కూలీలతో కలిసి కేక్ కట్ చేసినారుఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎంర్రం సతీష్ రెడ్డి, జిల్లా నాయకులు సాయిని రవి 15వ వార్డ్ కౌన్సిలర్ పాతకాల మౌనిక-అనిల్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొనగంటి రవీందర్ ,మహిళా పట్టణ అధ్యక్షురాలు రేణుక శివకుమార్ గౌడ్, జమ్మికుంట యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాతకాల ప్రవీణ్, చిన్నింటి నాగేంద్ర, రాచపల్లి గణేష్ తదితర నాయకులు గ్రామ రైతు కూలి మహిళలు పెద్ద ఎత్తున తదితరులుపాల్గొనడం జరిగింది

## కౌకొండలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**ప్రజావాణి నడి కూడా ఆగస్టు 15** కౌకొండ: ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎం.డి. లాలు ఆధ్వర్యంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ముఖ్య పాత్రలో ప్రధాన కార్యదర్శి మేకల నరేష్ పాల్గొని కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. అధ్యక్షుడు ఎం.డి. లాలు నేతృత్వంలో వేడుకలు మరింత ఉత్సాహభరితంగా సాగాయి. కోశాధికారి కుసుమ రామకృష్ణ, పూరెల్ల శ్రీకాంత్ ఆటో డ్రైవర్లు, సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, తోట రాజయ్య గోల్కొండ నిఖిల్ అల్లే నాగరాజు దుమాల రాజేష్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# నందిగామలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నల్లబెల్లి, ఆగస్టు 15 ప్రజావాణి:** నల్లబెల్లి మండల పరిధిలోని నందిగామ గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ భూక్య భాస్కర్ జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో మహనీయులు చేసిన త్యాగాలు వర్ణనాతీతమని కొనియాడారు. మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి. రంజిత్, గ్రామ పార్టీ అధ్యక్షుడు జంగిలి మోహన్, కారోబార్ దుర్ఘనాల రాజు, గ్రామ వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, పాఠశాల విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి వోడితెలా ప్రణయ్ బాబు గారి జన్మదిన వేడుకలు





**ప్రజావాణి ఆగస్టు 15** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ విడుదల ప్రణయ్ బాబు గారి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ వంగపల్లి గ్రామం కేక్ కట్ చేయి చేయడం మరియు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎల్కటి అనేది వనిత అశోక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పురుషోత్తం రెడ్డి ఆకునూరి సాంబయ్య పోడేటి బిక్షపతి రవి గూడెపు మొగిలి అంజలి పాషా ఉడత సాయి కృష్ణ తరుణ్ జూపాక కుమారస్వామి చిలువేరు నరేష్ గూడెపు శంకరయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

# తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో నూతన సభ్యుల చేరిక



**కౌడిపల్లి.ఆగస్టు 15 మన సమగ్ర ప్రజావాణి** కౌడిపల్లి మండలం తునికి గ్రామంలోని నల్లపోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో, మన్నే పోచయ్య ఆధ్వర్యంలో తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్లో నూతన సభ్యుల చేరిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా అధ్యక్షుడు, వైస్ ప్రెసిడెంట్‌తో పాటు యూనియన్ సభ్యులు అసోసియేషన్‌లో జాయినింగ్ కావడం జరిగింది. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా సభ్యులు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.

# అడవిదేవులపల్లిలో పండుగ వాతావరణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం

● తహసీల్దార్ రాగ్య నాయక్



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 15** అడవిదేవుల పల్లి: అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. తహసీల్దార్ రాగ్య నాయక్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. మహనీయుల త్యాగాలు అమూల్యం: ఈ సందర్భంగా రాగ్య నాయక్ మాట్లాడుతూ... మాతృభూమి స్వేచ్ఛ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయక పోరాడిన అమరవీరుల త్యాగాలను కొనియాడారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మండలంలో రెవెన్యూ సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తామని, ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఉత్తమ సేవలకు ప్రశంసలు: కార్యక్రమంలో భాగంగా మండలంలో విశిష్ట సేవలందించిన పలువురు విఆర్ఓలు, కార్యాలయ సిబ్బందికి తహసీల్దార్ అభినందనలు తెలిపి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది, డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐలు, సీనియర్ సహాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రకృతి సంరక్షణ సేవాసమితి..

● విద్యార్థులకు విద్యా మెటీరియల్ వితరణ.

**ప్రజావాణి,నెల్లికుదురు:** ప్రకృతి సంరక్షణ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు బండారి ఉప్పలయ్య మండలంలోని నరసింహుల గూడెం గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శనివారం స్థానిక యుపిఎస్ లో హెచ్.ఎం. పద్మావతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాల బాలికలకు తెలుగు ఇంగ్లీష్ నిఘంటువులు, నీతి కథలు,సుమతి శతకాలు,ఇంగ్లీష్,తెలుగు అక్షరమాలలు తదితర విద్యా మెటీరియల్ను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడుతూ గ్రామస్తులకు గ్రంథాలయం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఎంపీల వద్దకు పలుమార్లు వెళ్లినా పట్టించుకోలేదని,దీంతో తానే సొంత ఖర్చులతో స్వయంగా గ్రంథాలయ భవనం నిర్మిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ కోసం పాఠశాలకు నాలుగు కంప్యూటర్లను బహుకరించానన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన కోసం గ్రామస్తులకు క్లాత్ తో కూడిన చేతి సంచులు,విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్లు అందజేసినట్లు చెప్పారు. ఆరోగ్యవంతమైన గ్రామం కోసం గ్రామంలో రోడ్లకు ఇరువైపులా, ఖాళీ ప్రదేశాలలో ప్రకృతి సంరక్షణ సేవాసమితి ఆధ్వర్యంలో వేప మొక్కలు పండ్ల మొక్కలు నాటినట్లు వివరించారు. స్వతహాగా రూ.1 లక్ష వెచ్చించి ఫ్రీజర్(శవపేటిక) గ్రామానికి వితరణ చేసినట్లు తెలిపారు. దీంతో ఉప్పలయ్యను స్థానిక సర్పంచి గొడుగు జ్యోతి రామకృష్ణ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో టి పి టి ఎఫ్ జిల్లా నేత సంగ శ్రీనివాస్ ప్రకృతి సంరక్షణ సేవా సమితి ప్రతినిధులు ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు పాల్గొన్నారు.

# కదిలిన గుండెలు కురిసిన రక్తధారలు ఘనంగా యూత్ కాంగ్రెస్ రక్తదాన మహాయజ్ఞం

● నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలు సందర్భంగా రక్తదాన శిబిరం

● యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ చొరవతో స్పందన బ్లడ్ బ్యాంకు వారి సౌజన్యంతో రక్తదాన





**జమ్మికుంట ఆగస్టు 15 (ప్రజావాణి)** హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొనిజమ్మికుంట పట్టణంలో వినాయక గార్డెన్ లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ చొరవతో స్పందన బ్లడ్ బ్యాంకు వారి సౌజన్యంతో రక్తదాన కార్యక్రమాన్ని యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసారుఈ సందర్భంగా టి పి సి సి ప్రచార కమిటీ సభ్యులు సాయిని రవి తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో రక్తం దొరకక ప్రాణాలు కోల్పోతున్న ఎంతో మంది బాధితులను మన వంతుగా కాపాడేందుకు జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఒక గొప్ప సామాజిక కార్యక్రమానికి నిర్వహించడం జరిగిందన్నారు రోడ్డు ప్రమాద బాధితులకు ప్రసవ సమయాల్లో తల్లులకు తలసేమియాక్యాన్సర్ వంటి వ్యాధులతో బాధపడుతున్న చిన్న పిల్లలకు మా వంతుగా రక్తం అందించడమేఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారురక్తదానం అనేది ఒకరి ప్రాణాన్ని నిలబెట్టే అత్యున్నతమైన దానం అని ఒకరు ఇచ్చే రక్తం మరొకరికి పునర్జన్మను ప్రసాదిస్తుంది. నేటి యువత కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి ఇలాంటి రక్తదాన కార్యక్రమాలు ఎక్కడ జరిగిన పాల్గొనాలిని అన్నారురక్తదానం చేయడం వల్ల శరీరానికి ఎలాంటి హాని జరగదని పైగా కొత్త రక్తం ఉత్పత్తి అయి మరింత ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు సైతం స్పష్టం చేస్తున్నారనీ కాబట్టి, రక్తాన్ని విరాళంగా ఇచ్చి తోటి ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారుఈ శిబిరంలో రక్తం దానం చేసిన యువతీ యువకులకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ప్రణవ్ బాబు అభిమానులకు స్వచ్ఛంద సేవకులకు ప్రతి ఒక్కరికీ యూత్ కాంగ్రెస్ తరపున ప్రత్యేక కృతజ్ఞతా ప్రశంసా పత్రం పండ్ల రసాలు అల్పాహారం అందించడం జరిగిందని వారు పేర్కొన్నారుఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లానియోజకవర్గ మండల కమిటీ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి దొడ్డే శ్రీకాంత్ సేవాదళ్ పట్టణ అధ్యక్షులు పవన్ ప్రజా ప్రతినిధులుమాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల అధ్యక్షులు పట్టణ అన్ని గ్రామాలు సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు అభిమానులు యువకులుకార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మువ్వన్నెల జెండా నీడలో ఓదెల మండలం

● ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 15 ప్రజావాణి :** దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్న నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోనూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, న్యాయస్థానం, ప్రెస్ క్లబ్, ఆటో యూనియన్లు, ట్రాక్టర్, ట్రాలీ యూనియన్లతో పాటు వివిధ సంస్థలు, సంఘాల ఆధ్వర్యం లో జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు.

పాఠశాలల్లో సందడి.. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు.

ఓదెల మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించారు. విద్యార్థులు ఉదయాన్నే పాఠశాలలకు చేరుకుని జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు, దేశభక్తిని చాటే వివిధ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు వివరించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు, పోరాటాలు, వారి సేవలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడంతో పాటు దేశ అభివృద్ధిలో విద్యార్థులు కూడా భాగస్వాములు కావాలని సూచించారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాకు ఘన వందనం

మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది సమక్షంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యాలయాల ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ విలువలు, సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలపై ఈ సందర్భంగా అధికారులు మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పేర్కొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో ఘనంగా వేడుకలు

ఓదెల మండల పోలీస్ స్టేషన్‌లో కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీసు అధికారులు, సిబ్బంది జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. దేశ రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం నిరంతరం విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందిని పలువురు అభినందించారు. న్యాయస్థానంలోనూ జాతీయోత్సవ సందడిమండల పరిధిలోని న్యాయస్థానంలో కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. న్యాయవాదులు, న్యాయస్థాన సిబ్బంది, ఇతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాకు గౌరవం తెలిపారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం,న్యాయవ్యవస్థ ప్రాధాన్యతను ఈ సందర్భంగా గుర్తుచేశారు.

ప్రెస్ క్లబ్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఓదెల మండల ప్రెస్ క్లబ్‌లోనూ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, పాత్రికేయులు, సభ్యులు కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా భావించే పాత్రికేయ రంగం ప్రజలకు వాస్తవాలను చేరవేయడంలో, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, దేశ సమగ్రత కోసం బాధ్యతాయుతమైన జర్నలిజం అవసరమని అన్నారు.

ఆటో, ట్రాక్టర్, ట్రాలీ యూనియన్ల ఆధ్వర్యంలో వేడుకలు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఓదెల మండలంలోని ఆటో యూనియన్లు, ట్రాక్టర్ మరియు ట్రాలీ యూనియన్లు కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాయి. యూనియన్ సభ్యులు ఒకచోట చేరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి జెండాకు గౌరవ వందనం సమర్పించారు. పలువురు తమ వాహనాలకు జాతీయ జెండాలను అలంకరించి దేశభక్తిని చాటుకున్నారు. వాహనదారులు రహదారి భద్రతా నియమాలను పాటిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా పలువురు సూచించారు. దేశ అభివృద్ధిలో కార్మికులు, వాహనదారులు, రైతులు, ఉద్యోగులు, విద్యార్థులు ఇలా ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. దేశభక్తి భావంతో మార్మోగిన ఓదెలమండలంలోని అన్ని వర్గాల ప్రజలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొనడంతో ఓదెల మండలవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, న్యాయస్థానం, ప్రెస్ క్లబ్, వివిధ యూనియన్లు, సంస్థల వద్ద మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ జాతీయ పతాకానికి గౌరవం తెలియజేస్తూ దేశభక్తిని చాటుకున్నారు. స్వాతంత్ర్యం సాధించడం వెనుక ఉన్న త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, దేశ సమగ్రతను కాపాడేందుకు కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు. కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా భారతీయులంతా ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం లభించిందని, ఆ స్వాతంత్ర్య విలువను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు.

దేశ ప్రగతికి యువత కీలకమని, విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. స్వచ్ఛమైన సమాజ నిర్మాణం, పర్యావరణ పరిరక్షణ, విద్యాభివృద్ధి, ప్రజల మధ్య ఐక్యత వంటి అంశాల్లో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

ఘనంగా ముగిసిన వేడుకలు

ఈ విధంగా ఓదెల మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, న్యాయస్థానం, ప్రెస్ క్లబ్, ఆటో, ట్రాక్టర్, ట్రాలీ యూనియన్లతో పాటు వివిధ సంస్థల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరణ, జాతీయ గీతాలాపన, దేశభక్తి కార్యక్రమాలతో మండలమంతా దేశభక్తి భావంతో మార్మోగింది. ప్రజలు పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుంటూ జాతీయ ఐక్యతను చాటారు.

# చేతిలో త్రివర్ణ పతాకం.. గుండెల్లో దేశభక్తి భావం.. సమరయోధులైన అర్పణపల్లి చిన్నారులు!





**కేసముద్రం, ఆగస్టు 15, ప్రజావాని.** వాళ్లంతా రేపటి పౌరులు.. కానీ నేడు దేశాన్ని నడిపించిన మహానాయకులై కదలివచ్చారు! ఒకరు చేతిలో కర్ర పట్టుకుని 'బాపూజీ'లా గంభీరంగా నడిస్తే.. మరొకరు నెహ్రూ కోటుకు గులాబీ తగిలించి చిరునవ్వులు చిందించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం అర్పణపల్లి ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వేడుకలు కేవలం జెండా ఆవిష్కరణకే పరిమితం కాలేదు; చిన్నారుల దేశభక్తి రూపకాలతో సరికొత్త శోభను సంతరించుకున్నాయి.

కళ్ళకు కట్టిన స్వాతంత్ర్య సమరం:

బాలల వేషధారణలు వేడుకకు వచ్చిన ప్రతి ఒక్కరినీ మంత్రముగ్ధులను చేశాయి. గాంధీ, భగత్ సింగ్, ఝాన్సీ లక్ష్మీబాయి పాత్రల్లో పిల్లలు ఒదిగిపోయిన తీరు అద్భుతం. చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని ఆ బుజ్జాయిలు 'భారత్ మాతా కీ జై' అని పిడికిలి బిగించి నినదిస్తుంటే.. అక్కడున్న ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తి ఉప్పొంగింది. తమ పిల్లల ముద్దు ముచ్చట్లను, దేశనాయకుల రూపాలను తల్లిదండ్రులు కళ్లల్లో ఒత్తులు వేసుకుని చూస్తూ, మొబైల్ ఫోన్లలో బంధిస్తూ మురిసిపోయారు.

మహనీయుల త్యాగాలే బాలలకు దిక్సూచి:

ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ చీర వెంకటమ్మ వీరస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఈ రోజు చిన్నారుల్లో చూసిన ఉత్సాహం, దేశభక్తి దేశ భవిష్యత్తుపై నమ్మకాన్ని పెంచింది. స్వేచ్ఛా వాయువుల కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి. విద్యార్థులు ఐక్యతతో మెలిగి దేశ ప్రగతికి బాధ్యతగా ఎదగాలి" అని పిలుపునిచ్చారు.

కనులపండువగా ముగిసిన వేడుక:

పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాధిక శ్రీను, మహిళా సంఘం అధ్యక్షురాలు అశ్విని తదితరులు చిన్నారుల ప్రతిభను అభినందించారు. పంచాయతీ కార్యదర్శి, కారోబార్ రమేష్, వార్డు సభ్యులు, వీఓఏలు లావణ్య, హరిణి, అంగన్‌వాడీ టీచర్లు రేణుక, సౌందర్య, ఆశా కార్యకర్తలు సరిత, లావణ్య, ఉపాధ్యాయులు హసీనా, యాదమ్మ, నవీన, అరుణ, రమ మరియు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బుజ్జాయిలకు మిఠాయిలు తినిపించి ఆశీర్వదించారు.

# పరకాల చరిత్రలో సువర్ణాధ్యాయం

- దాదాపు రూ.500 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- సీఎం రేవంత్‌రెడ్డి పర్యట నను విజయవంతం చేద్దాం: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

**నడికూడా ఆగస్టు 15 ప్రజావాణి** పరకాల: రేపు (ఆదివారం) ఆగస్టు 16వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ. శ్రీ ఎనుముల రేవంత్‌రెడ్డి పరకాల పట్టణ కేంద్రానికి రానున్నారని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు పరకాల పట్టణంలోని పశువుల సంత మైదానంలో జరిగే భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొని పరకాల చరిత్రలో సువర్ణాధ్యాయంగా నిలిచేలా దాదాపు రూ.500 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని తెలిపారు.శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని మహాదేవ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్‌రెడ్డి పత్రికా, మీడియా మిత్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టు 16వ తేదీన ముఖ్యమంత్రి గౌ. శ్రీ ఎనుముల రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రజల ఆర్థిక అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని



ఎమ్మెల్యే తెలిపారు. పరకాల పట్టణంలోని ప్రధాన సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.పరకాల పట్టణానికి పూర్వ వైభవం తీసుకురావడంలో భాగంగా రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, రూ.45 కోట్ల 15 లక్షలతో ఏటీసీ సెంటర్, శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.అలాగే చలివాగు ప్రాజెక్టు నుంచి పరకాల ప్రాంత ప్రజలకు తాగునీటి సౌకర్యం, పరకాల పట్టణంలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, షాదీఖానా నిర్మాణం,



అక్కంపేట ఆదర్శ గ్రామం, పరకాల ఇందిరా డైరీ ప్లాంట్ భవనం మరియు యంత్రాల నిర్మాణం, పరకాల నుంచి ఎర్రగట్టుగుట్ట వరకు నాలుగు లైన్ల రోడ్డు, నూతన సబ్‌స్టేషన్, ఎన్‌పీడీసీఎల్ కొత్త డివిజన్ కార్యాలయం, ఎల్‌పీఎస్ తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారని చెప్పారు.అదేవిధంగా 100 పడకల ఆసుపత్రి, పరకాల డిగ్రీ కళాశాల, ఆత్మకూరులో ఎన్‌పీడీసీఎల్ ఆధునిక కొత్త డిపార్ట్మెంటల్ ఎస్‌పీఎం షెడ్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి తెలిపారు.పరకాల నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలి

- కేసముద్రం స్టేషన్ పరిధిలో బోనాల ఏర్పాట్ల పరిశీలన.
- క్షేత్రస్థాయిలో సీఐ, ఎస్ఐ పర్యవేక్షణ.

**కేసముద్రం, ఆగస్టు 15, ప్రజావాణి.** మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే స్టేషన్ ఏరియాలో రేపు (ఆదివారం) జరగనున్న ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలకు సంబంధించి శాంతిభద్రతల పరంగా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు స్థానిక సీఐ, ఎస్ఐ తెలిపారు. శనివారం వారు సిబ్బందితో కలిసి ఉత్సవాల



ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పండుగకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి తొందరపాటు చర్యలకు తావులేకుండా నిఘా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని సూచించారు.ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలనలో అధికారుల వెంట ప్రముఖులు అల్లం నాగేశ్వరరావు, జాటోత్ హరీష్ నాయక్, వీరు నాయక్, వెంకన్న నాయక్, దేవేందర్ నాయక్, ఆగే రాము, బద్య నాయక్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. భక్తులు భయాందోళనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని, పోలీసు సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరించాలని అధికారులు కోరారు.

# దళిత రైతు జైదుపల్లి నర్సిములు పోరాటానికి విజయం

- 10 గుంటలకు పైగా భూమి ఆక్రమణ జరిగినట్లు సర్వేలో నిర్ధారణ -- బాధితుడిపై కేసు ఎందుకు?
- జిల్లా ఎస్పీ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చెయ్యాలి.
- ఏం.వెంకటయ్య రాష్ట్ర కార్యదర్శి,వ్యవసాయ కార్మిక ద సంఘం ప్రజా సంఘాల తరపున

**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా,ఆగస్టు 15:**పూడూర్ మండలం సోమన్‌గుర్తి గ్రామానికి చెందిన దళిత రైతు జైదుపల్లి నర్సిములు తన భూమి హక్కుల కోసం సాగించిన పోరాటానికి విజయం లభించిందని ప్రజా సంఘాల నాయకులు తెలిపారు.ప్రజా సంఘాల నిరంతర పోరాటం, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా గారి తో జరిగిన చర్చల అనంతరం,ఎస్పీ ఇచ్చిన హామీ మేరకు నేడు పూడూర్ మండల సర్వేయర్ ఆధ్వర్యంలో నర్సిములు భూమిని అధికారికంగా సర్వే చేయడం జరిగింది.సర్వేలో దాదాపు 10 గుంటలకు పైగా భూమి ఆక్రమణకు గురైనట్లు నిర్ధారణ కావడం అత్యంత కీలక పరిణామమని ప్రజా సంఘాలు పేర్కొన్నాయి.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం .వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య,టీ ఎస్ మహాస్ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ వాహేబ్ ,తాండూర్ ఇంచార్జ్ ఎండీ. సాధిక్,ఎస్సి,ఎస్టీ బిసి,మైనారిటీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తూరు చంద్రయ్య,కే ఎన్ పి ఎస్ జిల్లా నాయకులు గుమ్మడి రత్నం,మాట్లాడుతూ.భూమి ఆక్రమణకు గురవుతోందని పోలీసులను ఆశ్రయించిన బాధిత దళిత రైతు నర్సిములుపైనే ఫైర్ నెంబర్.156/2026 నమోదు చేయడం ఇప్పుడు మరింత ప్రశ్నార్థకంగా మారిందని నాయకులు అన్నారు.



భూమి ఆక్రమణపై నర్సిములు చేసిన ఫిర్యాదును పట్టించుకోకుండా, బాధితుడినే నిందితుడిగా మార్చిన పోలీసు చర్యలపై సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు.ఎస్సై భరత్ రెడ్డిపై దర్యాప్తు తక్షణమే పూర్తి చేయాలి.చన్‌గోముల్ ఎస్సై భరత్ కుమార్ రెడ్డిపై ఇప్పటికే దర్యాప్తు కొనసాగుతోందని జిల్లా ఎస్పీ ప్రజా సంఘాల నాయకులకు హామీ ఇచ్చారు. ఇప్పుడు సర్వేలో భూమి ఆక్రమణ నిర్ధారణ కావడంతో,ఎస్సై వ్యవహారంపై జరుగుతున్న దర్యాప్తును మరింత పారదర్శకంగా,నిష్పక్షపాతంగా పూర్తి చేసి,తప్పిదం నిర్ధారణ అయితే కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.ఎ సి ఇ టైర్స్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.అధికారిక సర్వేలో 10 గుంటలకు పైగా భూమి ఆక్రమణ జరిగినట్లు నిర్ధారణ అయిన నేపథ్యంలో,ఎ సి ఇ టైర్స్ యాజమాన్యం పాత్రపై సమగ్ర విచారణ జరిపి,చట్ట ఉల్లంఘన నిర్ధారణ అయితే వెంటనే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.అలాగే నర్సిములు భూమిలో ఏర్పాటు చేసిన ఫ్రీకాస్ట్ పెన్సింగ్‌ను వెంటనే తొలగించి,బాధితుడి భూమిని అతనికి పూర్తిగా రక్షించాలని కోరారు.ఎస్పీ మేడం చర్చలకు పిలవడం స్వాగతించదగిన పరిణామం ప్రజా సంఘాల ఆందోళనకు స్పందించి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ప్రజా సంఘాల నాయకులను చర్చలకు పిలిచి,సమస్య పరిష్కారానికి సానుకూలంగా స్పందించడం పట్ల ప్రజా సంఘాలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాయి.చర్చల సందర్భంగా భూమి సర్వే,ఆక్రమణ తేలితే ఎ సి ఇ టైర్స్ పై చర్యలు,నర్సిములుపై కేసు రద్దు, పెన్సింగ్ తొలగింపు, ఎస్సై భరత్ రెడ్డిపై సమగ్ర దర్యాప్తు వంటి అంశాలపై ఎస్పీ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ఈ హామీల నేపథ్యంలో ఆగస్టు 17న నిర్వహించాల్సిన జిల్లా ఎస్పి కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ప్రజా సంఘాలు ప్రకటించాయి.అయితే "ముట్టడి వాయిదా మాత్రమే--పోరాటం విరమణ కాదు"అని నాయకులు స్పష్టం చేశారు.ఎస్పీ ఇచ్చిన హామీలను అధికారులు అమలు చేయకపోతే,ప్రజా సంఘాలు మళ్లీ భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి మరింత ఉధృతమైన ఉద్యమానికి సిద్ధమవుతాయని హెచ్చరించారు."సర్వేలో వాస్తవాలు బయటపడ్డాయి.ఇక బాధితుడిపైనే కేసు కొనసాగించడానికి ఎలాంటి న్యాయం లేదు.నర్సిములుకు పూర్తి న్యాయం చేయాలి.భూమి ఆక్రమణపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.ఎస్సై భరత్ రెడ్డి వ్యవహారంపై దర్యాప్తు పూర్తి చేసి తప్పిదం తేలితే చర్యలు తీసుకోవాలి.ఎస్పీ ఇచ్చిన హామీలను అమలు చేయడం ద్వారా పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కల్పించాలి" అని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.దళిత రైతు నర్సిములు పోరాటం గెలిచింది -- పూర్తి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది.ఎం. వెంకటయ్య రాష్ట్ర కార్యదర్శి, వ్యవసాయ కార్మిక సంఘం ప్రజా సంఘాల తరపున

# ఘనంగా పేదల గుండెచప్పుడు వోడితల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలు

- కొత్త పల్లిహనుమాన్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణుల సందడి భారీ గజమాలతో దేశిని కోటి ఘన సత్కారం

**జమ్మికుంట ఆగస్టు 15 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిచౌరస్తాలోహుజురాబాద్.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి ఏరియాలో హనుమాన్ చౌరస్తా వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. కూతాడి తిరుపతి బొంగోని వీరన్న పంజాల అజయ్ మద్రి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రణవ్ బాబుకు జన్మదిన శు భాకాంక్షలుతెలిపారుజమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ దేశిని స్వప్న కోటి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రణవ్ బాబు జన్మదిన గీతాన్ని ప్రణవ్ బాబు స్వయంగా ఆవిష్కరించారుఅనంతరం కాంగ్రెస్ శ్రేణులు అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు కలిసి ప్రణవ్ బాబును భారీ గజమాలతో ఘనంగా సత్కరించారుపూలమాలలు శుభాకాంక్షలతో హనుమాన్ చౌరస్తా వద్ద సందడి వాతావరణం నెలకొందికాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూప్రణవ్ బాబు బడుగుబలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా ప్రజల్లో గుర్తింపు పొందారనిఅన్నారుపేదల సమస్యలను తెలుసుకుని వారి పక్షాన నిలబడే నాయకత్వం ప్రణవ్ బాబుదని పేర్కొన్నారు యువత పేదలు బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతున్నారని తెలిపారు దేశిని కోటి మాట్లాడుతూఈ సందర్భంగా దేశిని కోటి మాట్లాడు తూప్రణవ్ బాబు పేదల పెన్నిధిబడుగు బలహీన వర్గాల ఆశా





జ్యోతి పేదల గుండెచప్పుడు ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ వారికి అండగా నిలుస్తున్న నాయకుడు ప్రణవ్ బాబు. ఆయనకు మరిన్ని ఉన్నత పదవులు దక్కాలని ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని కోరుకుంటున్నాం అనిఅన్నారు ప్రణవ్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రణవ్ బాబుకు శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు చందరాజు శ్రీపతి నరేష్ యాట్ల సునీత అశోక్ ఒగ్గు రమేష్ మాచర్ల రాజు పొనగంటి విష్ణు ఎగిత సుజాత అశోక్ పాతకాల మౌనిక అనిల్ బత్తుల లక్ష్మణ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి దుబ్బ మల్లన్న దేవస్థాన చైర్మన్ ముద్దమల్ల రవి మాజీ కౌన్సిలర్లు శ్రీహరి రవీందర్ సదానందం బిక్షపతి మహిళా కాంగ్రెస్ నాయకులు తోటస్వప్న పిడుగు భాగ్యలక్ష్మి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొడిగె శ్రీకాంత్ రాజ్ కుమార్ కాంగ్రెస్



నాయకులు ఎండి సలీం ఎగ్గని శ్రీనివాస్ టెంకురాల కిషోర్ పాత ప్రసాద్ దేశిని శ్రీనివాస్ మెట్టు వినయ్ కొండిల్ల వెంకటేష్ బొంగుని సదానందం రాచమల్ల మధు మారుతి రెడ్డి కందికట్ల రాజేష్ బలబత్తుల శ్రీకాంత్ గోపి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 15** అడవిదేవులపల్లి మండలం 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గోన్య తండా అడవిదేవులపల్లి మండలం యందు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ సైదులు ఈ సందార్భంగా గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాతులోతు లక్ష్మీ దేశ్యనాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగింది. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లల్ని చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలల్లో అనేకమైన మార్పులు జరిగాయని తెలియజేయడం జరిగింది. తర్వాత విద్యార్థులకు బహుమతులు ఇవ్వనైనది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు చంప్లాతండ సర్పంచ్ పాతులతో లక్ష్మీ మరియు ప్రభుత్వ ఉద్యోగస్తులు, గ్రామ పెద్దలు అందరూ పాల్గొనడం జరిగింది.

# ప్రణయ్ బాబు జన్మదిన సందర్భంగా రక్తదానం శిబిరం

**ప్రజావాణి ఆగస్టు 15** హుజరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి శ్రీ వోడితెలా ప్రణయ్ బాబు గారి జన్మదిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కమలాపూర్ ప్రభుత్వ హాస్పిటల్ లో రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్ ఈ సందర్భంగా 70 మంది యూత్ కాంగ్రెస్ సభ్యులు రక్తదానం చేసి ప్రణయ్ బాబు గారిని



సత్కరించి జన్మదిన కార్యక్రమాన్ని కమలాపూర్ మండలంలో ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 500 మంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

- జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**జమ్మికుంట ఆగస్టు 15 (ప్రజావాణి)**జమ్మికుంటమున్సిపల్ .కార్యాలయంలోస్వాతంత్ర దినోత్సవం ఆగస్ట్ 15 పురస్కరించుకొని జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ పథకాన్ని ఆవిష్కరించి అనంతరం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి స్థానిక గాంధీ చౌరస్తాలో గాంధీ విగ్రహానికి పూల మాల చౌరస్తాలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించి 12వ వార్డులో సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి మేనేజర్ జి రాజిరెడ్డి, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్, ఏఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్, ఆర్ ఐభాస్కర్,వార్డు ఆఫీసర్స్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# జిల్లాస్థాయి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం



**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 15 (ప్రజావాణి న్యూస్)** నియోజకవర్గం లోని బొంగులూరు లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి ఎమ్మెల్యేలు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ప్రజాపంపిణీ వ్యవస్థను మరింత పటిష్ఠపర్చే చర్యలు భాగంగానే స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకువచ్చినట్లు రంగారెడ్డి జిల్లాఇన్చార్జి మంత్రి, ఐటీ పురపాలకశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు జవాబుదారీ తనంతో కూడిన పౌరసేవలందించేందుకు తెచ్చిన ఈస్మార్ట్ కార్డుల ద్వారా ఆహారభద్రత మరింత పకడ్బందీగా అమలుకానుందని చెప్పారు ప్రజాపంపిణీ వ్యవస్థలో సంస్కరణల్లో భాగంగా రాష్ట్రప్రభుత్వం తీసుకు వచ్చిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాస్థాయిలో బొంగ్లూర్ గేటువద్ద ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు ఈకార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు ఇబ్రహీంపట్నం శాసనసభ్యుడు మల్ రెడ్డి రంగారెడ్డితో పాటు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, అరికెపూడి గాంధీ, ఈర్ల పల్లి శంకరయ్య, కలెక్టర్ నారాయణరెడ్డి, జేసీచంద్రారెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వనజాత, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# రిషి కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

- ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసచారి



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 15**రిషి కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు. మండల కేంద్రంలోని రిషి కాన్సెప్ట్ స్కూల్లో 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసచారి గారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే దేశభక్తిని కలిగి ఉండి, క్రమశిక్షణతో కూడిన చదువును అభ్యసించడం వలన ఉన్నత స్థానాలకు చేరడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. మరియు విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శంకర్, నాగ సైదులు, అన్వర్ మరియు రాజేశ్వరి, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న కరణ్ సింగ్



**ప్రజావాణి ఆగస్టు 15** కమలాపూర్ మండల్ ఎంపీడీవో కార్యాలయంలో సూపరెంట్ గా విధులు నిర్వహిస్తున్న కరణ్ సింగ్ ఉత్తమ ఉద్యోగ అవార్డును అందుకున్నారు జిల్లా అడిషనల్ కలెక్టర్ రవి కిరణ్ సింగ్ కు అవార్డు అందించారు ఉత్తమ సేవలు అందించడం పట్ల ఈ అవార్డు వచ్చినట్లు అధికారులు తెలిపారు తన సేవలను గుర్తించి ఈ అవార్డులు అందించినందుకు ఉన్నత అధికారులకు కరణ్ సింగ్ కృతజ్ఞతలు తెలిపారు

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com